# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 11

శనివారం, మార్చి 1, 2025
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## నేటి నుంచి యాదగిరీశుడి బ్రహ్మోత్సవాలు



యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు శనివారం శ్రీకారం చుట్టనున్నారు. పాంచారాత్రాగమ విధానాలతో 11 రోజుల పాటు వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రత్యేకంగా సాంస్కృతికోత్సవాలకు రూపకల్పన చేశామని ఆలయ ఈవో భాస్కర్‌రావు తెలిపారు. ఈ నెల 7న రాత్రి ఎదుర్కోలు వేడుక, 8న రాత్రి స్వామివారి తిరుకల్యాణ మహోత్సవం, 9న రాత్రి దివ్యవిమాన రథోత్సవం నిర్వహిస్తారు. 11న గర్భాలయంలోని మూలవరులకు నిర్వహించే సహస్ర ఘటాభిషేకంతో బ్రహ్మోత్సవాలు పరిసమాప్తమవుతాయి. శనివారం నుంచి ఈ నెల 11 వరకు స్వామివారి నిత్యకల్యాణం, శ్రీసుదర్శన నారసింహ హోమం నిర్వహణ ఉండదని ఈవో వెల్లడించారు.




# మామునూరు విమానాశ్రయానికి పచ్చజెండా

**దస్త్రంపై కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు సంతకం**

**ఈ ఏడాది నుంచే విమానాల సందడి!**

**చురుగ్గా 253 ఎకరాల భూసేకరణ**

దిల్లీ, వరంగల్: వరంగల్ జిల్లా మామునూరు వద్ద కొత్త బ్రౌన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు పచ్చజెండా ఊపారు. ఈ విమానాశ్రయానికి అన్ని అనుమతులు ఇస్తూ.. ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ (ఏఏఐ) నిర్మాణం ప్రారంభించడానికి వీలుగా సంబంధిత దస్త్రంపై శుక్రవారం ఆయన సంతకం చేశారు. మరో 253 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం సేకరించి ఇస్తే కొత్త విమానాశ్రయ నిర్మాణం మొదలుపెడతామని కేంద్రమంత్రి ప్రకటించారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు 150 కిలోమీటర్ల దూరంలో మరో విమానాశ్రయం రాకూడదని ఇప్పటివరకు ఉన్న షరతుపై జీఎంఆర్ సంస్థను ఒప్పించి మార్గం సుగమం చేసినట్లు రామ్మోహన్‌నాయుడు తెలిపారు. తాను పౌరవిమానయానశాఖ మంత్రిగా ఉండగా దీనికి అనుమతులివ్వడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. గత ఏడాది నవంబరు 26న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిల్లీ పర్యటనలో రామ్మోహన్‌నాయుడిని కలిసి విజ్ఞప్తి చేసిన నేపథ్యంలో.. కేంద్ర ప్రభుత్వం స్పందించి ఇందుకున్న అడ్డంకులు తొలగించింది. మామునూరులో ఎయిర్‌పోర్టు నిర్మాణానికి మొత్తం 949.14 ఎకరాల భూమి అవసరం. ఇప్పటికే 696.14 ఎకరాల భూమి అందుబాటులో ఉండగా.. మౌలిక వసతులు, ఏ320 లాంటి విమానాలు నడపడం కోసం మరో 253 ఎకరాలు కావాలని ఏఏఐ కోరింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం 2024 నవంబరు 17న భూసేకరణ కోసం వరంగల్ జిల్లా కలెక్టర్‌కు రూ.205 కోట్లు మంజూరు చేసి మార్చిలోపు పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టింది. దీంతో 223 మంది రైతులకు చెందిన 253 ఎకరాల భూమిని సేకరించే ప్రక్రియ చురుగ్గా సాగుతోంది.

**ప్రధానికి సీఎం కృతజ్ఞతలు**

హైదరాబాద్: వరంగల్ జిల్లాలో మామునూరు విమానాశ్రయ ఏర్పాటుకు అనుమతి ఇచ్చినందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీకి, పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడికి సీఎం రేవంత్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. వారికి శుక్రవారం 'ఎక్స్' వేదికగా ధన్యవాదాలు తెలియజేశారు.

**మోదీ సహకారంతో కల సాకారం: కిషన్‌రెడ్డి**

వరంగల్ విమానాశ్రయం కోసం ఆ జిల్లా వాసులు స్వప్నించారని, మోదీ ఆ కలను సాకారం చేశారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి శుక్రవారం ఎక్స్‌లో పోస్టు చేశారు. విమానాశ్రయానికి కేంద్రం నుంచి ఆమోదం లభించిన నేపథ్యంలో ఈ విధంగా స్పందించారు. 'తెలంగాణ అభివృద్ధికి బాటలు వేస్తున్నందుకు ప్రధానమంత్రి మోదీకి కృతజ్ఞతలు' అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.



# సొరంగంలో జల్లెడ

**రాత్రింబవళ్లు కొనసాగుతున్న సహాయ చర్యలు**

**తొలిసారి టీబీఎంను దాటి మొదలైన అన్వేషణ**

**జీపీఆర్ పరికరంతో పలు అనుమానిత ప్రాంతాల గుర్తింపు**

**ఆయాచోట్ల తవ్వుతున్న నిపుణులు**

మహబూబ్‌నగర్: నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట సమీపంలోని శ్రీశైలం ఎడమగట్టు కాలువ(ఎస్ఎల్‌బీసీ) సొరంగంలో సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి. శుక్రవారం ఎన్ఆర్ఎస్ఏ, ఎన్‌జీఆర్ఐ, జీఎస్ఐ బృందాలు గ్రౌండ్ పెనెట్రేటింగ్ రాడార్(జీపీఆర్) పరికరంతో చేసిన అన్వేషణలో బురద లోపల ఆనవాళ్లు కనిపించినట్లు ప్రచారం జరిగినా... దీన్ని ఎవ్వరూ ధ్రువీకరించలేదు. లోపల ప్రక్రియ అంతా పూర్తి చేయడానికి మరికొన్ని రోజులు పట్టే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. అయితే, సొరంగం పైకప్పు కూలి వారం రోజులు గడుస్తోంది. అందులో చిక్కుకున్న ఎనిమిది మంది జాడ ఇప్పటికీ చిక్కలేదు. ప్రభుత్వం సహాయ చర్యల్లో రోజురోజుకూ వేగం పెంచుతోంది. దేశవ్యాప్తంగా ఉన్న ప్రఖ్యాత అన్వేషణ బృందాలు, సంస్థలు సొరంగం చెంతే క్యాంపులు పెట్టాయి. తాజాగా సింగరేణి సంస్థకు చెందిన మరిన్ని సహాయక బృందాలు రంగంలోకి దిగాయి.

**13.61 కి.మీ. దాటి ముందుకు...**

మొత్తం 13.85 కిలోమీటర్ల సొరంగంలో సహాయక బృందాలు శుక్రవారం 13.61 కిలోమీటర్లను దాటాయి. శిథిలమైన టన్నెల్ బోరింగ్ మిషన్(టీబీఎం)ను దాటి లోనికి వెళ్లాయి. లోపల 9.2 మీటర్ల వెడల్పుతో ఉన్న టన్నెల్‌లో ఐదున్నర అడుగుల ఎత్తులో బురద, మట్టి పేరుకున్నట్లు గుర్తించారు. ఒకవైపు టీబీఎం భాగాలను కట్టర్లతో కోస్తూనే మరోవైపు పైపులు, ఇనుప సామగ్రిని వెలుపలకు తరలిస్తున్నారు. శనివారం నాటికి యంత్రం కటింగ్ సగానికిపైగా పూర్తవుతుందని చెబుతున్నారు.

**జీపీఆర్ పరికరంతో స్కానింగ్**

టన్నెల్ లోపల ఘటన స్థలంలో జీపీఆర్ పరికరం సాయంతో ఎన్‌జీఆర్ఐ నిపుణులు స్కానింగ్ చేశారు. ఈ పరికరం రేడియో తరంగాల ద్వారా భూగర్భంలోని వస్తువులు, అవశేషాలు, ఇతర పదార్థాలను గుర్తిస్తుంది. టీబీఎం, ఇతర పరిసరాల్లో కొన్ని అనుమానిత ప్రాంతాలను గుర్తించారు. ఆయా చోట్ల తవ్వకాలు చేపడుతున్నారు. జీపీఆర్ పరికరంతోపాటు ఆక్వాఐ పరికరంతోనూ స్కానింగ్ చేస్తున్నారు.

# పునర్విభజనలో దక్షిణాదికి తీవ్ర అన్యాయం



**ఈ రాష్ట్రాలను నిర్వీర్యం చేయాలన్నదే భాజపా కుట్ర**

**తెలంగాణ ప్రాజెక్టుల కోసమే దిల్లీ వెళ్తున్నాం**

**మేం లిక్కర్ దందాలు చేయడం లేదు**

**ప్రత్యేక విమానాల్లో దుబాయ్ వెళ్లలేదు**

**పీసీసీ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

హైదరాబాద్: లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనను జనాభా లెక్కల ప్రాతిపదికన చేపట్టి.. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్తే అది తీవ్ర సంక్షోభానికి, తిరుగుబాటుకు దారితీస్తుందని.. దాన్ని అంగీకరించే ప్రశ్నే లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. కుటుంబ నియంత్రణ విధానాలను పటిష్ఠంగా అమలు చేసినందున దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా తగ్గిందని, సరిగా అమలు చేయని ఉత్తరాదిలో విపరీతంగా పెరిగిందని సీఎం తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలను ఆర్థికంగా, రాజకీయంగా నిర్వీర్యం చేయాలని భాజపా కుట్ర పన్నుతోందని ఆయన ఆరోపించారు. గాంధీభవన్ ఆవరణలో శుక్రవారం జరిగిన పీసీసీ, మీడియా సమావేశాల్లో సీఎం మాట్లాడారు. "దక్షిణాది రాష్ట్రాల్లో పార్లమెంటు సీట్లు తగ్గవని కేంద్రమంత్రి అమిత్‌షా అంటున్నారు. అంటే ఏమీ పెరగవని అర్థమే కదా? ఎన్ని సీట్లు ఏ ప్రాతిపదికన పెరుగుతాయో వెల్లడించాలి. 50 శాతం చొప్పున సీట్లు పెంచాలంటే తెలంగాణలో ఇప్పుడున్న 17 లోక్‌సభ స్థానాలకు 9 అదనంగా పెరగాలి. లేకపోతే 1971 జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకోవాలి. కేంద్ర పన్నుల్లో వాటా పరంగా రాష్ట్రాలకు న్యాయం జరగాలి.

**కిషన్‌రెడ్డి సైంధవుడిలా అడ్డుపడుతున్నారు**

తెలంగాణ ప్రాజెక్టులు, నిధుల కోసం మేం ఎన్నిసార్లయినా దిల్లీ వెళతాం. మేం ఇతరుల మాదిరిగా ప్రత్యేక విమానాల్లో దుబాయ్‌కి, ఇతర దేశాలకు వెళ్లలేదు. దిల్లీ వెళ్లి లిక్కర్ దందాలు చేయడం లేదు. కేంద్రానికి తెలంగాణ నుంచి రూపాయి పన్ను కడితే 42 పైసలే వెనక్కి వస్తున్నాయి. అదే బిహార్‌కు రూ.7.06, యూపీకి రూ.3 ఇస్తున్నారు. కిషన్‌రెడ్డి అడ్డుపడటం వల్లే మెట్రో రైలు రెండో దశ ప్రాజెక్టుకు అనుమతి రాకుండా ఆగింది. మూసీ ప్రక్షాళనకూ ఆయన సైంధవుడిలా అడ్డుపడుతున్నారు. మెట్రో విస్తరణకు డబ్బుందా అని కిషన్‌రెడ్డి అంటున్నారంటే.. దాన్ని కట్టవద్దనే కదా. బీసీ రిజర్వేషన్లకు అసెంబ్లీలో తీర్మానం చేస్తాం.. దానికి కేంద్రం వద్ద ఆమోదం పొందేలా కిషన్‌రెడ్డి చూడాలి. సెమీ కండక్టర్ పరిశ్రమ తెలంగాణకు కాకుండా గుజరాత్‌కు తీసుకెళ్లారు. ఇదే పరిశ్రమ పెట్టడానికి అస్సాంకు ప్రత్యేక రాయితీలు ఇచ్చారు. తెలంగాణకు ఎందుకివ్వలేదు? ఏ విషయంలోనూ కేంద్రం నుంచి రాష్ట్రానికి ఒక్క రూపాయి కూడా అదనంగా రాలేదు. రావాల్సినవి మాత్రమే వచ్చాయి.

**ఒక్కరోజైనా మోదీని అడిగారా?**

కిషన్‌రెడ్డి ఒక్కరోజైనా ప్రధాని మోదీ అపాయింట్‌మెంట్ తీసుకుని వెళ్లి తెలంగాణకు ఏదైనా ప్రాజెక్టు కావాలని అడిగారా? తన చీకటి మిత్రుడు కేసీఆర్ అధికారం కోల్పోయారనే బాధతోనే కిషన్‌రెడ్డి అడ్డుపడుతున్నారు. ఏపీలో ఎన్డీయే ప్రభుత్వమే ఉంది. అక్కడ మైనార్టీలకున్న బీసీ రిజర్వేషన్లను కిషన్‌రెడ్డి రద్దు చేయిస్తారా? కృష్ణ మాదిగను కౌగిలించుకుని ఎన్నికల్లో బాగా వినియోగించుకున్నారు. మీ ప్రభుత్వమే అధికారంలో ఉన్న ఏపీలో ఎందుకు ఎస్సీ వర్గీకరణ చేయడం లేదు? మీకు చిత్తశుద్ధి ఉంటే ఏపీ సీఎం చంద్రబాబును డిమాండు చేసి ఎస్సీ వర్గీకరణ చేయమనండి. మైనార్టీలకున్న బీసీ రిజర్వేషన్లు రద్దు చేయమనండి.



## ఫ్లెక్సీలు, ఫొటోల్లో కాదు.. ప్రజల్లో ఉంటేనే గెలుస్తారు

**మొదటి సమావేశంలోనే కాంగ్రెస్ రాష్ట్ర ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ పరోక్ష హెచ్చరికలు**

**రైల్వేస్టేషన్‌కు రావొద్దు.. నా బ్యాగులు మోయొద్దు**

**పార్టీ కార్యక్రమాలపై క్యాలెండర్ సిద్ధం చేయాలని ఆదేశం**

హైదరాబాద్: అఖిల భారత కాంగ్రెస్ కమిటీ(ఏఐసీసీ) తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ తన తొలి సమావేశంలోనే పనిచేయని నాయకులకు పరోక్షంగా ఘాటు హెచ్చరికలు జారీ చేశారు. ఇన్‌ఛార్జిగా నియమితులయ్యాక ఆమె తొలిసారిగా హైదరాబాద్‌కు విచ్చేశారు. శుక్రవారం ఉదయం కాచిగూడ రైల్వేస్టేషన్‌కు చేరుకోగా.. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్‌రావు, రోహిన్‌రెడ్డి తదితరులు స్వాగతం పలికారు. అనంతరం దిల్‌కుషా గెస్ట్‌హౌస్‌కు చేరుకోగా సీఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారితో కలిసి గాంధీభవన్‌కు చేరుకొన్న మీనాక్షి పీసీసీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నాయకులు ఫ్లెక్సీలు, ఫొటోలు పెడితే ఎన్నికల్లో గెలవరని, నిరంతరం ప్రజల్లో ఉంటేనే గెలుస్తారని స్పష్టం చేశారు. "ఇప్పుడు మనం ప్రభుత్వంలో ఉన్నాం. పేదవారి ముఖంలో నవ్వులు చూసినప్పుడే పనిచేసినట్లు అర్థం. రాహుల్‌గాంధీ రాజ్యాంగ పరిరక్షణ కోసం భారత్ జోడోయాత్ర నిర్వహించి పోరాటానికి ఒక మైదానాన్ని తయారు చేశారు. అందులో గెలవడానికి మనమే కష్టపడాలి. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టింది. అవన్నీ ప్రజలకు సక్రమంగా అందాలి. పదేళ్లుగా కష్టపడిన కార్యకర్తలకు న్యాయం జరగాలి. దేశంలో ఎక్కడా లేనివిధంగా కులగణన పూర్తి చేయడం గొప్ప విషయం. ప్రతి గ్రామానికి వెళ్లి జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలను పెద్దఎత్తున చేపట్టాలి. పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించేలా పీసీసీ ఒక పకడ్బందీ క్యాలెండర్ సిద్ధం చేయాలి. ఇకపై నా కోసం నాయకులు ఎవరూ రైల్వేస్టేషన్లకు రావొద్దు. నా బ్యాగులు ఎవరూ మోయొద్దు. వాటిని మోసేంత బలం లేకపోతే నేనే మీ సహాయం అడుగుతా. మీ ఆత్మగౌరవాన్ని ఎక్కడా తక్కువ చేసుకోవద్దు. మీరు మీ పని చేసుకోండి. పార్టీని గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు బలోపేతం చేయండి. కార్యకర్తలు ఎప్పుడు ఫోన్ చేసినా మాట్లాడతా" అని మీనాక్షి చెప్పారు. అనంతరం మీడియాతో ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర కాంగ్రెస్‌లో అంతర్గత రాజకీయాలు ఏమీ లేవన్నారు. తమ పార్టీలో ప్రజాస్వామ్యం ఎక్కువని, అందరి అభిప్రాయాలకు సముచిత స్థానం ఉంటుందని చెప్పారు.

# 6 వేల కోట్లతో నిరుద్యోగులకు స్వయం ఉపాధి

**2న వనపర్తిలో పథకాన్ని ప్రారంభించనున్న సీఎం**

**రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో ఉపముఖ్యమంత్రి భట్టి వెల్లడి**




హైదరాబాద్: నిరుద్యోగ యువత స్వయం ఉపాధి కోసం మార్చి 2న వనపర్తిలో రూ.6వేల కోట్లతో పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి పథకాలకు ద్వారా యూనిట్ల పంపిణీ కార్యక్రమాన్ని ఒక పండగలా నిర్వహిస్తామని, రుణాల మంజూరుకు బ్యాంకర్లు ముందుకు రావాలని కోరారు. హైదరాబాద్‌లో శుక్రవారం నిర్వహించిన రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమితి(ఎస్ఎల్‌బీసీ) సమావేశానికి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ... "ప్రపంచాన్ని ఆకర్షించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. అందులో భాగంగానే స్కిల్స్ యూనివర్సిటీ, ఐటీఐల ఉన్నతీకరణ, నైపుణ్యమున్న మానవ వనరులు, నిరంతర నాణ్యమైన విద్యుత్తు సరఫరా, చక్కటి శాంతిభద్రతలు, మంచి వాతావరణం కల్పించాం. దావోస్‌లో రూ.1.80 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించాం. ప్రాంతీయ రింగ్ రోడ్డు పూర్తయితే రాష్ట్రంలోకి పెట్టుబడులు మరింతగా వెల్లువెత్తుతాయి. దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతులకు రుణమాఫీ, రైతుభరోసా ఇతర పథకాలకు రూ.52,000 కోట్లు వెచ్చించాం. గ్రామాలు సుభిక్షంగా ఉంటేనే రాష్ట్రం బాగా వృద్ధి సాధిస్తుంది. మహిళలతో సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేపట్టడానికి ఉద్దేశించిన ఇందిరా మహిళా శక్తి పథకాన్ని విజయవంతం చేసేందుకు బ్యాంకర్లు సహకరించాలి. కోటి మంది జనాభా ఉండే హైదరాబాద్ మహా నగరంలో మహిళలకు ఆర్థిక చేయూతనిస్తాం. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు ఊతమివ్వాలి" అని సూచించారు.

# డిఫెన్స్ కారిడార్‌తో భారీ పెట్టుబడులకు అవకాశం

**రక్షణ మంత్రితో కలిసి విజ్ఞాన్ వైభవ్ 2కే25 ప్రదర్శన ప్రారంభోత్సవం**

**యుద్ధరీతులు హార్డ్‌వేర్ నుంచి సాఫ్ట్‌వేర్‌కు మారుతున్నాయన్న రాజ్‌నాథ్‌సింగ్**



హైదరాబాద్: "దేశ రక్షణ రంగంలో తెలంగాణ కీలకపాత్ర పోషిస్తోంది. హైదరాబాద్-బెంగళూరు డిఫెన్స్ కారిడార్‌ను ప్రకటిస్తే మా రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తాయి. అంకుర సంస్థలూ అభివృద్ధి చెందుతాయి. ఈ రంగానికి ముఖ్య కేంద్రాలుగా ఉన్న రెండు నగరాలను కలుపుతూ కారిడార్‌ను మంజూరు చేయాలని గతంలో చర్చించిన విషయం మీకు తెలిసిందే. అందుకోసం మద్దతివ్వాలి" అని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా డీఆర్‌డీవో, ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా, కలాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యూత్ ఎక్స్‌లెన్స్‌లు సంయుక్తంగా హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో ఏర్పాటు చేసిన 'విజ్ఞాన్ వైభవ్ 2కే25' మూడు రోజుల ప్రదర్శనను కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో కలిసి శుక్రవారం ఆయన ప్రారంభించారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
శనివారం, 1 మార్చి 2025



## ఆపదలో ఉన్న ఆదుకోండి...

**భర్తకు చికిత్స చేయించుకోలేని దీనస్థితి**

**దాతల సాయం కోసం వేడుకోలు**

వాయిస్ టుడే ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 28: నా భర్తకు చికిత్స చేయించేందుకు డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నాం ఆపదలో ఉన్నాం ఆదుకోండి అంటూ ఓ మహిళ దాతల సాయం కోసం దీనంగా వేడుకుంటున్న ఘటన బొప్పాపూర్ లో జరిగింది. బొప్పాపూర్ కు చెందిన నీరటి సాయికుమార్ గత కొంతకాలంగా ఎల్లారెడ్డిపేటలో బైక్ మెకానిక్ గా పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. గత మూడు నెలల క్రితం జరిగిన బైక్ యాక్సిడెంట్ లో తలకు దెబ్బ తగిలింది. మామూలు దెబ్బే అనుకుని %=పీూ% వద్ద చికిత్స చేయించుకున్నాడు. 15 రోజుల క్రితం టైఫాయిడ్ జ్వరం రాగా సిరిసిల్లలోని ఏరియా హాస్పిటల్ కు చికిత్స నిమిత్తం తీసుకెళ్లారు జ్వరం తగ్గిన పిదప 18వ తేదీన ఇంటికి చేరుకున్నారు తిరిగి 19వ తేదీన ఫిట్స్ వచ్చి కింద పడిపోయాడు. పరిస్థితి తీవ్రతను గమనించి సాయి కుమార్ భార్య రమ్య తెలిసిన వారి దగ్గర రూ 10,000 అప్పుచేసి తీసుకెళ్ళింది. పరీక్షలు చేసిన వైద్యులు మెదడులో రక్తం గడ్డ కట్టిందని చికిత్సకు ఖర్చవుతుందని చెప్పడంతో చేతిలో చెల్లి గవ్వలేని పరిస్థితిలో ఏమీ చేయలేక ఇంటికి తీసుకొచ్చారు. తమ భర్తను బతికించుకోవడానికి దాతలు సాయం అందించాలని చేతులెత్తి వేడుకుంది. సాయం చేయాలనుకునేవారు ఫోన్ పే నెంబర్ 9441341108 కు పంపాలని వేడుకుంది.



## నేరాల నియంత్రణకై కార్టెన్ సెర్చ్: ఎస్ ఐ

రామకృష్ణాపూర్ ఫిబ్రవరి 28 (వాయిస్ టుడే): నేరాల నియంత్రణకై కాటన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు రామకృష్ణాపూర్ ఎస్.ఐ జి.రాజశేఖర్ అన్నారు.శుక్రవారం పట్టణంలోని కాకతీయ కాలనీ, గాంధీనగర్ ఏరియాలలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. కాలనీలోని సరైన ధ్రువపత్రాలు లేని 36 బైకులు, 4 మోటర్ సైకిల్ లను సీజ్ చేశారు. అనంతరం ప్రజల రక్షణ భద్రత పోలీసు బాధ్యత అని,పట్టణంలోని కొత్త వ్యక్తులు, నేరస్తులు షెల్టర్ తీసుకొని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఎవరైనా కొత్తవారు అద్దెకు వస్తే వారికి సంబంధించిన పూర్తి సమాచారం తీసుకోవాలని అన్నారు.చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దని యువత చెడు అలవాట్లకు బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు.ఏవైనా సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని లేదా డయల్ 100 కి కాల్ చేయాలని సూచించారు. ఫోన్ కాల్స్ మెసేజ్ లకు స్పందించవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పన్నారు. యువత మత్తు పదార్థాలైన గంజాయి సేవించడం వల్ల జీవితం నిర్వీర్యం అవుతుందని అన్నారు. ఎవరైనా గంజాయి రవాణా చేసిన పోలీసు వారి దృష్టికి తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## అట్టహాసంగా ప్రారంభమైన వరంగల్ నిట్ స్ప్రింగ్‌స్ప్రీ

**ముఖ్యఅతిథిగా హాజరైన సినీహాస్యనటుడు బ్రహ్మానందం**

**కష్టపడి పనిచేస్తే విజయాన్ని తప్పక సాధించగలం**

కాజీపేట, వాయిస్ టుడే: ఎన్ఐటీ వరంగల్ వార్షిక సాంస్కృతిక ఉత్సవం స్ప్రింగ్‌స్ప్రీ'25 శుక్రవారం మధ్యాహ్నం సంస్థ ఆడిటోరియంలో డా. కె. బ్రహ్మానందం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్రహ్మానందం విద్యార్థులతో మాట్లాడారు. నిట్ వరంగల్‌లో తాను పొందిన ఆదరణకు ఆనందం వ్యక్తం చేస్తూ, శ్రోతల్లో ఉన్న ప్రతిభాశాలి విద్యార్థులలో భవిష్యత్తులో కలాంస్ మరియు బ్రహ్మానందం లు ఉండబోతున్నారని తెలిపారు. అలాగే, విద్యార్థులు ఆరోగ్యాన్ని ప్రధానంగా పరిగణించాలన్న ప్రాముఖ్యతను వివరించారు. ఆరోగ్యకరమైన ఆలోచనలు ఉన్న మనిషి మంచి పనులు చేయగలడని పేర్కొన్నారు. విద్యార్థులు తమ లక్ష్యాలను నిరంతరం అనుసరించి, దృఢ సంకల్పం మరియు కష్టపడి పనిచేస్తే విజయాన్ని తప్పక సాధించగలరని ఆయన సూచించారు. చివరగా, "మంచి చేద్దాం, మంచిగా జీవిద్దాం, ఆనందంగా ఉండండి" అని సందేశం ఇచ్చారు. సాంస్కృతిక ప్రతిభను ప్రదర్శించేందుకు స్ప్రింగ్‌స్ప్రీ'25 వేదికగా నిలుస్తుందని నిట్ డైరెక్టర్ ప్రొఫెసర్ సుబుధి అన్నారు. ఎన్ఐటీ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి స్ప్రింగ్‌స్ప్రీ'25 ఉత్సవానికి తన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ ప్రతిష్టాత్మక సాంస్కృతిక ఉత్సవాన్ని అద్భుతమైన ప్రారంభంతో ఆరంభించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. విద్యార్థుల సృజనాత్మకతను ప్రోత్సహిస్తూ, వారిలో ఉన్న ప్రతిభను ప్రదర్శించే గొప్ప వేదికగా స్ప్రింగ్‌స్ప్రీ'25 నిలుస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. అదేవిధంగా పాల్గొనే విద్యార్థులు ఈ వేడుకలో తమ విశేష ప్రతిభను ప్రదర్శించి ఎన్ఐటీ వరంగల్ ఖ్యాతిని మరింత పెంచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నిట్ వరంగల్, ప్రొఫెసర్ డి. శ్రీనివాస చార్య, డీన్, స్టూడెంట్ వెల్ఫేర్, ప్రొఫెసర్ పి. శ్యామ్ ప్రసాద్, అధ్యక్షులు, స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్, మరియు ప్రొఫెసర్ బి. శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ (సాంస్కృతిక), స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ తదితరులు హాజరయ్యారు.

# టన్నెల్ బోరింగ్ మిషన్ వరకు ట్రాక్ పునరుద్ధరణ పనుల్లో సింగరేణి రెస్క్యూ బృందాల అవిశ్రాంత కృషి

**సింగరేణి బృందాలకు తోడుగా సాహసోపేతంగా సొరంగ మార్గంలో రెస్క్యూ చర్యలను పర్యవేక్షిస్తున్న సంస్థ ఛైర్మన్ ఎండీ ఎన్.బలరామ్**

**ట్రాక్ పై నిలిచిన బురద మట్టిని కూడా వేగవంతంగా తొలగిస్తున్న బృందాలు**

**ఈ పనులు నిరాటంకంగా పూర్తి చేయడం కోసం 250 మంది రెస్క్యూ సిబ్బందిని 4 షిఫ్ట్ లుగా కేటాయింపు**

**ప్రతి షిఫ్టులో చక్కని నైపుణ్యత, సుదీర్ఘ అనుభవం, శిక్షణ గల సింగరేణి రెస్క్యూ బృందాల సేవలు.**

**అత్యాధునిక గ్యాస్ కట్టర్స్ ను వినియోగిస్తున్న సింగరేణి రెస్క్యూ బృందాలు.**



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి 28: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎస్.ఎల్.బి.సి. వద్ద కీలక రెస్క్యూ ఆపరేషన్లో సింగరేణి బృందాలు ఉత్సాహంగా పాల్గొంటున్నాయి. శుక్రవారం సాహసోపేతంగా సొరంగ మార్గంలో జరుగుతున్న రెస్క్యూ చర్యలను సంస్థ ఛైర్మన్ ఎండీ ఎన్.బలరామ్ స్వయంగా పరిశీలించారు. సంస్థ ఛైర్మన్ తమతో పాటు ఈ రెస్క్యూ ఆపరేషన్లో పాల్గొనడంతో సిబ్బంది మరింత ఉత్సాహంతో పని చేస్తున్నారు. ఎన్. డి ఆర్.ఎఫ్ కల్నల్ తో కలిసి సింగరేణి ఛైర్మన్ 14 కిలోమీటర్ల సొరంగ మార్గంలో ప్రమాద స్థలి చేరువ వరకు పరిస్థితిని సహాయక చర్యలను పరిశీలించారు. సింగరేణి రెస్క్యూ బృందాల ఆధ్వర్యంలో జరుగుతున్న గ్యాస్ కటింగ్ పనులను ఆయన దగ్గరగా ఉండి పర్యవేక్షించారు. ట్రాకు పునరుద్ధరణ జరగాలంటే దానిపై కూలిన టన్నెల్ బోరింగ్ మిషన్ (టీ.బి.ఎం) భాగాలను తొలగించాల్సి ఉంటుంది. ఈ పనిలో సింగరేణి రెస్క్యూ సిబ్బంది తమ వద్ద గల అత్యాధునిక గ్యాస్ కటింగ్ యంత్రాల ద్వారా ఇనుప పైపులను, గడ్డర్లను కత్తిరిస్తూ వేరు పరుస్తున్నారు. ప్రమాదం జరిగిన ప్రదేశానికి చేరుకోవడం కోసం ఈ ట్రాక్ పునరుద్ధరణ అత్యవసరం కనుక దీనిపై సింగరేణి రెస్క్యూ బృందాలు నిరంతరాయంగా పనిచేస్తున్నాయి. అదే సమయంలో ట్రాక్ మీద పేరుకుని ఉన్న బురద మట్టిని కూడా రెస్క్యూ బృందాలు తొలగిస్తున్నాయి. మొత్తం 250 మంది సింగరేణి రెస్క్యూ సభ్యులు 24 గంటలు ఈ పనిలో పాల్గొనేందుకు వీరిని నాలుగు షిఫ్టులకు తగిన విధంగా విభజించడం జరిగింది. రక్షణ సూత్రాలు పాటిస్తూ ఇచ్చిన పనిని సమర్థంగా పూర్తి చేయాలని సంస్థ చైర్మన్ రెస్క్యూ సిబ్బందికి సూచించారు.

ఇదిలా ఉండగా ఎన్జీఆర్ఐ బృందాలు వారు ప్రమాద స్థలానికి చేరుకోవడానికి భూమి తొలిచే యంత్రాల (గ్రౌండ్ పెనట్రేటింగ్ ఇన్స్ట్రుమెంట్స్)ద్వారా ఐదు అనుకూలమైన ప్రాంతాలను ఎంపిక చేశారు. ఈ ప్రదేశాలలో తవ్వకాన్ని సమర్థంగా నిర్వహించడం కోసం ఎన్డిఆర్ఎఫ్ సింగరేణి బృందాలకు పనులు పురమాయించారు. దీనిలో సింగరేణి రెస్క్యూ బృందాలు అలుపెరగకుండా సమర్థంగా ముందుకు సాగుతున్నాయి.శుక్రవారం నాడు ప్రారంభమైన ఈ రెస్క్యూ ఆపరేషన్ ప్రత్యక్ష పరిశీలన, పర్యవేక్షణలో సంస్థ ఛైర్మన్ ఎన్.బలరామ్ తోపాటు జనరల్ మేనేజర్ రెస్క్యూ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. అలుపెరగకుండా, అంకితభావంతో రెస్క్యూ సేవలందిస్తున్న సిబ్బందిని ఛైర్మన్ అభినందించారు. ఇచ్చిన లక్ష్యాలు సాధించాలని ఆయన సూచించారు

## పదవ తరగతి పరీక్షల్లో కేజీబీవీ, ఆదర్శ, రెసిడెన్షియల్ పాఠశాలల్లో అత్యధిక మార్కులు సాధించాలి

**- ఐ ఓ సి ఎల్ ఉచితంగా సైకిళ్ల పంపిణీ**



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- జిల్లాలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల, కేజీబీవీ, ఆదర్శ, రెసిడెన్షియల్ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మార్చి/ ఏప్రిల్ 2025 లో జరగబోవు పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించి, ఎంపిక చేయబడిన విద్యార్థిని విద్యార్థులకు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్, నిర్మాణ్ సంస్థ వారి సౌజన్యంతో సైకిళ్ళు పంపిణీ చేయబడును. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు మాట్లాడుతూ విద్యార్థులకు తదుపరి కోర్సును అభ్యసించుటకు ఆరోగ్య దారుఢ్యమునకు కూడా సైకిల్ ప్రయాణం ఎంత ఉపయోగపడుతుందని వారికి ప్రోత్సాహకంగా ఉండుటకు సుమారు 70 సైకిళ్ళు పదవ తరగతి ఫలితాలు అనంతరము బహుకరించబడునని తెలియజేశారు. మేము సైకిళ్ళతో రెడీగా ఉన్నాం. మీరు ఉత్తమ ఫలితాలు సాధించి సైకిళ్ళు బహుమతిగా పొందుటకు సంసిద్ధులు కావలసిందిగా విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కె గంగాధర్, జిల్లా విద్యాశాఖాధికారి కే సత్యనారాయణ , సహాయ సంచాలకులు ఎన్ ప్రశాంత్ రెడ్డి, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు జే శ్రీనివాసులు,లింగారెడ్డి, రాధా, ఐఓసీఎల్ ప్రతినిధులు విశ్వేశ్వరరావు,నిర్మాణ్ సంస్థ ప్రతినిధులు రాజేష్, అనూష పాల్గొన్నారు.



## ఆలేరు జడ్పీహెచ్ఎస్ స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- ఆలేరు జడ్పీహెచ్ఎస్ స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు శుక్రవారం రోజు సైన్స్ డే లో భాగంగా స్కూల్లో విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమమును పరిశీలించి విద్యార్థులను ప్రశంసించారు.తదుపరి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజన పథకం స్కూల్లో మెనూ ప్రకారం ఇస్తున్నారా లేదా అని విద్యార్థులు అడిగి తెలుసుకోవడం జరిగింది . జిల్లా కలెక్టర్ గారు విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు.స్కూల్ పరిసర ప్రాంతంలో ఉన్న కిచెన్ గార్డెన్ ను పరిశీలించి కిచెన్ గార్డెన్ లో ఉన్న కూరగాయలు, ఆకుకూరలు చూసి మంచిగా ఉన్నదని ఉపాధ్యాయులను అభినందించారు.స్కూల్లో ఉన్న ఎన్సిసి విద్యార్థులు మధ్యాహ్న భోజన సమయంలో వేస్టేజ్ ని కిచెన్ గార్డెన్ లో వేసే విధంగా చూస్తున్నందున వారిని అభినందించారు.

## పదవ తరగతి విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదువుతే ఉన్నత స్థాయికి ఎదుగుతారు

**- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

భువనగిరి ( వాయిస్ టుడే ప్రతినిధి):- కొద్ది రోజుల్లో ప్రారంభం కానున్న పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఆత్మవిశ్వాసాన్ని నింపే వాయిస్ మెసేజ్ పంపించారు. జిల్లాలోని 192 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 5,125 విద్యార్థిని విద్యార్థులకు ఏకకాలంలో ఈరోజు రాత్రి 7 గంటలకు వాయిస్ సందేశం పంపించారు.కొద్ది రోజుల్లో పరీక్షలు ప్రారంభం కానున్నాయని ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు హాజరుకావాలని నిరాశ నిస్పృహలకు దరి చేరనియ్యకుండా ఉండాలని సూచించారు.ప్రణాళిక బద్ధంగా ఏ సమయంలో, ఏ రోజులో ఎలా రివిజన్ చేసుకోవాలో నిర్ణయించుకుని ముందుకు సాగాలని తప్పనిసరిగా మంచి మార్కులతో ఉత్తీర్ణులు అవుతారని భరోసా నింపారు. కొద్దిమంది విద్యార్థులు చదువుతున్నాము కానీ గుర్తుండట్లేదని ఆందోళన పడుతుంటారని,ఇష్టంతో ఏకాగ్రతతో చేసే ఏ విషయమైనా గుర్తుంటుందని, ప్రతికూల ఆలోచనలు మాని,పక్కాగా గుర్తుకు వస్తాయనే విశ్వాసంతో ఏకాగ్రతతో చదివితే అన్ని గుర్తుంటాయని తెలిపారు. అంతేకాకుండా చదివే క్రమంలో ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయవద్దని తగినంత నిద్రపోవాలని మంచి ఆహారం తీసుకోవాలని సూచించారు.

# ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి: జిల్లా కలెక్టర్

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- మార్చి 5వ తేదీ నుండి 25వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరముల పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ హనుమంత రావు అధికారులను ఆదేశించారు.



శుక్రవారం రోజు కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ పై చీఫ్ సూపర్ డెండెంట్, సిట్టింగ్ స్క్వాడ్, డిపార్ట్మెంటల్ అధికారులకు ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరముల వార్షిక పరీక్షలు 2025 మార్చి 5వ తేదీ నుండి మార్చి25వ తేదీ వరకు జరుగుతాయని,జిల్లా లో 29 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షలు రాసేందుకు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర విద్యార్థులు 6208 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 6350 మంది మొత్తం 12558 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. చీఫ్ సూపర్ డెండెంట్, సిట్టింగ్ స్క్వాడ్, డిపార్ట్మెంటల్ అధికారులు ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా చుడాలన్నారు. ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించే పరీక్షల నిర్వహణకు ఉదయం 8గంటల వరకే విద్యార్థులు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని అన్నారు.సంబంధిత అధికారులు కేటాయించిన విధులను అత్యంత జాగ్రత్తతో అప్రమత్తంగా నిర్వహించాలన్నారు. ప్రశ్నాపత్రాల తరలింపు లో అత్యంత భద్రత తీసుకోవాలన్నారు.విద్యార్థులు సమయానుకూలంగా పరీక్షా కేంద్రాలకు చేరే విధంగా ఆర్టీసీ బస్సులు నడపాలని, నిరంతరం పరీక్ష కేంద్రాలలో విద్యుత్తు సరఫరా ఉండేలా చర్యలు తీసుకో వాలని, మున్సిపాలిటీ, గ్రామపంచాయతీ పరిధిలో,ఎండలు ఎక్కువగా ఉన్నందున త్రాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో శానిటేషన్ అన్ని పరీక్ష కేంద్రాలలో ఫస్ట్ ఎయిడ్ కిట్లను,వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉంచాలన్నారు.పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రశ్నాపత్రాల కవరు శీలు తీయటం, జవాబు పత్రాలను కవరులో ఉంచి శీలు వేయడం సీసీ కెమెరాల పర్యవేక్షణలో జరుగు తుందన్నారు.

మొబైల్ ఫోన్లను అనుమతించడం జరగదన్నారు.పరీక్షల నిర్వహణ సమయంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని,పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో జిరాక్స్ సెంటర్లు మూసి వేయించాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ పరీక్ష కేంద్రాలలో ఆకస్మికంగా సందర్శిస్తూ పరీక్షల నిర్వహణ సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి సంబంధిత అధికారి చే జారీ చేయబడిన ఐడి కార్డులు ఉంటేనే తప్ప ఇతరులను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించడం జరగదు అన్నారు. విద్యార్థులు హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవాలని అన్నారు. టెలీ మానస్ ద్వారా విద్యార్థులు మానసిక ఒత్తిడి లకు లోను కాకుండా ఉండడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్,జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రోజా రమణి,జిల్లా ఎగ్జామ్స్ కమిటీ అధికారి మంజుల,ప్రభజస్టిస్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సరళమైన భాషలో యోచిస్తే ఉత్తమ పరిష్కారాలు

## గీతం ఛేంజ్ మేకర్స్ కార్యక్రమం, సైన్స్ దినోత్సవ వేడుకల్లో పేర్కొన్న డాక్టర్ కృష్ణ ఎల్లా

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చేరు : సరళమైన భాషలో సైన్స్ గురించి ఆలోచిస్తే, ప్రపంచానికి ఉత్తమ పరిష్కారాలను కనుగొంటారని పద్మభూషణ్ అవార్డు గ్రహీత, ప్రఖ్యాత భారతీయ శాస్త్రవేత్త, వ్యవస్థాపకుడు, వ్యాక్సిన్ ఆవిష్కర్త డాక్టర్ కృష్ణ ఎల్లా అన్నారు. వ్యవసాయ కుటుంబంలో తన పెంపకాన్ని గుర్తుచేసుకుంటూ, డాక్టర్ ఎల్లా శాస్త్రీయ విచారణలో సరళత యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా, గీతం ఛేంజ్ మేకర్స్ సిరీస్ లో భాగంగా శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో భారత్ బయోటెక్ ఎండీ, ముఖ్య కార్యనిర్వహణాధికారి డాక్టర్ ఎల్లా సైన్స్, వ్యవస్థాపకతలో తన అద్భుతమైన ప్రయాణాన్ని పంచుకున్నారు. తన లోతైన అవగాహన, అనుభవాల ద్వారా గీతం విద్యార్థులతో పాటు జంట నగరాల్లోని పది ప్రముఖ కళాశాలల నుంచి వచ్చిన 550 మందితో పాటు, పరిశోధకులకు కూడా స్ఫూర్తినిచ్చారు.




డాక్టర్ ఎల్లా భారత్ బయోటెక్ ను స్థాపించడం నుంచి కోవాక్సిన్, ట్రైప్బార్ టీసీవీ, రోటావాక్ వంటి సంచలనాత్మక వ్యాక్సిన్ ల అభివృద్ధి వరకు తన ప్రయాణాన్ని వివరించారు. ప్రపంచవ్యాప్తంగా నాలుగు బిలియన్లకు పైగా వ్యాక్సిన్ మోతాదులు పంపిణీ చేయడంతో పాటు, అనువాద పరిశోధనకు ఆయన చేసిన కృషి ప్రపంచ ఆరోగ్య సంరక్షణను మార్చడంతో పాటు లక్షలాది మంది జీవితాలను సానుకూలంగా ప్రభావితం చేస్తోంది అనడంలో అతిశయోక్తి లేదు. ఊహ, ఆచరణాత్మకతకు విలువనిచ్చే ఆవిష్కరణ సంస్కృతిని సమర్థిస్తూ, యువ మనస్సులు తమ పరిసరాలను గమనించి ప్రశ్నలు అడగాలని డాక్టర్ ఎల్లా ప్రోత్సహించారు. 'ప్రపంచం చాలా విభజించబడింది, ఆ అంతరాన్ని తగ్గించడానికి ఆవిష్కరణ కీలకం. భారతదేశం 12 నుంచి 15 శాతం జాతీయ స్థూల ఉత్పత్తి (జీడీపీ) వృద్ధిని కోరుకుంటే, ఆవిష్కరణ మాత్రమే సాధ్యం' అని ఎల్లా స్పష్టీకరించారు. భారతదేశంలో ప్రస్తుత ఆవిష్కరణ స్థితిపై ఆయన విచారం వ్యక్తం చేస్తూ, అందుబాటులో ఉన్న శాస్త్రీయ జ్ఞాన సంపదను గుర్తించాలని, సైన్స్ యొక్క ప్రాథమిక సూత్రాలను స్వీకరించాలని భావి పౌరులను కోరారు.

కేవలం ఇద్దరు ఉద్యోగులతో ప్రారంభమైన భారత్ బయోటెక్ ప్రయాణం, ప్రస్తుతం ఐదు ప్రదేశాలలో నాలుగు వేల మంది బృందానికి ఎదిగిందన్నారు. జీవితంలో అంతర్భాగంగా క్లినికల్ పరిశోధన యొక్క ప్రాముఖ్యతను, సమస్య పరిష్కారం వైపు దృక్పథంలో మార్పు యొక్క అవసరాన్ని డాక్టర్ ఎల్లా ఎత్తి చూపారు. ముందుగా, ఈ కార్యక్రమంలో గీతం అధ్యక్షుడు ఎం.శ్రీభరత్ మతుకుమిల్లి, గీతం ఛాన్స్ లర్ డాక్టర్ వీరందర్ సింగ్ చౌహాన్ డాక్టర్ ఎల్లాను సత్కరించారు. ఐఐసీటీ పూర్వ డైరెక్టర్, గీతం విశిష్ట ఆచార్యుడు డాక్టర్ శ్రీవారి చంద్రశేఖర్ అతిథిని పరిచయం చేయడంతో పాటు కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.

తొలుత, గీతం హైదరాబాద్ లో నెలకొల్పిన మల్టీడిసిప్లినరీ యూనిట్ ఆఫ్ రీసెర్చ్ ఆన్ ట్రాన్స్లేషనల్ ఇనిషియేటివ్స్ (MURTI)ని డాక్టర్ ఎల్లా ప్రారంభించారు. ఈ అత్యాధునిక పరిశోధనా కేంద్రం ఇంటర్ డిసిప్లినరీ పరిశోధనలను ప్రోత్సహించడం, ముఖ్యమైన ప్రాంతీయ, జాతీయ, ప్రపంచ సమస్యలను పరిష్కరించడం లక్ష్యంగా పెట్టుకుంది. శాస్త్రీయ ఆవిష్కరణలో ఆచరణాత్మక అనువర్తనాల ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, పరిశ్రమ అవసరాలతో వారి ప్రాథమిక పరిశోధనా ప్రాజెక్టులను చేపట్టాలంటూ డాక్టర్ ఎల్లా గీతం పరిశోధకులను ప్రోత్సహించారు. గీతంను ఎంఐటీ వంటి ప్రఖ్యాత సంస్థలతో పోల్చిన డాక్టర్ ఎల్లా, గీతం వ్యవస్థాపకుల దార్శనిక నాయకత్వానికి గాను, డాక్టర్ ఎంవీవీఎస్ మూర్తి, ఆయన మనవడు ఎం.శ్రీభరత్ లకు ధన్యవాదాలు తెలిపారు.



## తెలంగాణ ఉద్యమంలో ఉపాధ్యాయుల పాత్ర మరువలేనిది

ఎల్బీనగర్ ఫిబ్రవరి 28( వాయిస్ టుడే): తెలంగాణ ఉద్యమంలో ఉపాధ్యాయుల పాత్ర మరువలేనిది అని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ మధు యాష్కి గౌడ్ అన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హస్తినాపురం డివిజన్ సాగర్ రోడ్డు లోని ఈదులకంటి రాంరెడ్డి గార్డెన్స్ లో నిర్వహించిన బహదూర్ గూడ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నల్లగొండ శ్రీనివాస్ పదవీ విరమణ కార్యక్రమానికి టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ హాజరయ్యారు. శ్రీనివాస్ ని శాలువాతో సత్కరించి ఆయన సేవలను కొనియాడారు. విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దరంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలక మన్నారు. తెలంగాణ ఉద్యమంలోనూ ఉపాధ్యాయులు పాత్ర పోషించారన్నారు. బహదూర్ గూడ పాఠశాలలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని ఈ సందర్భంగా ఆ పాఠశాల ఉపాధ్యాయుల తెలుపగా.. స్పందించిన మధు యాష్కి గారు వెంటనే నీటి వసతి ఏర్పాటు చేసేలా అధికారులతో మాట్లాడి చర్యలు చేపడతామని వివరించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బుడ్డ సత్యనారాయణ, పాశం అశోక్ గౌడ్, చంపాపేట డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, నాయకులు దాము మహేందర్ యాదవ్, ఓరుగంటి నరేష్, అంతటి శ్రీనివాస్ గౌడ్, తోకటి కిరణ్, బద్రీనాథ్, కారుకొండ వెంకటేష్ పాల్గొన్నారు.



## మహిళా జర్నలిస్ట్ కు రు.14వేల ఆర్థిక సహాయం.. సహచర విలేకరుల చేయూత

### ఐక్యతను చాటుకున్న కాప్రా ప్రెస్ క్లబ్ సభ్యులు

### ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా అందజేత

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- సహచర మహిళా జర్నలిస్ట్ మమత తండ్రి కన్నయ్య ఇస్త్రారి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. తోటి విలేకరులు వారికి తోచిన మేరకు మృతిని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. శుక్రవారం మృతుని కుటుంబ సభ్యులు మమత ను మౌలాలి హౌసింగ్ బోర్డ్ కాలనీ రాజీవ్ నగర్ లో స్థానిక కార్పొరేటర్ ప్రభుదాస్ విలేకరులతో కలసి పరామర్శించి రూ.14 వేల ఆర్థిక సహాయం అందజేశారు.మృతుని కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్టులలో ఒక్కరికి కష్టం వచ్చినప్పుడు ప్రతి ఒక్కరు ఐక్యతగా ముందుకు వెళ్లడం ఒకరికొకరు సాయం చేసుకోవడం అభినందనీయమన్నారు. ఆర్థిక సహాయం అందజేతలో కాప్రా ప్రెస్ క్లబ్బులకు సంబంధించిన సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పటేల్ నర్సింహులు యాదవ్,దొమ్మటి కిరణ్ కుమార్, గుమ్మడి రోజరాణి,బెల్దే అశోక్, ఏంపల్లి పద్మారెడ్డి,వెంకట్,రామచంద్రమూర్తి,గంగి కృష్ణ,ముత్యం ముకేశ్ గౌడ్,జి.శ్రీనివాస్ రావు,గుమ్మడి హరిప్రసాద్,నిరంత్ గౌడ్,కిర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.ం

## మైనార్టీల అభ్యున్నతికి పెద్ద పీట

### రంజాన్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్చెరు : రంజాన్ పవిత్ర మాసం పురస్కరించుకొని జిఎంఆర్ యువసేన నాయకుడు షకీల్ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్ ను శుక్రవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల రోజులపాటు కఠినంగా ఉపవాస దీక్షలు చేస్తూ అల్లాను ప్రార్థిస్తూ నిర్వహించే పవిత్ర మాసం రంజాన్ మాసం అన్నారు. నియోజకవర్గంలోని మైనార్టీల సంక్షేమానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తూ వారి అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నామని తెలిపారు. సొంత నిధులతో నూతన మసీదులు, ఈద్గాలు, ఆశిరా?నాలు నిర్మించేందుకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మైనారిటీ మత పెద్దలు పాల్గొన్నారు.





## మేరు కులస్తుల సంక్షేమానికి కృషి

### టైలర్స్ డే వేడుకల్లో గూడెం మధుసూదన్ రెడ్డి

పటాన్ చెరు: ప్రస్తుత పోటీ ప్రపంచంలో కులవృత్తిని నమ్ముకుని జీవిస్తున్న మేరు (దర్జీ) కులస్తుల సంక్షేమానికి కృషి చేస్తామని సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి అన్నారు. టైలర్స్ డే పురస్కరించుకొని.. పటాన్చెరు మండలం ఇంద్రేశం గ్రామ పరిధిలో దర్జీ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మేరు కులస్తుల కోసం గతంలో స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఇంద్రేశంలో సొంత నిధులతో 200 గజాల స్థలాన్ని కొనుగోలు చేసి అందించడం జరిగిందని గుర్తు చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులోను వారికి పెద్దపీట వేశారని తెలిపారు. భవిష్యత్తులోనూ వారికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, సపాన దేవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, నర్రా బిక్షపతి, పృథ్వీరాజ్, చంద్రశేఖర్, అంతిరెడ్డి, చంద్రకుమార్, సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.




## సైన్స్ ఫెయిర్లు పిల్లల్లో సృజనాత్మకతను పెంపొందిస్తాయి

### బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 28(వాయిస్ టుడే): 128 - చింతల్ డివిజన్ లోని టివిఆర్ మోడల్ స్కూల్ నందు “స్పెక్ట్రం -5” పేరుతో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... సైన్స్ ఫెయిర్ లు విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతతో పాటు ఆత్మ స్థైర్యాన్ని పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మహమ్మద్ రషీదా రఫీ, నాయకులు చింతల్ అసోసియేషన్ సభ్యులు రవి, మురళి, టెంపుల్ కమిటీ సభ్యులు జగన్నాథం, చంద్రానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కృష్ణమూర్తి, సత్యనారాయణ, పాఠశాల చైర్మన్ టీ.కోటిరెడ్డి, కరెస్పాండెంట్ వి.వి.సుబ్బా రెడ్డి, డైరెక్టర్లు శ్రీనివాస్ రావు, బి. కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశాలలో టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి

### టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 28(వాయిస్ టుడే): తెలంగాణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ విస్తృత స్థాయి సమావేశం గాంధీ భవన్ లో రాష్ట్ర ఇన్చార్జిగా నియమించబడ్డ ఎఐసిసి జనరల్ సెక్రెటరీ మీనాక్షి నటరాజన్ కి ఆహ్వానం పలుకుతూ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి హాజరవడం జరిగినది.ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యవర్గ సభ్యులు మరియు , మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ,వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు , జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎఐసీసీ తెలంగాణ నూతన ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ను కలిసిన నీలం మధు

### గాంధీభవన్ వేదికగా జరిగిన టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న నీలం

### శ్రేణులకు దిశానిర్దేశం చేసిన నూతన ఇంచార్జ్



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చేరు : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఏఐసీసీ నూతన ఇన్చార్జిగా నియమితులై బాధ్యతలు స్వీకరించిన మీనాక్షి నటరాజన్ ను మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ మర్యాద పూర్వకంగా కలిశారు. శుక్రవారం గాంధీ భవన్ లో జరిగిన టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో నీలం మధు పాల్గొని నూతన ఇంచార్జ్ గారిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఢిల్లీ నుంచి రైలు లో హైదరాబాద్ చేరుకుని గాంధీభవన్ కు వచ్చిన ఆమెకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కార్పొరేషన్ చైర్మన్లు, పీసీసీ సభ్యులతో కలిసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ఏఐసీసీ నూతన ఇన్చార్జి గా నియమితులైన మీనాక్షి నటరాజన్ నేతృత్వంలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ లో యువతకు పెద్ద పీఠ వేస్తున్నారని తెలిపారు. పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒకరికి కాంగ్రెస్ లో గుర్తింపు ఉంటుందనడానికి మీనాక్షి నటరాజన్ నియామకం ఉదాహరణగా ఆయన అభివర్ణించారు.



**ఉప్పల్ భగాయత్ లో అమావాస్య సందర్భంగా శ్రీ కాలభైరవుని ఆలయంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఆ కాలభైరవ స్వామి ఆశీస్సులతో ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. - ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి)**

## దేశాన్ని, ప్రపంచాన్ని వైజ్ఞానికంగా ముందుకు తీసుకెళ్లే బాధ్యత యువతపై ఉంది

### డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలత శోభన్ రెడ్డి

సికింద్రాబాద్, ఫిబ్రవరి 28 (వాయిస్ టుడే ప్రతినిధి): నూతన టెక్నాలజీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి పురోగతులను అభివృద్ధి చేసి, మన భారతదేశాన్ని, ప్రపంచాన్ని వైజ్ఞానికంగా ముందుకు తీసుకెళ్లే బాధ్యత యువతపై ఉందని నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి సూచించారు. శుక్రవారం రోజు లాలాపేట్ లోని గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్ నేషనల్ సైన్స్ డే వేడుకల్లో హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి లు ముఖ్య అతిధులు గా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ స్కూల్లో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను సందర్శించి, విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను పరిశీలించారు. విద్యార్థుల సృజనాత్మకతను, శ్రద్ధను



అభినందించిన ఆమె, విద్యార్థులు భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఇలాంటి సైన్స్ ఎగ్జిబిషన్లు విద్యార్థులకు జ్ఞానానికి ప్రేరణగా నిలుస్తాయి. ఇది వాళ్ళలో పరిశోధనాత్మక ఆలోచనలను పెంచి, భవిష్యత్తులో శాస్త్ర సాంకేతిక రంగాల్లో కొత్త మార్గాలను అందించేందుకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ సైన్స్ ఎగ్జిబిషన్‌లో విద్యార్థులు రూపొందించిన వివిధ ప్రాజెక్టులు, మోడళ్లు, అన్వేషణాత్మక పరిశోధనలు ప్రతిభావంతంగా దర్శనమిచ్చాయి. విద్యార్థుల జట్టు ఒకరికొకరు సహకరించి ప్రదర్శించిన ప్రాజెక్టులు ప్రత్యేకంగా మెచ్చుకో దగినవిగా నిలిచాయి. విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు వారి సహకారం అందించాలని కోరారు. ఈ తరహా కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్ పురోగతికి బలమైన పునాది వేస్తాయని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఈ ఓ బాలు నాయక్, హెడ్మాస్టర్ ప్రతాప్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## యఫ్ జాడ్ కార్ కేర్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కూల శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 28(వాయిస్ టుడే) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని హెచ్ ఏ యల్ కాలనీలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై యఫ్ జాడ్ కార్ కేర్‌ను ప్రారంభించారు..అనంతరం ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలో పాల్గొన్నారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ...యఫ్ జాడ్ కార్ కేర్ మేనేజ్మెంట్ కు శుభాకాంక్షలు తెలిపారు.నియోజకవర్గంలోని యువతి,యువకులు నైపుణ్యత ఉన్న రంగాలలో ముందుకెళ్లాలని కోరారు..ఈ కార్యక్రమంలో జహంగీర్ భాయ్, మహమ్మద్ మజారుద్దీన్, సయ్యద్ ఉస్మాన్, మహమ్మద్ షరీఫ్ ఖురేషి, జావిద్ ఖురేషి పాల్గొన్నారు.



## కళాకారుల సంక్షేమం కై తెలంగాణ హస్తకళల అభివృద్ధి సంస్థ పనిచేస్తుంది

**యూనివర్సిటీలో చేతివృత్తి కళాకారుల నైపుణ్యాన్ని పెంపొందించేందుకు సెగ్మెంట్ ను ఏర్పాటు చేసి ప్రోత్సహిస్తాం**

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.....**

సికింద్రాబాద్, ఫిబ్రవరి 28 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ హస్తకళల అభివృద్ధి సంస్థ ఏర్పాటు చేసి రాష్ట్రంలో వివిధ హస్తకళలో నైపుణ్యం గల సుమారు లక్ష మంది కళాకారుల సంక్షేమం కోసం తెలంగాణ హస్తకళ అభివృద్ధి సంస్థ పనిచేస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. తెలంగాణ హస్తకళల అభివృద్ధి సంస్థ, నాబార్డ్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని తెలంగాణ కళాభారతి (ఎన్టీఆర్ స్టేడియం) లో ఏర్పాటుచేసిన క్రాఫ్ట్స్ టెక్స్టైల్స్ మేళను రాష్ట్ర చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శైలజ రామయ్య తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నెలకొల్పుతున్న యూనివర్సిటీలో చేతివృత్తి కళాకారుల నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ఒక సెగ్మెంట్ ను ఏర్పాటు చేసి ప్రోత్సహిస్తున్నామన్నారు.

మన సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే కులవృత్తులను ప్రోత్సహించి కళాకారులు రూపొందించిన కళారూపాలు విశేష దాసుర్యం కల్పిస్తున్నామని తెలిపారు. కళాకారుల జీవితాల్లో వెలుగులు నింపాలన్న సదాశయంతో గోల్కొండ హ్యాండీక్రాఫ్ హస్తకళభివృద్ధి సంస్థ ముందుకు సాగుతుందన్నారు. ఇటువంటి మేళాల ద్వారా ఉత్పత్తులను తయారు చేస్తున్న కళాకారులు, కొనుగోలు చేస్తున్న వినియోగదారులకు నేరుగా మధ్యవర్తిత్వం లేకుండా ఉత్పత్తులు అందుతాయని తెలిపారు. ఎక్కడ ఏ అధికారిక కార్యక్రమం జరిగినా హస్త కళాకారులు చేసిన కళాకృతులనే బహుమానంగా ఇచ్చే విధంగా కృషి చేయాలని సూచించారు. శైలజ రామయ్యర్ మాట్లాడుతూ కళాకారులను ప్రోత్సహించాలన్న దానిలో భాగంగానే ప్రతి సంవత్సరం పదిమంది కళాకారులకు రాష్ట్ర స్థాయి అవార్డులను ప్రధానం చేయడం జరుగుతుందని చెప్పారు. మన కళల పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఇటువంటి ప్రదర్శనలు ఎంతో దోహదపడతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ చీఫ్ జనరల్ మేనేజర్ ఉదయభాస్కర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలి: మంత్రి కొండ సురేఖ

**చలో ఢిల్లీ గోడపత్రిక ఆవిష్కరణ....**

సికింద్రాబాద్, ఫిబ్రవరి 28 (వాయిస్ టుడే ప్రతినిధి): దేశవ్యాప్తంగా కులగణన చేపట్టి ప్రతి కులాన్ని అభివృద్ధి చేయాలని మంత్రి కొండా సురేఖ కోరారు. జాతీయ ఓబీసీ మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యక్షురాలు మట్ట జయంతి గౌడ్ నేతృతంలో శుక్రవారం మంత్రిని ఆమె నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా బీసీ మహిళా సెమినార్ కు సంబంధించిన మార్చి 18,19 చలో ఢిల్లీ పోస్టర్ను మంత్రి కొండ సురేఖ చేత ఆవిష్కరించారు. అనంతరం బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ మాట్లాడుతూ జనాభాలో సగం ఉన్న బీసీ మహిళలకు కోటా ఇవ్వకుండా మహిళల గురించి మాట్లాడడం అన్యాయమన్నారు. చట్టసభల్లో మహిళలకు కేటాయించిన 33 శాతం లో బీసీ మహిళలకు 50 శాతం సబ్ కోట కేటాయించాలని డిమాండ్ చేశారు. మహిళా బిల్లులో రాజకీయ రిజర్వేషన్లతో పాటు విద్య ఉద్యోగాల్లో కూడా రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలని కోరారు. రాజకీయ రిజర్వేషన్లు ఉంటే 180 మందికి పైగా మహిళలు పార్లమెంట్ సభ్యులు అవుతారని తెలిపారు. బిజెపి ప్రభుత్వం కాలయాపన చేయకుండా వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో బీసీ మహిళలకు సబ్ కోట కోసం బిల్లు ప్రవేశపెట్టి రాజ్యాంగబద్ధంగా రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. అలానే దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో నందగోపాల్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీలకు 18 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి

**మాల మాదిగ ఉపకులాలకు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలి**

**బడ్జెట్లో 1000 కోట్ల నిధులు కేటాయించాలి**

**తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ**



సికింద్రాబాద్, ఫిబ్రవరి 28 (వాయిస్ టుడే ప్రతినిధి): 2024 లెక్కల ప్రకారం ఎస్సీల జనాభా పెరిగిందని అందుకు 18 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ డిమాండ్ చేసింది. అప్పుడే అత్యంత వెనుకబడిన మాల మాదిగ ఉప కులాలు అభివృద్ధి చెందుతాయని పేర్కొంది. ఎస్సీల లోని 59 ఉప కులాల మీద అధ్యయనం చేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన షమీమ్ అత్తర్ ఏకసభ్య కమిషన్ ను హైదరాబాదులోని బి ఆర్ కే భవన్ లో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు జి చెన్నయ్య,బేర బాలకిషన్ (బాలన్న), చెరుకు రామచందర్, బూర్గుల వెంకటేశ్వర్లు, కరణం కిషన్, మన్నె శ్రీధర్ ఎస్సీ లోని 59 ఉప కులాల మీద అధ్యయనం చేయాలని కమిషన్ చైర్మన్ షమీమ్ అక్తర్ కి వినతిపత్రం అందజేశారు. అనంతరం ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద వారు మాట్లాడుతూ తెలంగాణలోని మాలలు మాల ఉప కులాలకు గత 30 సంవత్సరాలుగా విపరీతమైన అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీలను ఏబిసిలుగా కాకుండా ఏ గ్రూపులో అత్యంత వెనుకబడిన బ్యాగరీ, నేతకాని, పోలియో దాసరి, మాల దాసరి, మాల అయ్యవారు, బైండ్ల, బుడుగా జంగాలు, సంచార జాతులు లాంటి ఉప కులాలను ఒక గ్రూపుగా ఏర్పాటు చేయాలని కోరారు. అలానే బి గ్రూప్ లో మాల మాదిగలను చేర్చాలని ఇలా రెండు గ్రూపులుగా చేస్తేనే ఎస్సీ లలో ఉన్న అన్ని కులాలకు సంక్షేమ ఫలాలు అంది అభివృద్ధి చెందుతారని తెలిపారు. ఎస్సీ లోని 59 ఉప కులాలుగా చూపిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం సీరియల్ నంబర్ 34 లో మాల అయ్యవారుగా చూపిస్తున్నారని అలా కాకుండా మాలా అనే కులాన్ని సపరేట్గా చూపించాలని ఏక సభ్య కమిషన్ చైర్మన్ కు విజ్ఞప్తి వేశారు. మాల మాదిగ ఉపకులాలకు ప్రత్యేకంగా కార్పొరేషన్లు ఏర్పాటు చేసి బడ్జెట్లో 1000 కోట్ల నిధులు కేటాయించి ఎస్సీల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. అనవసరంగా తెలంగాణలో లేని ఉప కులాలను తీసుకువచ్చి గందరగోళం సృష్టించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆవుల సుధీర్, సత్యనారాయణ, నాగేశ్వరావు, గోపూజ రమేష్, దాసరి విశాల్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కళాశాలలో నేషనల్ సైన్స్ డే

సికింద్రాబాద్, ఫిబ్రవరి 28 (వాయిస్ టుడే ప్రతినిది): భాగ్ లింగంపల్లిలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కళాశాల సైన్స్ విభాగం ఆధ్వర్యంలో నేషనల్ సైన్స్ డే కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వెల్నెస్ ఫౌండేషన్ మెడికల్ క్యాంపు, అలోపతి ఆయుర్వేదిక్ యునాని హెూమియోపతి చికిత్స గూర్చి విద్యార్థులు కార్యక్రమంలో తెలుసుకున్నారు. మెడికల్ క్యాంపులో విద్యార్థులు అధ్యాపకులు ఆరోగ్య పరీక్షలు చేయించుకొని ఉచితంగా ఆయుర్వేదిక్ ఔషధాలను పొందారు.

## జాతీయ విజ్ఞాసా శాస్త్ర దినోవాస్తవము కార్యక్రమం

రాజేంద్రనగర్.. 28 ఫిబ్రవరి (వాయిస్ టుడే ) మణికొండలో ఉన్న జిల్లా, పంషత్ ఉన్నత పారిశాల - జరిగిన జాతీయ విణన శాస్త్ర దినోత్సవం సందర్భంగా ముఖ్య అథితులుగా, మనినాకొండ మాజీ వైస్ చైర్మెన్ నరెందర్ రెడ్డి, 19 వ వార్డు కౌన్సిలర్. కే.రామకృష్ణా రెడ్డి, ప్రధాన ఉపాద్యాయులు వి నిరంజన్, గ్రామ పెద్దలు ఉపాద్యాయులు పాల్గొని విద్యార్థులలో దాగి ఉన్న నైపు కాచాలను వైపునలను విల్కితీయడానికి వైజ్ఞానిక శాస్త్రం ఎంతగానో ఉపయోగా పడు తుందని సూచించడం జరిగినది.



## రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 20% నిధులు కేటాయించాలి

**7500 కోట్ల ఫీజు బకాయిలు చెల్లించాలి**

**విద్యపై ఖర్చును అభివృద్ధి పెట్టుబడి దిశగా చూడాలి**

**తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల రామకృష్ణ**



సికింద్రాబాద్, ఫిబ్రవరి 28 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర బడ్జెట్లో విద్యకు 20% నిధులు కేటాయించాలని తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల రామకృష్ణ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యపై చేసే ఖర్చును ఖర్చు కోణంలో చూడకుండా అభివృద్ధి పెట్టుబడి దిశగా చూడాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యపై ప్రత్యేక దృష్టిసారించి బడ్జెట్ కేటాయించి విద్యాశాఖ మంత్రిని నియమించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో విద్య మౌలిక వసతులు బకాయిలు విడుదల అనే అంశంపై జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని 14,75,000 మంది ఇంజనీరింగ్ మెడిసిన్ పీజీ డిగ్రీ తదితర కోర్సులు చదివే విద్యార్థులకు 7500 కోట్ల ఫీజు బకాయిలు చెల్లించాలని కోరారు. బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు ఫీజులు కట్టలేక ప్రిపేర్ కావలసిన విద్యార్థులు రోజువారి కూలీలకు వెళ్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులను ప్రాక్టికల్ పరీక్షకు అనుమతి ఇవ్వట్లేదని, హాల్ టికెట్లు కూడా ఇవ్వకుండా విద్యా సంస్థల యాజమాన్యాలు నిరాకరిస్తున్నాయని ఆరోపించారు. మరోపక్క అద్దె భవనాల్లో కొనసాగుతున్న సంక్షేమ హాస్టల్స్ వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సంక్షేమ హాస్టల్స్ కు సొంత భవనాలు నిర్మించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాల కళాశాలలో అధ్యాపకులు కొరత లేకుండా చూడాలని, మౌలిక సదుపాయాలు మరుగుదొడ్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు భారీగా పాల్గొన్నారు.

## మారుతి భారత్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ పై చర్యలు తీసుకోవాలి

కార్మికులకు తీవ్ర గాయాలుఐనా నిర్లక్ష్యమా.

కలెక్టరేట్ ముట్టడిస్తాము.

తెలంగాణ కుకింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు నకిరేకంటి శ్రీనివాస్ గౌడ్.



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పౌరసరఫరాల అధికారిణి సుగుణ బాయ్ కి యూనియన్ నాయకుల విన్నవించారు. గత సోమవారం రాత్రి పోతాయిపల్లి గ్రామంలో జరిగిన గ్యాస్ సిలిండర్ పేలుడు సంఘటనపై పూర్తిస్థాయి విచారణ జరపాలని కోరుతూ శుక్రవారం నాడు మేడ్చల్ జిల్లా పౌరసరఫరాల అధికారిణి సుగుణ బాయి కి తెలంగాణ కుకింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు నకిరేకంటి శ్రీనివాస్ గౌడ్ సలహాదారులు చామకూర రాజు ,కెవి గౌడ్ యూనియన్ ఉపాధ్యక్షులు ఎండి యూనుస్, అశి కుమార్ ,వేణు, రమేష్ ,రాజు తదితరులు కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ దుర్ఘటనలో కార్మికుల తీవ్ర గాయాల పాలైన మారుతి భారత్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ యజమాని పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని డిస్ట్రిబ్యూటరే స్వయంగా అక్రమ రి ఫీల్లింగులు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని ఈ సందర్భంగా జిల్లా సివిల్ సప్లై అధికారులకి యూనియన్ నేతలు ఫిర్యాదు చేశారు. అనంతరం వీరు విలేకరులతో మాట్లాడుతూ గ్యాస్ డిస్ట్రిబ్యూటరే పై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు,లేబర్ అసిస్టెంట్ కమిషనర్ కు ఫిర్యాదు చేసామని చెప్పారు. గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ పై చర్యలు తీసుకోని పక్షంలో వేలాది మంది కార్మికుల చే కలెక్టర్ కార్యాలయం ను ముట్టడి చేస్తామని హెచ్చరించారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించాలి

**తెలంగాణ జానపద కళాకారుల జాయింట్ యాక్షన్ కమిటీ....**

**రవీంద్రభారతి అగ్ర ఆధిపత్య భారతిగా ఉంది, రవీంద్రభారతి ని ముట్టడిస్తాం...**

సికింద్రాబాద్, ఫిబ్రవరి 28 (వాయిస్ టుడే ప్రతినిది): తెలంగాణ జానపద వృత్తి కళాకారులు కోసం గత 11 ఏళ్ళు గా ప్రభుత్వాలు ఏ ఒక్క సంక్షేమ పథకాలు అమలు చేయలేదనీ రేవంత్ రెడ్డి సర్కారు వెంటనే స్పందించాలని తెలంగాణ జానపద కళాకారుల జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేసింది. తెలంగాణ జానపద కళాకారుల జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశం శుక్రవారం రోజు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం (టిపిఎస్కే హాల్) లో భూపతి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ జానపద అకాడమీ జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు మురళీధర్ దేశ్పాండే మాట్లాడుతూ... 10 లక్షల రూపాయలు కళాబంధు ఇవ్వాలని 10 వేయిలు పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రవీంద్రభారతి అగ్ర ఆధిపత్య భారతి గా ఉందనీ, జానపద కళాకారులకు రవీంద్రభారతి హారతి గా ఉండాలని అన్నారు. గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు ఇవ్వనిచో రవీంద్రభారతి ముట్టడి కార్యక్రమం మార్చి చివరి వారంలో చేపడతామని హెచ్చరించారు. కొండూరు భాస్కర్ మాట్లాడుతూ కొలాటం భజన బృందాలకు ఆద్యాత్మిక ప్రచారం కోసం జీవన భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. జాయింట్ యాక్షన్ కమిటీ నుండి గడ్డం సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక సారథి లో వేయి మంది కీ అదనంగా ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు . తెలంగాణ జానపద అకాడమీ ఎర్పాటు చేసి 500కోట్లు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు ఎల్లారెడ్డి,చంద్రబోస్, తాళ్ళపల్లీ సంద్యా జేనర్ధన్ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# మహిళల జీవితాలలో మార్పు దిశగా అడుగులు

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరును మహిళా సమాఖ్యలు పరిశీలించాలి



ఖమ్మం , ఫిబ్రవరి -28:( వాయిస్ టుడే ): మహిళల జీవితాలలో మార్పు దిశగా ఖమ్మం జిల్లాలో అడుగులు పడ్డాయని, భవిష్యత్తులో మహిళా అభివృద్ధికి మరింత మెరుగ్గా పని చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మహిళా సమాఖ్య సభ్యులకు సూచించారు. శుక్రవారం స్థానిక టేకులపల్లిలో నిర్వహించిన గౌతమి జిల్లా మహిళా సమాఖ్య సాధారణ సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా ఆస్పత్రిలో అందుతున్న సేవలు, ఏవైనా సమస్యలు ఉన్నాయా, డాక్టర్లు సరిగ్గా చూస్తున్నారా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ల పనితీరుపై, బేటి బచావో బేటి పడావో కార్యక్రమం ప్రారంభించి 10 సంవత్సరాలు అవుతున్న నేపథ్యంలో మహిళలతో వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మహిళలతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ఔట్ పేషెంట్ కోసం నిర్దేశించిన సమయంలో వైద్యులు తప్పకుండా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఆసుపత్రిలో వైద్యులు సకాలంలో హాజరవుతున్నారో లేదో గమనించి సమాచారం అందించాలని కలెక్టర్ మహిళా సమాఖ్య సభ్యులను కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మంచి నైపుణ్యం గల వైద్యులు, మందులు , ఆధునిక పరికరాలు ఉచితంగా వైద్యం చేసేందుకు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ప్రజలు మరింతగా ప్రభుత్వ వైద్య వ్యవస్థను వినియోగించుకోవాలని తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రులలో ఎవరైనా వైద్యులు వైద్యం చేయకుండా ప్రైవేట్ క్లినిక్ కు రిఫర్ చేయడం వంటివి చేస్తే సదరు వైద్యుల వివరాలు తన దృష్టికి తీసుకొని రావాలని, మీ పేరు బయటకు రాకుండా సంబంధిత వైద్యాధికారులపై కఠిన చర్యలు తీసుకుంటానని కలెక్టర్ తెలిపారు.

ప్రపంచంలో మహిళలు అనేక విజయాలు సాధిస్తున్నప్పటికీ కొంతమంది మగపిల్లలు మాత్రమే కావాలని కోరుకుంటున్నారని, అటువంటి వారికి ఏ ఆసుపత్రి, ఏ వైద్యుడు అయినా, వేరే ఎవరైనా సహకరిస్తున్నట్లు, ఆడపిల్ల కాబట్టి అబార్షన్ చేయించుకోవడానికి ప్రయత్నిస్తున్నట్లు మీ దృష్టికి వస్తే వెంటనే ఆ సమాచారాన్ని అందజేయాలని, చట్టరీత్యా వారిపై ఏ చర్యలు తీసుకోవాలో ఖచ్చితంగా తీసుకుంటామని, సమాచారం అందించిన వారి పేరు బయటికి రాదని వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు. ఆడపిల్ల ఇంటికి, సమాజానికి, జాతికి విలువైన ఆణిముత్యం అని, ఆడపిల్లల సంఖ్య పెంచాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. మహిళా సమాఖ్యలో ఉన్న సభ్యులలో ఎవరి ఇంట్లో నైనా ఆడపిల్ల పుడితే తనను పిలవాలని, సంతోషంతో వచ్చి ఆ చిన్నారిని ఆశీర్వదిస్తానని, ఆ అవకాశం తనకు కల్పించాలని కలెక్టర్ కోరారు. ఇందిరా మహిళా శక్తి యూనిట్లు, మహిళ డైరీ, మహిళా మార్ట్ ఏర్పాటు ద్వారా ఖమ్మం జిల్లాలో మహిళా సాధికారతకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రాష్ట్రంలో ఏ ఇతర జిల్లాల్లో లేని విధంగా మన ఖమ్మం జిల్లాలో మహిళా గ్రూపులు యాక్టివ్ గా పని చేస్తున్నాయని కలెక్టర్ అభినందించారు. మన పని తీరుతో 10 సంవత్సరాల కాలంలో మహిళల జీవితాల్లో అద్భుతమైన మార్పు వస్తుందని కలెక్టర్ తెలిపారు.

కార్యక్రమంలో పాల్గొన్న డిసిపిఓ విష్ణువందన, డిఎంసీ డి.హెచ్.ఈ.డబ్ల్యూ సమీన్ లు బేటి బచావో బేటి పడావో కార్యక్రమం కింద చేపట్టే పనులను వివరించారు. జిల్లాలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ద్వారా చేస్తున్న పనులను మహిళా సమాఖ్య సభ్యులకు వివరించారు. బాల్యవివాహాలు, బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలనకు మహిళలు తమ వంతు సహకారం అందజేయాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ హెల్త్ ఎడ్యుకేటర్ అన్వర్ లు సీజన్ వ్యాధుల పట్ల అవగాహన, సీజన్ మారే సమయంలో మన శరీరం ఆ మార్పులను తట్టుకోవడానికి సిద్ధంగా లేకపోవడం వల్ల వెంటనే వచ్చే వ్యాధులు గురించి, ప్రధానంగా జలుబు, దగ్గు, జ్వరం, కాళ్ల నొప్పులు, తుమ్ములు, వాంతులు, విరోచనాలు వంటివి సీజన్ మారే సమయంలో అధికంగా వస్తాయని, సీజన్ మారే సమయంలో జాగ్రత్తలు తెలుపుతూ, వేడివేడి ఆహార పదార్థాలను మాత్రమే స్వీకరించాలని, గోరువెచ్చని నీటిని త్రాగాలని, ఆకుకూరలు పండ్లు ఎక్కువగా తీసుకోవాలని వ్యాధి నిరోధక శక్తిని పెంచుకోవాలని, ఏదైనా అస్వస్థత ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స చేసుకోవాలని అన్నారు. రాబోయే వేసవికాలం దృష్ట్యా వేడి గాలులు, వడదెబ్బతో జాగ్రత్తగా ఉండాలని, వేడి గాలుల కారణంగా శరీరంపై వేడి దద్దుర్లు, తలనొప్పి, కండరాల నొప్పి, వికారం తల తిప్పుట విపరీతమైన దప్పిక, చెమట, అలసట వంటి అనేక వ్యాధులు వస్తాయని అన్నారు. ఉదయం 11 గంటల తర్వాత బయటకు వెళ్ళవద్దని, గొడుగు, రూమాల్ తలపాగ ధరించాలని, తరచూ మంచినీళ్లు త్రాగాలని, ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉచితంగా అందిస్తున్నామని, ప్రజలకు వడదెబ్బ వల్ల అనారోగ్యం సంభవిస్తే వెంటనే సమీప డాక్టర్లను సంప్రదించి చికిత్స పొందాలని తెలిపారు. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చేతులను కడుక్కోవడం వల్ల సగం వ్యాధులు రావని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, బేటి బచావో, బేటి పడావో గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, అదనపు డిఆర్డీవో నూరోద్దీన్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, సంబంధిత శాఖల అధికారులు, మహిళా సమాఖ్య సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## మార్చి 1న ఎమ్మార్పీఎస్ అమరుల దినోత్సవం జరపాలి

ముదిగొండ మండలం ఫిబ్రవరి 28 వాయిస్ టుడే : ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో 30 ఏండ్లుగా జరుగుతున్న పోరాటంలో అమరులైన వారి త్యాగాలకు గుర్తుగా పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మార్చి 1న ముదిగొండ మండలంలో ఉన్న అన్ని గ్రామాలలో మాదిగ అమరవీరుల సంస్మరణ సభలు ఏర్పాటు చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బొడ్డు అనిల్ మాదిగ మరియు ఎంఎస్పి మండల అధ్యక్షులు పడిశాల నాగేశ్వరరావు మాదిగ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ అధికార ప్రతినిధి యడ్రాతి నాగరాజు మాదిగ, గుంజులూరి నరేష్ మాదిగ, రామారావు మాదిగ, వెంకటేశ్వర్లు,రాంబాబు పాల్గొన్నారు.

## కవిత డిగ్రీ కళాశాలలో ఘనంగా సైన్స్ డే

ఖమ్మం ఫిబ్రవరి 28 ( వాయిస్ టుడే ): స్థానిక,గట్టయ్య సెంటర్ కవిత డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సైన్స్ డే ను ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా విద్యాసంస్థల కరస్పాండెంట్ పి ఉషాకిరణ్ కుమార్ గారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జాతీయ సైన్స్ డే ను ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జరుపుకుంటారని, భౌతిక శాస్త్రపరిశోధనలను మలుపు తిప్పిన దృగ్విషయం రామన్ ఎఫెక్ట్ ను భారతీయ శాస్త్రవేత్త సివి రామన్ 1928 ఫిబ్రవరి 28న కనుగొన్నారని అందువల్ల ఆ తేదీని జ్ఞాపకార్ధంగా జాతీయ సైన్స్ డే గా జరుపుకుంటారని, భారతదేశంలో పుట్టి భారత దేశంలో ప్రయోగాలు చేసి ఫిజిక్స్ విభాగంలో నోబెల్ బహుమతి అందుకున్న ఏకైక శాస్త్రవేత్త సివి రామన్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. %జష్ట్ర% రాధాకృష్ణమూర్తి , పిజి కళాశాల ప్రిన్సిపాల్ పి రోజారాణి , అకడమిక్ కో ఆర్డినేటర్ పి శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్స్ ఎస్ కే జానీ మియా, సిహెచ్ రాజేష్ , బయోటెక్నాలజీ హెచ్ ఓ డి డాక్టర్ జి పవన్ కుమార్ , కెమిస్ట్ హెచ్ ఓడి ఎస్.కె మీరావలి , ఫిజిక్స్ హెచ్ ఓ డి డి లక్ష్మీ ప్రసన్న , జువాలజీ అధ్యాపకురాలు జె తిరుపతమ్మ , ఇతర అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు




## ప్రొఫెసర్ కోదండరామ్ కు వినతి పత్రం

ఖమ్మం ఫిబ్రవరి 28 వాయిస్ టుడే: ఉమ్మడి ఖమ్మం జిల్లా లో రెవిన్యూ ఆఫీసులో పనిచేస్తున్న గత 30 సంవత్సరాలుగా ఆఫీసులు ఉడుస్తూ సేవలు చేస్తున్నాం అయినా కనికారం లేదు గతంలో 4000 వేల రూపాయల వేతనం ఇచ్చేవారు . ప్రస్తుతం 2000 వేల రూపాయలు ఇస్తున్నారు . ఈ 2000 కూడా 9 నెలలుగా ఇవ్వడం లేదు అంటూ హైదరాబాద్ తెలంగాణ జన సమితి నాంపల్లి ఆఫీసు కు వెళ్లి ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షులును కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా వారు రెవిన్యూ మినిస్టర్ తోటి మరియు గవర్నమెంట్ తోటి మీ జీతాలు మీ ఉద్యోగ భద్రత గురించి మాట్లాడి పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి జిల్లా కన్వీనర్ వి.బాబు , రాష్ట్ర నాయకులు రామనాథం , జిల్లా నాయకులు రవి , నాగేశ్వరావు , రెవిన్యూ స్లీపర్సు పొన్నపల్లి సుగుణ , తంబళ్ల అరుణ , ఎస్ కే మదర్ , బి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు .

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం




ఖమ్మం. ఫిబ్రవరి 28 ( వాయిస్ టుడే) : ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ సైన్స్ అటానమస్ కళాశాల నందు భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవం కళాశాల భౌతిక శాస్త్ర విభాగాధిపతి శ్రీమతి పి అనిత అధ్యక్షతన ప్రిన్సిపల్ మహమ్మద్ జకీరుల ముఖ్య అతిథిగా ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కీనోటు స్పీకర్ గా రిటైర్డ్ అసోసియేట్ ప్రొఫెసర్ పి రాంబాబు పాల్గొన్నారు. ఏంపవరింగ్ ఇండియన్ యూత్ ఫర్ గ్లోబల్ లీడర్షిప్ ఇన్ సైన్స్ అండ్ ఇన్నోవేషన్ ఫర్ వికసిత్ భారత్ ఈ సంవత్సరపు సైన్స్ దినోత్సవానికి థీమ్ నిర్ణయించడం జరిగిందని వివరించారు విజ్ఞాన శాస్త్రంలో భారతదేశ ఎంతో ప్రగతిని సాధించిందని అగ్రదేశాల సరసన భారత్ నిలిచినందుకు గర్వపడుతున్నామని తెలియజేశారు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎండీ. జేకిరుల్లా మాట్లాడుతూ నేటి ప్రపంచం ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యుగం నుండి ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ యుగంలోకి ప్రవేశించిందని నేడు సైన్స్ మరియు సోషల్ సైన్సెస్ విభాగాలలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. నేటి విద్యార్థులకు నూతన ఆవిష్కరణలకు కళాశాల అధ్యాపకుల సహకారము ఉంటుందని వారి సేవలను వినియోగించుకొని నూతన ఆవిష్కరణల దిశగా విద్యార్థులను సంసిద్ధం చేయాలని తెలియజేశారు. ముఖ్యఅతిథి రాంబాబు గారు మాట్లాడుతూ సర్ సి.వి.రామన్ చేసిన కృషిని వివరించారు భారతదేశానికి భౌతిక శాస్త్రంలో నోబెల్ ప్రైజ్ రావడం ద్వారా భారతదేశం ప్రపంచ దృష్టిని ఆకర్షించిందని విజ్ఞాన శాస్త్రంలో అనేక ఆవిష్కరణలకు ఇది దోహద పడిందని నేటి అంతరిక్ష రంగంలో భారతదేశం ప్రపంచ అగ్రదేశాలను వెనక్కి నెట్టేలా నేడు అనేక ఆవిష్కరణలను చేస్తుందని ఇది ప్రతి భారతీయుడు గర్వించదగ్గ విషయమని వివరించారు. కళాశాలలోని ఫిజిక్స్ డిపార్ట్మెంట్లో గల రోబోటిక్స్ ల్యాబ్ ద్వారా విద్యార్థులను ఆధునిక సాంకేతిక వైపు మళ్ళిస్తున్నందు కు అధ్యాపకులకు అభినందనలు తెలియజేశారు. కళాశాలలోని వివిధ డిపార్ట్మెంట్లు లో సైన్స్ డే ను నిర్వహించి విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించి నందుకు వివిధ సైన్స్ డిపార్ట్మెంట్ విభాగాధిపతులను కళాశాల ప్రిన్సిపాల్ అభినందించారు.

సైన్స్ డే సందర్భంగా నిర్వహించిన క్విజ్, వన్ మినిట్ షో, ఇన్నోవేటివ్ ఐడియాస్, వకృత్వ, పోస్టర్ ప్రదర్శన అంశాలలో జిల్లా స్థాయి పోటీల లో విజయం సాధించిన విద్యార్థులకు మెమెంటోలు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన కన్వీనర్ సూరంపల్లి రాంబాబు ను డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజిక్స్ హెచ్ఓడి పి అనిత ని అభినందించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఏఎల్ఎన్ శాస్త్రి గారు వైస్ ప్రిన్సిపాల్ సైన్సెస్ భానోత్ రెడ్డి గారు ఐ కే సి కోఆర్డినేటర్ డాక్టర్ సునంద గారు, భౌతిక శాస్త్ర విభాగ ఆచార్యులు బి శ్రీనివాస్,కె కిరణ్ కుమార్ రాజశేఖర్, ధర్మయ్య శ్రీమతి మీ అనురాధ పాల్గొన్నారు. ఈ క్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ భానోత్ రెడ్డి, వివిధ విభాగాల నుండి అధ్యాపకులు కె. కార్తిక్, డాక్టర్ పి. రవికుమార్, పి.శ్రీనివాస్, డాక్టర్ పి రామచంద్ర రావు, శ్రీమతి బిందుశ్రీ, శ్రీమతి ఇంద్రాణి, డాక్టర్ పి. విజయకుమార్, శ్రీ ప్రభాకర్, శ్రీమతి జే.అనిత కుమారి, గౌసియా షేక్, శ్రీ కె. మధు, డాక్టర్ పి పూర్ణచంద్రరావు డాక్టర్ ఎన్ అనిత తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేదలకు అండగా ముదిగొండ ముస్లిం ఐక్య సంఘం

### ఆర్థిక సాయం అందజేసిన మధిర నియోజకవర్గం ముస్లిం ఐక్య సంఘం ఆర్గనైజర్ సలహాదారుడు మహ్మద్ అజ్గర్

ముదిగొండ మండలం ఫిబ్రవరి 28 వాయిస్ టుడే : ముస్లిం ఐక్య సంఘం సెంట్రల్ కమిటీ సభ్యుల సలహా ప్రకారం శుక్రవారం గంధసిరి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన మహిళ షేక్ పకీర్ బి భర్త షేక్ దర్గా సాహెబ్ (లేటు) ఈ మధ్యకాలంలో తన కుమారుడు ఆకస్మికంగా మరణించడం జరిగింది కొన్ని రోజులకే తన భర్తను కూడా కోల్పోవడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న ముస్లిం ఐక్య సంఘం నిరుపేద మహిళా కుటుంబానికి తమ వంతు ఆర్థిక సహాయం గా 5,520 /-రూపాయలు మరియు 25 కేజీల బియ్యాన్ని ఆ కుటుంబానికి మధిర నియోజకవర్గం ముస్లిం ఐక్య సంఘం ఆర్గనైజర్ సలహాదారుడు మహ్మద్ అజ్గర్ చేతుల మీదుగా శుక్రవారం అందించటం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని విధాలుగా మీ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముస్లిం ఐక్య సంఘం ముదిగొండ అధ్యక్షుడు షేక్ మహబూబ్, ఉపాధ్యక్షుడు సయ్యద్ అబ్దుల్ రహమాన్, జనరల్ సెక్రెటరీ షేక్ తాజుద్దీన్ బాబా, సెక్రెటరీ షేక్ సలావుద్దీన్, కమిటీ సభ్యులు షేక్ హుస్సేన్, సయ్యద్ సత్తార్మియా, సయ్యద్ నాగులమీరా, షేక్ పాషా మరియు గంధసిరి గ్రామానికి చెందిన ఇమామ్ షేక్ డాక్టర్, హుస్సేన్ సాహెబ్, మాజీ సదర్ షేక్ సిద్ది భాషా మరియు షేక్ నవాబు, షేక్ నసీరుద్దీన్ షేక్, సిద్ధా షేక్ యాకూబ్, మహ్మద్ అహ్మద్ పాషా , మహ్మద్ నజీర్ తదితరులు వివిధ సభ్యులు పాల్గొనడం జరిగింది.



## ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు సన్మానం

ఖమ్మం ఫిబ్రవరి 28 ( వాయిస్ టుడే): ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ..సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాధ్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలతో పోలీస్ అధికారుల మన్ననలు పొందారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.

### ఉద్యోగ విరమణ పొందిన వారు

ఎల్. శ్రీనివాసరావు, ఎస్సై పి ఎస్ ఆర్ , ఖమ్మం,కె. మైసయ్య, ఏ ఆర్ ఎస్ ఐ ( ఏ.ఆర్) S.వీరస్వామి, ఏ ఆర్ ఎస్ ఐ ( ఏ ఆర్) ఎండి. అజ్మతుల్లా, ఏ ఎస్ ఐ తిరుమాలయపాలెం PS.. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్, అడిషనల్ డీసీపీ లా & ఆర్డర్ ప్రసాద్ రావు, అడిషనల్ డీసీపీ ( ఏ ఆర్) కుమారస్వామి, ఏ ఆర్ ఏసీపీ నర్సయ్య, సుశీల్ సింగ్, ఆర్ ఐ అప్పలనాయుడు, పోలీస్ అసోసియేషన్ రాష్ట్రఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటేశ్వర్లు, మోహన్ రావు, పంతులు పాల్గొన్నారు.




## సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు సిద్ధం

ఖమ్మం ఫిబ్రవరి 28 ( వాయిస్ టుడే ): ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు కోసం స్థానిక సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పోరాటాలకు సన్నద్ధం అని సిపిఎం నాయకులు యర్రా శ్రీనివాసరావు, భూక్య శ్రీనివాసరావు లు ప్రకటించారు. ఈరోజు స్థానిక చిలుకూరి గార్డెన్లో సిపిఎం 29, 30 డివిజన్ల ముఖ్య కార్యకర్తల సమావేశం రంగు హనుమంత చారి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశం లో యర్రా శ్రీనివాసరావు, భూక్య శ్రీనివాసరావు లు మాట్లాడుతూ రాబోవు కాలం అంతా పోరాటాల కాలమేని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన వాగ్దానాలపై ఎన్నికల ముందు ఇచ్చిన హామీలపై వాటిని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, త్రీ టౌన్ లో ఉన్న 14 డివిజన్లో స్థానిక సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తామని సమస్యల పరిష్కారం అయ్యేంతవరకు పోరాటాన్ని వదిలేది లేదని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు ఆరు గ్యారెంటీల అమలు కోసం వివిధ వర్గాల ప్రజలను కలుపుకొని పోరాటాల నిర్వహిస్తామని ఇంకా అనేక రకాల వాగ్దానాలు ఉన్నాయి ఈ వాగ్దానాలు అన్నింటి మీద పోరాటాలు చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు షేక్ హిమామ్, సారంగి పాపారావు, ఎర్ర నగేష్, పెద్దోజు ఉపేంద్ర చారి, సుగ్గల హనుమంతరావు, భూక్య సుభద్ర, బెజవాడ చంద్రశేఖర్, నూకల నాగేశ్వరరావు, హెచ్ బుజ్జి, ఊడుగుల పద్మ, తాళ్లూరి రామకృష్ణ, మాగి భద్రయ్య, షేక్ మదార్ సాహెబ్, నల్లమస వీరస్వామి, చామంతి రాము, ఊ డుగుల రవీందర్, తదితరులు పాల్గొన్నారు.



## కీచక కాంట్రాక్ట్ లెక్చరర్ కఠినంగా శిక్షించాలి

ఖమ్మం ఫిబ్రవరి 28 వాయిస్ టుడే: విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాల్సిన కొందరు లెక్చరర్ లు వృత్తికే కళంకం తెస్తున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి .ప్రవీణ్ ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు రామకృష్ణ, జార్జిరెడ్డి జూనంబ జిల్లా అధ్యక్షులు మంద సురేష్ జూనంబ జిల్లా కార్యదర్శి మస్తాన్ PDSU జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ DYFI జిల్లా సహాయ కార్యదర్శి చింతల రమేష్ ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ %చీఖీ×ఔ% జిల్లా అధ్యక్షురాలు పోటు కళావతి అన్నారు. ఇటీవల ఖమ్మం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తించారని ఇటువంటి లెక్చరర్ ను కఠినంగా శిక్షించాలని వారు అన్నారు. శుక్రవారం వామపక్ష విద్యార్థి యువజన మహిళా సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ ముజ్మూల్ ఖాన్ కు వినతిపత్రం ఇచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌరవప్రదమైన లెక్చరర్ వృత్తిలో ఉండి విద్యాబుద్ధులు నేర్పించాల్సిన లెక్చరర్ ఆ వృతికి మచ్చ తెచ్చే విధంగా ప్రవర్తిస్తున్నారని వారు మండిపడ్డారు. విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ, అనుచితంగా ప్రవర్తించి మొత్తం లెక్చరర్ వృత్తినే భ్రష్టు పట్టిస్తున్నారని వారు విమర్శించారు. విద్యార్థినులను తమ వెకిలి చేష్టలతో వేధింపులకు గురిచేసి, విద్యార్థినులు కళాశాలకు రావాలంటేనే భయపడేలా వ్యవహరిస్తున్నారని వారు అన్నారు. ఒకవైపు ప్రైవేట్ విద్యాసంస్థల జోరుకు ప్రభుత్వ విద్యా రంగం కుదేలై పోతుంటే దాన్ని రక్షించాల్సింది పోయి, భక్షిస్తుంటడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించే కీచక లెక్చరర్ ను కఠినంగా శిక్షించి, లెక్చరర్ వృత్తి నుండి తొలగించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థినులను వేధింపులకు గురిచేసిన లెక్చరర్ పై పోక్సో కేసు నమోదు చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని వారి డిమాండ్ చేశారు అదేవిధంగా ప్రభుత్వ నిబంధన ప్రకారం 45 సంవత్సరాలు పైబడి ఉన్న వారిని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలు లెక్చరర్స్ గా నియమించాలని నిబంధనున్న ఆ నిబంధనలను తుంగలో తొక్కడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు తక్షణమే కీచక లెక్చరర్ పై క్రిమినల్ కేసులు బనాయించి అరెస్టు చేయాలన్నారు లేనియెడల వామపక్ష విద్యార్థి యువజన మహిళా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు సుధాకర్ శివ అజయ్ మనోజ్ వినోద్ . వీరబాబు ప్రతాప్ రాకేష్ రాజు గోపి త్రినాథ్ మహేష్ తాటినిర్మల. వెంకటలక్ష్మి పూజిత నాగచులోచన బేగం అజిత అమరావతి పాల్గొన్నారు.



## ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో ఘనంగా నేషనల్ సైన్స్ డే ఉత్సవాలు

ఖమ్మం ఫిబ్రవరి 28 ( వాయిస్ టుడే )బీ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సైన్స్ క్లబ్ మరియు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నేషనల్ సైన్స్ డే ఉత్సవాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జాతీయ సైన్స్ డే ను ఫిబ్రవరి 28న జరుపుకుంటారని తెలిపారు. సైన్స్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్ ప్రవీణ్ మాట్లాడుతూ రామన్ ఎఫెక్ట్ ప్రాముఖ్యతను వివరించారు. అదే విధంగా సైన్స్ లో నోబెల్ బహుమతి అందుకున్న మొదటి భారతీయుడు సి.వి.రామన్ అని డాక్టర్ రవి శంకర్ తెలిపారు. సైన్స్ డే సందర్భంగా కళాశాలలో క్విజ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. మొదటి బహుమతి పొందిన విద్యార్థులు ఇందుప్రియ, శిరీష, శిల్ప , హారిక, లలిత. ద్వితీయ బహుమతి అందుకున్న వారు సుజాత, శ్రీదేవి, మీనాక్షి , ఇందు ,మానస . ఈ కార్యక్రమంలో రామకుమార స్వామి, శ్యామల దేవి, వెంకన్న, సూర్య లక్ష్మి ,అశోక్, గాయత్రి, సింధు, దీప్తి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నిర్విరామంగా అందించిన సేవలకు ప్రత్యేక ధన్యవాదాలు

### .. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం , ఫిబ్రవరి -28( వాయిస్ టుడే ) : గత 25 నుంచి 30 సంవత్సరాలుగా ప్రభుత్వ ఉద్యోగులుగా పని చేస్తూ ప్రజలకు నిర్విరామంగా అందించిన సేవలకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శుక్రవారం పదవి విరమణ పొందుతున్న 15 మంది అధికారులు, సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న ఎస్. దశరథం, ఏన్కూర్ పీహెచ్సీలో సిహెచ్ఓ గా పని చేస్తున్న డి. శివరాజు, కల్లూరు ఆరోగ్య కేంద్రంలో పిహెచ్ఎన్ (ఎన్.టి)గా పని చేస్తున్న ఎం. స్వర్ణలత, ట్రైబల్ వెల్ఫేర్ శాఖ ఉసిరికాయలపల్లిలో ఎస్.జి.టి. గా పని చేస్తున్న బి. జగన్ నాయక్, తిరుమలాయపాలెం లో కామాటి గా పనిచేస్తున్న బి. బాల్య, పశు సంవర్ధక శాఖ, సదాశివునిపేటలో వెటర్నరీ లైవ్ స్టాక్ అధికారిగా పనిచేస్తున్న టి. వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ విభాగంలో తల్లాడ ఎంపీడీవోగా పని చేస్తున్న ఎం. చంద్రమౌళి, జెడ్పీహెచ్.ఎస్, కొణిజెర్లలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న సిహెచ్. మంగమ్మ, రెవెన్యూ శాఖ బోనకల్ లో వాచ్ మెన్ గా పనిచేస్తున్న టి. పుల్లయ్య, కార్యాలయ సబార్డినేట్ గా పనిచేస్తున్న ఎం. ఆంటోని, పౌర సరఫరాల శాఖలో డిప్యూటీ తహసిల్దార్ గా పనిచేస్తున్న ఏ. సీతారామచంద్ర రావు,



ఇంటర్మీడియట్ విద్యా శాఖలో నయాబజార్ కళాశాల ప్రిన్సిపాల్ గా పని చేస్తున్న కె. శ్రీరామారావు, జూనియర్ లెక్చరర్ బి. వెంకటేశ్వర్లు, ఎస్సీ సంక్షేమ శాఖలో హాస్టల్ వెల్ఫేర్ అధికారిగా పనిచేస్తున్న ఎం. ఝాన్సీ రాణి, కో ఆపరేటివ్ శాఖలో సీనియర్ ఇన్స్పెక్టర్ గా పని చేస్తున్న ఏ. శంకర్ ఫిబ్రవరి నెలలో పదవి విరమణ పొందారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో కార్యాలయ సబార్డినేట్లు విధి నిర్వహణలో తమకు చాలా మద్దతు అందిస్తారని అన్నారు. పదవి విరమణ తర్వాత కుటుంబంతో అధిక సమయం గడపాలని కలెక్టర్ సూచించారు. పదవి విరమణ పొందుతున్న ప్రతి ఉద్యోగి గత 25 నుంచి 30 సంవత్సరాలుగా ప్రభుత్వానికి వివిధ స్థాయిలలో సేవలు అందించారని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం ద్వారా ప్రజలకు సేవలు అందించేందుకు గత 30 సంవత్సరాలుగా నిర్విరామంగా పనిచేసిన ప్రతి ఒక్కరికి కలెక్టర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలలో ప్రభుత్వ ఉద్యోగ విధులలో భాగంగా కుటుంబ సభ్యులకు చాలా కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం ఉండదని, చాలాసార్లు పెళ్లి, పుట్టినరోజు వేడుకలను మిస్ అయి ఉంటారని తెలిపారు. పదవి విరమణ తర్వాత కుటుంబానికి అధిక సమయం కేటాయించాలని సూచించారు. వృద్ధాప్య మంటే మరో బాల్యం లాంటిదేనని, కొత్త విషయాలు నేర్చుకోవడం, క్రీడలు ఆడటం వంటి కార్యక్రమాలకు వీటిని వినియోగించుకోవాలని అన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వయస్సు రిత్యా నేడు పదవి విరమణ పొందుతున్నప్పటికీ తమ అనుభవాలను జూనియర్లతో పంచుకోవాలని కోరారు. గత 30 సంవత్సరాలుగా వివిధ ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలులో సేవలు అందించారని తెలిపారు. 60 సంవత్సరాల తర్వాత జీవితంలో మరో భాగం ప్రారంభమవుతుందని, దీనిని మీరంతా బాగా వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు పదవి విరమణ పొందిన వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. కళావతి బాయి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు చిత్తశుద్ధితో పని చేయాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం, ఫిబ్రవరి- 28 ( వాయిస్ టుడే ): ఆధునిక విద్యలో మార్పులను అవగతం చేసుకొని ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లల జీవితాలలో స్పష్టమైన మార్పు సాధించే దిశగా ఉపాధ్యాయులు తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎన్నెస్పీ కాలనిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు విద్యా శాఖ ఆధ్వర్యంలో డిఎస్సి-2024 ద్వారా ఇటీవల నియామకమైన ప్రభుత్వ ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. బోధన అంశాలు తెలుగు, గణితం, ఇంగ్లీషు, ఈవీఎస్ బోధన, పాఠశాల, తరగతి గదులలో ఉన్న వనరులను సద్వినియోగం, స్వయంగా సౌకర్యాలు సృష్టించుకొని విద్యార్థులుకు అందించే ఆధునిక విద్య వ్యవస్థ పై నూతన ఉపాధ్యాయులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. నూతనంగా విధులలో చేరిన ఉపాధ్యాయులను ఈ మూడు నెలల్లో బోధన అనుభవాలు, పాఠశాల పరిస్థితులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల విద్య పై కొత్త టీచర్లు తమ, తమ అభిప్రాయాలను కలెక్టర్ తో పంచుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, పోటీ ప్రపంచంలోని మార్పులకు సమానంగా ప్రతి పౌరుడుకి విద్య అందాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రాథమిక విద్యపై దృష్టి సారించిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంటే ఆలయాలతో సమానమని, మన అమ్మ, నాన్న అదే పాఠశాలలో చదివి గొప్ప స్థాయికి ఎదిగారని తెలిపారు. సగటు మనిషి జీవితాన్ని అమ్మా, నాన్నల కంటే అధికంగా ప్రభావం చేసే అవకాశం ఉపాధ్యాయుడికి దొరుకుతుందని అన్నారు. మంచి చదువుతోనే అందరికీ సమాన అవకాశాలు అందే దిశగా ప్రయాణం జరుగుతుందని, ప్రభుత్వ ఉపాధ్యాయులు సమాజానికి వెలుగునిచ్చేవారని, అసమానతలను తొలగించడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. ఉపాధ్యాయులు తమ కెరీర్ లో పిల్లల కోసం పని చేస్తున్నామన్న అంశాన్ని దృష్టిలో ఉంచుకోవాలని, తరగతి గదిలో ఉన్న విద్యార్థులతో రాబోయే 10 సంవత్సరాలు గడిపిన తర్వాత వారిలో ఎంత మందిని ప్రయోజకులు చేశారు, ఎంత మంది విద్యార్థులు వారి కుటుంబాల ఆర్థిక పరిస్థితులు బాగు చేశారు, ఎంత మంది విద్యార్థులను దేశం గర్వించ దగ్గ పౌరులుగా తీర్చిదిద్దారు అనే దానిపైనే ఉపాధ్యాయుని విజయం దాగి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో పని చేసే ఉపాధ్యాయులకు మరింత బాధ్యత ఉంటుందని,



బడుగు, బలహీన వర్గాల పిల్లలు అధికంగా మన పాఠశాలలో చదువుతారని, వీరిలో కసి పెంచి జీవితంలో పెద్ద స్థాయికి చేరేలా చూడాలని, పిల్లలు పెద్ద, పెద్ద ఆశయాలు పెట్టుకునేలా మన ఉపాధ్యాయులే నిరంతరం ప్రోత్సహిస్తూ ఉండాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో క్రమ పద్ధతిలో అవసరమైన మేర మౌళిక వసతులు కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.

మనం వెళ్లే పాఠశాలలో ఆశించిన స్థాయిలో మౌళిక వసతులు, పిల్లలు, తల్లిదండ్రుల నుంచి స్పందన రాకపోయినా నిరుత్సాహ పడకుండా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. జీవితంలో భవనాలు కట్టడం, పెద్ద, పెద్ద వాహనాలు కొనడం, పదోన్నతులు సాధించడం విజయాలు కావని, మనం ఎంత మంది విద్యార్థుల జీవితాలను ప్రభావితం చేశాం అనేది కీలకమని కలెక్టర్ వివరించారు. అమ్మాయి చదివితే తరతరాలుగా కుటుంబాలు బాగుపడతాయని, బాలికలను చదివిస్తే సమాజంలోనే మార్పు వస్తుందని ఈ అంశాన్ని జ్ఞాపకం పెట్టుకోవాలని కలెక్టర్ తెలిపారు. అమెరికా, కెనడా వంటి దేశాలు సైతం వైఫల్యం పొందిన చంద్రయాన్ ప్రాజెక్టులను ఇస్రో సైంటిస్టులు విజయవంతం చేశారని, అటువంటి సైంటిస్టులు అధికంగా ప్రభుత్వ పాఠశాలలోనే చదివారని అన్నారు. చంద్రయాన్ లో పని చేసిన శాస్త్రవేత్తల ఎదుగుదలకు కారణం ప్రభుత్వ ఉపాధ్యాయుడేనని, ఇది మీరంతా గుర్తుంచుకోవాలని అన్నారు. మన జిల్లాలో విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల హాజరు శాతంపై శ్రద్ధ పెట్టామని అన్నారు. విద్యార్థుల సామర్థ్యం ముందుగా పరీక్షించి దానినీ పెంచేందుకు దృష్టి సారించాలని అన్నారు. ఉన్న వనరులను ఉపయోగించుకొని ప్రతి పాఠ్యాంశం విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధన పద్ధతులు అలవర్చు కోవాలని, వారి జీవితంలో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా కృషి చేయాలని, చిన్న చిన్న నిరుత్సాహాలకు కృంగిపోవద్దని అన్నారు. రాబోయే సమాజానికి గట్టి పునాది వేసే బృహత్తర బాధ్యత మీపై ఉందని ఇది ఎప్పటికీ మరువవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఈవో సోమశేఖరశర్మ, మండల విద్యా శాఖ అధికారులు, నూతన ఉపాధ్యాయులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆలోచనలతోనే ఆవిష్కరణలు

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్




ఖమ్మం, ఫిబ్రవరి -28 ( వాయిస్ టుడే): నేటి సమాజంలో మనం చూసేవన్నీ ఒక్కపుడు ఆలోచనలతోనే ఆవిష్కరణలు అయ్యాయని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం కలెక్టర్, స్థానిక యస్.బి.ఐ.టి. కళాశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి ఐడియాథాన్ కు ముఖ్య అతిధిగా పాల్గొని, విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. గతంలో వనరుల కొరత వల్ల ఆలోచనలు అమలుకు నోచుకోలేకపోయాయని, ఇపుడు ఆ పరిస్థితులు లేవని, ఇంటర్నెట్ యుగంలో ప్రపంచం ఓ కుగ్రామంలా మారిందని అన్నారు. వచ్చిన ఆలోచన పై పట్టుదలతో అడుగులు వేస్తే విజయం సిద్ధిస్తుందని కలెక్టర్ తెలిపారు. మానవ మేధస్సు ఓ కర్మాగారమని, ఆలోచనలు అందునుంచి ఉద్భవించే అద్భుతాలని ఆయన అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ఎస్.బి.ఐ.టి. కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ, ఓ అద్భుతమైన ఆలోచన ప్రపంచ గతినే మారుస్తుందని, ఇంటర్నెట్ అందుకు సాక్ష్యం అని గుర్తుచేసారు. ఈ తరం విద్యార్థులు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, రానున్న రోజులలో అద్భుతాలు సృష్టించగలరని ఆశాభావాన్ని వ్యక్తం చేసారు. తెలంగాణా అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జి వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి ఐడియాథాన్ స్పందనతో సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడే ఎన్నో ఆలోచనలు పుట్టుకొచ్చాయని టాస్క్ రిలేషన్ షిప్ మేనేజర్ పి. దినేష్ తెలిపారు. పర్యావరణం, ఆరోగ్యం, విద్య, జీవనవిధానం మరియు వ్యవసాయ రంగాల పై వివిధ కళాశాలల విద్యార్థులు ప్రదర్శించిన ప్రజెంటేషన్స్ భావితరాలకు మార్గదర్శిగా నిలుస్తుందని వారు అభిప్రాయపడ్డారు.

జిల్లాస్థాయిలో 10 కళాశాలలు పాల్గొనగా, 313 ఆలోచనలను పంపారని, అందులో 56 ఎంపిక చేయగా 186 మంది విద్యార్థులు పాల్గొనినట్లు పాజెక్ట్ మేనేజర్ బి. బాలు ప్రవరాఖ్య తెలిపారు. జిల్లాస్థాయిలో విజయం సాధించిన టీమ్ ని రాష్ట్రస్థాయి పోటీలకు పంపుతారని వారు తెలిపారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి, ప్రిన్సిపల్ డా. జి. రాజ్ కుమార్ పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికేట్స్, బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో టాస్క్ రిలేషన్ షిప్ మేనేజర్ పి. దినేష్, ప్రాజెక్ట్ మేనేజర్ బి. బాలుప్రవరాఖ్య, హెడొల్డ్ హై ఫౌండేషన్ సీనియర్ మేనేజర్ యన్. అర్జున్, గేమిఫైంగ్ ఎడ్యుకేషన్ ఫౌండర్ శ్రీరామ్ సంకీర్త్, కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, డా. జె. రవీంద్రబాబు, డా. యస్. శ్రీనివాసరావు, హెచ్.ఒ.డి.లు, ఇన్నోవేషన్ అండ్ ఇంక్యుబేషన్ సెల్ ఇంచార్జి డా. స్ఫూర్తి, అశ్వని, హరిణి, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## సైన్స్ ఫెయిర్‌తో విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందుతుంది

### శ్రీ చైతన్య స్కూల్ సైన్స్ ఫెయిర్ ప్రోగ్రాంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి

కరీంనగర్, ఫిబ్రవరి28 (వాయిస్ టుడే): సైన్స్ ఫెయిర్ తో విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందుతుందని, విద్యతోపాటు విద్యార్థుల్లో శాస్త్ర సాంకేతిక అంశాల్లోని నైపుణ్యాలను వారి ప్రతిభను వెలికి తీసేందుకు సైన్స్ ఫెయిర్ ఎంతో దోహదపడుతుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. కరీంనగర్ పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్ వావిలాలపల్లి,విద్యారణ్య పూరి బ్రాంచ్ లలో జరిగిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సైన్స్ ఫెయిర్ లో విద్యార్థుల వైజ్ఞానిక, ఇతర ప్రదర్శనలను గంగాడి కృష్ణారెడ్డి తిలకించి విద్యార్థులతో మాట్లాడారు. గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల మేదో సంపత్తిని గుర్తించడానికి కొన్ని సైన్స్ ఫెయిర్ కీలకంగా మారాయన్నారు.వైజ్ఞానిక మేలాల్లో సైన్స్ నమూనా ప్రాజెక్టులు విద్యార్థుల ప్రతిభ, సృజనాత్మకతకు దర్పణంగా నిలుస్తున్నాయన్నారు. ముఖ్యంగా పాఠశాల దశ నుంచి సైన్స్,గణితం సబ్జెక్టుల్లో పట్టు సాధించే విధంగా విద్యార్థులను తయారు చేయడంలో ఈ ప్రదర్శనలు ఎంతో దోహదం చేస్తాయన్నారు.దేశానికి శాస్త్ర సాంకేతిక వైజ్ఞానాన్ని అందించిన ఎంతోమంది మహానుభావులు ఉన్నారని, ఆర్యభట్ట మొదలుకొని అబ్దుల్ కలాం వరకు ఎంతోమంది ఆ దిశలో కృషి చేశారని, వారి స్ఫూర్తి గా తీసుకొని విద్యార్థులు ముందు కొనసాగాలని ఆయన ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొలగానీ శ్రీనివాస్,నాయకులు పాదం శివరాజ్,బండారి ఆంజనేయులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ఐజేయు లక్ష్యం

**సభ్యత్వ నమోదులో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రామ్ నారాయణ**

**జర్నలిస్టులు విలువలతో కూడిన జర్నలిజం అందించాలని విజ్ఞప్తి**

**ఒకే రోజు 100 మందికి పైగా జర్నలిస్టులకు సభ్యత్వ నమోదు**




ఖమ్మం , ఫిబ్రవరి 28 ( వాయిస్ టుడే ): జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే టీయూడబ్ల్యూజే (ఐజేయు) లక్ష్యమని ఆ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రామ్ నారాయణ పేర్కొన్నారు. టీయూడబ్ల్యూజే (ఐజేయు) జర్నలిస్ట్ యూనియన్ ఖమ్మం నగర కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఖమ్మం జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్, రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావు, యూనియన్ జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు సామినేని మురారి ఖమ్మం నగర కమిటీ అధ్యక్షులు మైస పాపారావు, ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నగర కమిటీ అధ్యక్షుడు మైస పాపారావు అధ్యక్షతన జరిగిన సభలో రామ్ నారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఆరు దశాబ్దాలకు పైబడి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం యూనియన్ ఐజేయు అనుబంధంగా కృషి చేస్తుందని పేర్కొన్నారు. జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులతో పాటు ఇండ్ల స్థలాలు సాధించిన ఘనత యూనియన్ కు ఉందని ప్రస్తావించారు. రెండు దశాబ్దాలుగా ఖమ్మం నగరంలో, జిల్లాలో జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్య పరిష్కారం కావడం లేదని, సమస్య పరిష్కారం కోసం యూనియన్ చిత్తశుద్ధితో పనిచేస్తుందని పేర్కొన్నారు. జర్నలిస్టులు విలువలతో కూడిన జర్నలిజాన్ని సమాజానికి అందించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. యూనియన్‌కు జర్నలిస్టుల సంఖ్య ముఖ్యం కాదని, నాణ్యమైన , విలువలు కలిగిన జర్నలిస్టులు యూనియన్ కు అవసరం అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో, రాష్ట్రంలో పెద్ద ఎత్తున యూనియన్ కు సభ్యత్వం ఉందని పేర్కొన్నారు. పోరాటాలు, ఉద్యమాల ద్వారానే సమస్యల పరిష్కారం జరుగుతుందని, ఆ రీతిలో జిల్లా, నగర కమిటీలు దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. ఖమ్మం నగరంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన ఖమ్మం నగర కమిటీ బాధ్యులను అభినందించారు. ఇదే స్ఫూర్తితో జిల్లాలో సభ్యత్వ నమోదు విజయవంతంగా పూర్తిచేయాలని రామ్ నారాయణ స్పష్టం చేశారు. రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్, రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావు, సామినేని మురారి, జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు, జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులు గోగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మొయినిద్దీన్, జిల్లా కోశాధికారి నాగండ్ల శివ, ఎన్టీవీ బ్యూరో భూపాల్, విజయ క్రాంతి బ్యూరో శ్రీనివాస్, నగర కమిటీ అధ్యక్ష కార్యదర్శులు మైస పాపారావు, చెరుకుపల్లి శ్రీనివాస్, జిల్లా వీడియో జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు ఆలస్యం అప్పారావు, జిల్లా ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు కమటం శ్రీనివాస్ తదితరులు యూనియన్ ప్రాధాన్యతను వివరిస్తూ ప్రసంగించారు.

**ఒకేరోజు వందమందికిపైగా**

**జర్నలిస్టులకు సభ్యత్వ నమోదు**

టి యు డబ్ల్యూ జే (ఐజేయూ) సభ్యత్వ నమోదు కార్యక్రమం శుక్రవారం ఉత్సాహపూరిత వాతావరణంలో కొనసాగింది. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, బ్యూరోలు , స్టాఫ్ రిపోర్టర్లు, ఫోటో వీడియో జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు, డెస్క్ ఇన్చార్జులు, ఇతర మీడియా విభాగాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని యూనియన్ సభ్యత్వాన్ని అందుకున్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే . రామ్ నారాయణ చేతుల మీదుగా అందరికీ సభ్యత్వాలు అందజేశారు. వేడుకగా జరిగిన ఈ కార్యక్రమంలో ఒకే రోజు వంద మందికి పైగా జర్నలిస్టులు సభ్యత్వాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ప్రెస్ క్లబ్ కోశాధికారి నామ పురుషోత్తం, సీనియర్ జర్నలిస్టులు, యూనియన్ నాయకులు తాళ్లూరి మురళీకృష్ణ, సత్యనారాయణ, మేడి రమేష్, జనార్ధనా చారి, భవాని సింగ్,ఏలూరు వేణుగోపాలరావు, శీలం శ్రీనివాస్, కళ్యాణ్ చక్రవర్తి, రాయల బసవేశ్వర రావు, పోటు శ్రీనివాస్, ఆంధ్రప్రభ ఎడిషన్ ఇంచార్జ్ పసునూరి శ్రీనివాసరావు, డెస్క్ జర్నలిస్టులు కొమ్మినేని ప్రసాదరావు, జీ .నారాయణరావు, సందీప్ కుమార్, అచ్చిరెడ్డి, రాయల నవీన్, పాపినేని చంద్రశేఖర్, రాంబాబు, జి.నాగేశ్వరరావు, బుర్రి శ్రీనివాసరావు తదితర జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వీరారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి



కోదాడ/నడిగూడెం ,ఫిబ్రవరి 28(వాయిస్ టుడే ప్రతినిధి ) సూర్యాపేట జిల్లా ,నడిగూడెం మండలం, రామాపురం వాసి, కోల్ ఇండియా డైరెక్టర్ బూత్కూరి వీరారెడ్డి, నడిగూడెం మాజీ సింగిల్ విండో చైర్మన్ కీర్తిశేషులు బూతుకూరి పెద్ద వెంకటరెడ్డి తల్లి గారైన సౌరమ్మ మృతి తీరని లోటు అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు అన్నారు. మృతురాలు సౌరమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రేయోభిలాషులు బంధుమిత్రులు పాల్గొని సంతాపం తెలిపి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో , ప్రోగ్రెసివ్ జర్నలిస్ట్ జర్నలిస్టు అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఏనుగుల వీరాంజనేయులు,వివిధ పార్టీల నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూత్కూరు వెంకట్ రెడ్డి ,ఏపూరి సుధీర్ , సింగిల్ విండో చైర్మన్ కొల్లు రామారావు,మాజీ సింగిల్ విండో చైర్మన్ లు సురేష్ చలపతి, వెంకటేశ్వర్లు, బూత్కూరు శ్రీకాంత్, చిన్నకోటిరెడ్డి, రమేష్ ప్రసాద్, కొండల్ రావు, పళ్ళనర్సిరెడ్డి, దేవ బత్తిని నాగార్జున రావు, మల్లేష్ యాదవ్ ,కామేష్ బాబు, పివి రావు, లాల్ మహమ్మద్, తదితరులు సౌరమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## శ్రీ చైతన్య పాఠశాల కొంపల్లి-5 బ్రాంచ్‌లో గ్రాండ్‌గా సైన్స్ డే వేడుకలు



ఈ ప్రపంచాన్ని శాసిస్తూ నడిపించే గొప్ప శక్తి సైన్స్ అని ఎంఈఓ కృష్ణ అన్నారు. నేషనల్ సైన్స్ డే సందర్భంగా శుకరవారం శ్రీ చైతన్య కొంపల్లి-5 బ్రాంచ్ లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రసాయన శాస్త్ర శాస్త్రవేత్త సింహాచలం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైజ్ఞానిక రంగంలో విద్యార్థులు చేసిన వివిధ ప్రయోగాలను పరిశీలించి చిన్నారుల ప్రతిభను మేధాశక్తిని కొనియాడారు. అనంతరం బ్రాంచ్ ప్రిన్సిపల్ సాయికృష్ణ మాట్లాడుతూ భారతీయ విజ్ఞాన శాస్త్రవేత్తల పరిశోధన ప్రతిభను అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింపజేసిన వ్యక్తుల్లో సివి రామన్ అగ్రగన్యుడు అని,ఈయన 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ కనుకొన్న కారణంగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న నేషనల్ సైన్స్ దీనికి జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. వైజ్ఞానిక రంగంలో అద్భుత ప్రయోగాలు చేసి వాటిని ప్రదర్శించడం శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులకు సాధ్యమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి జోన్ ఏజీఎం జీవీ రమణ రావు,ఆర్ఐ చక్రి,పాఠశాల ప్రిన్సిపల్ సాయికృష్ణ, హాస్టల్ ప్రిన్సిపల్ చందు,అకాడమిక్ జోనల్ కోఆర్డినేటర్ రవి, డీన్ గోవింద్, అసోసియేట్ డీన్ సంపత్ ఐపీఎల్ ఇన్చార్జి శ్రవణ్, ఐకాన్ ఇంచార్జి శివానంద్, సిబ్యాచ్ ఇంచార్జి రణదీప్,ప్రైమరీ ఇన్చార్జి వాసవి , సైన్స్ విభాగానికి సంబంధించిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నూతన విధానంతో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఊతం

**రౌండ్ టేబుల్ సమావేశంలో**
**రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**



కరీంనగర్, ఫిబ్రవరి 28 (వాయిస్ టుడే): సూక్ష్మ, చిన్న,మధ్య తరహా పరిశ్రమలకు(ఎంఎస్ఎంఈ) నూతన విధానంపై హైదరాబాద్ రెడ్ హిల్స్ లోని తెలంగాణ వాణిజ్య, పారిశ్రామిక సంస్థల సమాఖ్య (ఎఫ్.టి.సి.సి.ఐ) భవనంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ సూక్ష్మ,చిన్న,మధ్య తరహా పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరం పరిష్కరించాలన్న ఉద్దేశంతోనే కొత్త పాలసీ తీసుకువచ్చామన్నారు.ఈ పాలసీ చిన్నపరిశ్రమలకు ఊతమిస్తాయన్నారు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థలో ఎంఎస్ఎంఈలు ప్రధాన భాగస్వామ్యాన్ని కలిగి ఉన్నాయని చెప్పారు.వీటి పరిధిలో తయారీ,సేవలు, రిటైల్,ట్రేడింగ్ రంగాలున్నాయన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలో పరిశ్రమల పార్కులను అభివృద్ధి చేసి రాష్ట్రంలో సమానమైన పరిశ్రమ అభివృద్ధి సాధించేందుకు, అలాగే ఎంఎస్ఎంఈ, మహిళా వ్యాపారులు, ఆవిష్కరణాత్మక అంకుర సంస్థల కోసం ప్రత్యేక పార్కులను అభివృద్ధి చేస్తామన్నారు.మహిళా వ్యాపారుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫ్లాటెడ్ ఫ్యాక్టరీలను ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని,వీటిని రాష్ట్ర వ్యాప్తంగా119 నియోజకవర్గాల్లో చేపడతామన్నారు.చిన్న పరిశ్రమ స్థాపనకు మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు నూతన విధానం ద్వారా ప్రోత్సహిస్తామని శ్రీధర్ బాబు వివరించారు. మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో చిన్నపరిశ్రమల స్థాపనకు, వాటి బలోపేతానికి నూతన విధానాన్ని తీసుకు రావడం ముదావహమన్నారు.ఈ పాలసీ వల్ల చిన్న పరిశ్రమలు మరింత ప్రయోజనం చేకూరుతుందని తద్వారా ఆయా పరిశ్రమల సామర్థ్యం పెరుగుందన్నారు.నిర్దిష్టమైన విధానం,సూక్ష్మ,చిన్న,మధ్య తరహా పరిశ్రమలకు తగిన మౌలిక సదుపాయాలు కల్పిస్తే అవి ఉపాధి కల్పించడమే కాకుండా ఆర్థిక ప్రగతికి దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ లు డాక్టర్ జాటోత్ రాంచందర్ నాయక్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, శాసనభ్యులు కడియం శ్రీహరి,గడ్డం వివేక్ వెంకటస్వామి,గడ్డం వినోద్, మందలు నాగరాజు, వేముల వీరేశం,మేడిపల్లి సత్యం,మట్ట రాగమయి, కాలే యాదయ్య, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 137 ఏ నూతన కార్యవర్గ ఎన్నిక

కరీంనగర్, ఫిబ్రవరి 28 (వాయిస్ టుడే):కరీంనగర్ పట్టణంలోని అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 137 ఏ 2025 - 26సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. 2025 -2026సంవత్సరానికి గాను అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 137 ఏ గవర్నర్ గా చీకోటి శ్రీనివాస్ గాంధీ, మొదటి ఉపజిల్లా గవర్నర్ గా కొంజర్ల మహేష్, రెండవ ఉపజిల్లా గవర్నర్ గా ఎస్ఎల్‌వివిఎంఎస్ఎం ప్రసాద్,జిల్లా కార్యదర్శిగా పులాల శ్యామ్,జిల్లా కోశాధికారిగా కట్కూరి సుధాకర్,జిల్లా పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ గా ముస్కుల విద్యాసాగర్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కార్యవర్గానికి ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ ఇంజనీర్ కోలన్నారెడ్డి ఈద కుమారస్వామి గాలిపెల్లి నాగేశ్వర్, ప్రస్తుత గవర్నర్ చెరిమల వెంకటేశ్వర్లు శుభాభినందనలు తెలియజేశారు.అలాగే ఈ నూతన కార్యవర్గ పర్యవేక్షణలో అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ కొత్త శిఖరాలను అధిరోహించాలని అభిలషించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ ఇంజనీర్ కోల అన్నారెడ్డి, ఈద కుమారస్వామి, గాలిపల్లి నాగేశ్వర్ చెరిమల వెంకటేశ్వర్లు, జోనల్ చైర్మన్ పండుగ నాగరాజు,ప్రసాద్, శ్రీనివాస్, మహేందర్, సభ్యులు పాల్గొన్నారు.



## డబ్బా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా పెన్నులు, పరీక్ష ప్యాడులు పంపిణీ మిత్ర బృందం

ఇబ్రహీంపట్నం.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి28: జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం డబ్బా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు డబ్బా గ్రామ యువకులు కోటి శ్రీనివాస్,డబ్బా గ్రామ పిల్లల కోసం సేవా భావంతో ఉచితంగా పెన్నులు,పరీక్ష ప్యాడులు అందజేశారు. వీరి మిత్ర బృందం పొట్టి నవీన్ సమ్మెట నితీష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు తనుగుల రమేష్,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లింగంపెల్లి లక్ష్మి,ఉపాధ్యాయులు మండలోజు అశోక్,అల్లకట్టు సత్యనారాయణ,చిలుముల రాజేష్,ఆడెపు నరేష్,అల్లాడి హరి ప్రసాద్,బొల్లు శంకర్,వేముల నర్సయ్య,విద్యార్థి ని విద్యార్థులు పాల్గొన్నారు



## అన్నదాతలకు అండగా ఉంటాం

**-రైతుల పక్షాన పోరాటం చేస్తాం**

**-బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య**

వాయిస్ టుడే ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల జిల్లా: మల్కపేట కాల్వ పరివాహక రైతులు కాల్వ నీళ్ల కోసం చేసే పోరాటానికి మద్దతు ఉంటమాని అని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య అన్నారు. శుక్రవారం దేవుని గుట్ట తండా లో ఎండిపోయిన పంట కాలువ, పంట పొలాలను మాజీ జెడ్పిటిసి చీటీ లక్ష్మణ్ రావు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించి మాట్లాడారు. గత 15 రోజులుగా భూగర్భ జలాలు అడుగంటి బోరు బావుల్లో నీల్లు లేక అరిగోస పడుతున్నారని తెలిపారు. ఎండుతున్న వరిపోలాన్ని చూడలేక పశువులను మేతకు వదులుతున్న దుస్థితి నెలకొన్నదని అన్నారు. వెంటనే మిడ్ మేనేర్ నీటిని మల్కపేటకు పంపింగ్ చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇక్కడ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వరుస కృష్ణ, పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ అందే సుభాష్ , కొండ రమేష్ గౌడ్, నాయకులు నమిలికొండ శ్రీనివాస్, గూగులోత్ పెంటయ్య, అజ్మీర రాజు నాయక్, అజ్మీర తిరుపతి నాయక్, భూక్య ప్రభు, ధరావత్ కళ్యాణ్ తదితరులు ఉన్నారు.

## పెంజర్ల చిన్న మల్లయ్యను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

వాయిస్ టుడే ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల జిల్లా:: ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త పెంజర్ల చిన్న మల్లయ్య మొన్నటి రోజున వారి ఇంట్లో ప్రమాదవశత కాలుజారి కింద పడగా వారిని కలిసి పరామర్శించి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకున్న రాజన్న సిరిసిల్ల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట ఆగన్న, మరియు మాజీ జెడ్పిటిసి చీటీ లక్ష్మణరావు, మండల అధ్యక్షుడు మరియు సెస్ డైరెక్టర్ వరస కృష్ణ హరి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొండ రమేష్ గౌడ్, అందే సుభాష్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొండ ఆంజనేయులు గౌడ్, రాజు నాయక్, తిరుపతి నాయక్, భూక్య నాయక్, కళ్యాణ్ నాయక్, పెంటయ్య నాయక్, ప్రభు నాయక్, తదితరులు పాల్గొన్నారు.





## బాధితురాలికి పుస్తెలతాడు అందజేత

కామారెడ్డి వాయిస్ టుడే ఫిబ్రవరి 28 : ఈ నెల 24న చిన్నం వెంకటలక్ష్మి పని నిమిత్తం కామారెడ్డికి వెళ్లి కిరాణా దుకాణంలో వస్తువులు తీసుకుంటుండగా ఆమె పర్సులో ఉన్న పుస్తెలతాడు పడిపోయింది. ఇంటికి వెళ్లిన ఆమె విషయాన్ని గమనించి గురువారం పోలీస్ స్టేషన్కు వచ్చి సమాచారం ఇచ్చారు. వెంటనే అక్కడ ఉన్న సీసీటీవీ కెమెరాలను పరిశీలించారు. పుస్తెలతాడును వెతికి ఆమెకు అందజేశారు.



## ఏఆర్ కానిస్టేబుల్ వెంకటేష్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన జిల్లా ఎస్పీ డి. జానకి

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా ఫిబ్రవరి 28 : (పాలమూరు ) గత నెల 6వ తేదీన విధులు నిర్వర్తిస్తూ అకస్మాత్తుగా గుండె పోటుతో మరణించిన ఏఆర్ కానిస్టేబుల్ వెంకటేష్ (పి సి-3274) కుటుంబానికి అతని బ్యాచ్ మిత్రులు కలిసి ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా, జిల్లా ఎస్పీ డి. జానకి, చేతుల మీదుగా వెంకటేష్ కుటుంబానికి కె.వనిత కు రూ. 1,00,000/- రూపాయలు అందజేయడం జరిగింది. వెంకటేష్ కుటుంబానికి మద్దతుగా నిలిచిన బ్యాచ్ మిత్రుల మనసు పూర్తిగా సహాయాన్ని చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ డి. జానకి మాట్లాడుతూ ఆయన కుటుంబానికి అవసరమైన అన్ని విధాలుగా సహాయం అందించేందుకు పోలీస్ శాఖ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, ఏఆర్ డి.ఎస్.పి శ్రీనివాసులు, ఆర్ ఐ కృష్ణయ్య, వెంకటేష్ బ్యాచ్ మిత్రులు రఘు, నరేందర్, లక్మా రెడ్డి, ఏఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## టి కేఫ్ హొటల్లో ప్రారంభించిన మున్సిపల్ మాజీ చైర్పర్సన్

కామారెడ్డి వాయిస్ టుడే ఫిబ్రవరి 28 : కామారెడ్డి పట్టణంలోని న్యూ బస్టాండ్ అమృత గ్రాండ్ హెూటల్ పక్కన ది వింటేజ్ కేఫ్ టీ హెూటల్ ను ప్రారంభించిన మాజీ తాజా మున్సిపాల్ చేర్పర్సన్ గడ్డం ఇందు ప్రియా చంద్రశేఖర్ రెడ్డి, సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.



## మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలను సందర్శించిన అడిషనల్ కలెక్టర్ గరీమ అగర్వాల్

### విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారో లేదో ఆరా తీసిన అడిషనల్ కలెక్టర్

వాయిస్ టుడే ప్రతినిధి మార్చి 1 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాలలో విద్యార్థుల సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్ పాల్గొన్నారు విద్యార్థుల ప్రదర్శనలు ఆసక్తిగా తిలకించి వాటిని పరిశీలించి వారికి అభినందనలు తెలిపారు అంతేకాకుండా విద్యార్థుల వసతి గృహాన్ని సందర్శించి వారికి మెనూ ప్రకారం ఆహారం అందుతుందా లేదా అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నారు లేదా అనే విషయాలను విద్యార్థుల ద్వారా ఆరా తీశారు అంతేకాకుండా వంటగదిని సందర్శించి వంట సామాగ్రి భోజనశాల నాణ్యతలను పరిశీలించారు మరియు విద్యార్థులు విశ్రాంతి తీసుకునే గదులను పరిశీలించి అధికారులకు తగు సూచనలు సలహాలు అందజేసి విద్యార్థులను తమ పిల్లల్లాగా చూసుకోవాలని వసతి గృహ అధికారులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ పురపాలక సంఘం కమిషనర్ టీ మల్లికార్జున్ గౌడ్ మరియు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీ హామీ.. ఇద్దరు మావోయిస్టులు లొంగుబాటు



కామారెడ్డి వాయిస్ టుడే ఫిబ్రవరి 28 : కామారెడ్డి జిల్లా ఎస్పీ సింధుశర్మ ఎదుట ఇద్దరు మావోయిస్టు సభ్యులు లొంగిపోయారు. ఈ మేరకు శుక్రవారం తన కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో లొంగిపోయిన మావోయిస్టు సభ్యుల వివరాలను ఆమె వెల్లడించారు. పోరు వద్దు...ఊరు ముద్దు, ఆయుధాలను, అజ్ఞాతాన్ని వీడండి, జనజీవన స్రవంతిలో కలవండి, లొంగిపోతే పునరావాసం కల్పిస్తామని ఆమె అజ్ఞాతంలో ఉన్న వారికి హామీ ఇచ్చారు. పోలీస్ శాఖ ప్రజలకు చేస్తున్న వివిధ రకాల సహాయ సహకారాలు, లొంగిపోయిన మావోయిస్టుల పట్ల చూపిస్తున్న ఆదరణను తెలుసుకుని ఇకపై తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత జీవితం గడపాలని నిర్ణయించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చెర్ల గ్రామానికి చెందిన గుర్రాల విజయ్ కుమార్ అలియాస్ ఆకాష్, చత్తీస్ ఘడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా ఉసూర్ పోలీసు స్టేషన్ పరిధిలోని ఉట్లపల్లి గ్రామానికి చెందిన సారీ బాలకృష్ణ లు లొంగిపోయినట్లు తెలిపారు. గుర్రాల విజయ్ కుమార్ అలియాస్ ఆకాష్ 2022 సంవత్సరంలో హెడ్మా నాయకత్వంలో సీపీఐ మావోయిస్టు పీఎల్జీ ఏ ఫస్ట్ బెటాలియన్ లో పార్టీ మెంబర్ గా చేరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీకి కావలసిన వస్తువులను సరఫరా చేసేవాడని ఇలా రెండు సంవత్సరాలు సీపీఐ మావోయిస్టు పార్టీలో సప్లై టీ మెంబర్ గా పని చేశాడని 2024లో అతన్ని టెక్నికల్ టీం మెంబర్ గా తీసుకున్నట్లు తెలిపారు. ఆ తర్వాత నుండి అతను అజ్ఞాతంలోకి వెళ్లి బెటాలియన్లు టెక్నికల్ టీం మెంబర్ గా కొనసాగినట్లు పేర్కొన్నారు. ఇతను 2024 జూన్ లో పుసుగుప్ప సీఆర్పీఎఫ్ క్యాంపు పై దాడి చేసి ఆయుధాలు ఎత్తుకెళ్లాలని ఎత్తించినట్లు తెలిపారు. 2024 జూలై లో జమ్మి గూడా లో పోలీసులకు మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు చనిపోయినట్లు తెలిపారు. సెప్టెంబర్ 2024 లో

గుండ్రాజు గూడెం లో పోలీసులకు మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో అందరూ తప్పించుకున్నారన్నారు. 2024 డిసెంబర్ లో పాలగూడ లో పోలీసులకు మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ముగ్గురు చనిపోయినట్లు తెలిపారు. మావోయిస్టులు 2025 జనవరిలో తమ్మేల్ బట్టి లో పోలీసులకు మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఎన్ని మంది మావోయిస్టులు చనిపోయినట్లు తెలిపారు. జనవరి 2025 తుమారెల్ లో మావోయిస్టులకు పోలీసులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఒక మావోయిస్టు చనిపోయినట్లు చెప్పారు. 2025 జనవరిలో మల్లంపేట లో పోలీసులకు మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో అందరూ తప్పించుకున్నారన్నారు. 2025 ఫిబ్రవరిలో పెద్ద ఉట్లపల్లి లో పోలీసులకు మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదుర్కొన్న అందరు తప్పించుకున్నారన్నారు. వీటన్నింటిలో కూడా విజయ్ కుమార్ అలియాస్ ఆకాష్ పాల్గొన్నట్లు తెలిపారు. మరో మావోయిస్టు అయినా సోడి బాలకృష్ణ 2018లో చర్ల ఏరియా కమిటీ మలేషియా మెంబర్ ? అరుణ్ డీవీసీ ఆధ్వర్యంలో చేరినట్లు తెలిపారు. 2019లో చర్ల ఏరియా కమిటీ పార్టీ మెంబర్గా శారద ఏసీఎస్ ఆధ్వర్యంలో పని చేసినట్లు తెలిపారు. 2022-23లో మనుగు ఏరియా కమిటీ ఏసీఎస్ మంగుతు గార్డుగా పని చేసినట్లు చెప్పారు. ఇప్పటివరకు కూడా చర్ల కమిటీ ఏసి మెంబర్ గా పని చేస్తున్నట్లు తెలిపారు.

2019 ఫిబ్రవరిలో కొండపల్లి లో పోలీసులకు మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో అందరూ తప్పించుకున్నారన్నారు. 2020 లో రెంగావ్ లో పోలీసులకు మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో 9 మంది మావోయిస్టులు చనిపోయినట్లు తెలిపారు. 2021 లో కర్రి గుట్ట లో పోలీసులకు మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో పది మంది మావోయిస్టులు చనిపోయినట్లు తెలిపారు. 2022 కొండపల్లి పోలీసులకు మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో అందరూ తప్పించుకున్నట్లు తెలిపారు. 2022లో పుంజారి కాంకెలో పోలీసులకు మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు చనిపోయినట్లు తెలిపారు. 2023లో పాలగూడ లో పోలీసులకు మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు చనిపోయినట్లు తెలిపారు. 2023లో కర్రి గుట్ట లో పోలీసులకు మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ఒక మావోయిస్టు చనిపోయినట్లు పేర్కొన్నారు. 20245 ధర్మారం సిఆర్పిఎఫ్ క్యాప్ పై దాడి చేసి ఆయుధాలు ఎత్తుకెళ్లాలని ప్రయత్నించగా ఇందులో ముగ్గురు మావోయిస్టులు చనిపోయినట్లు తెలిపారు. ఈ కేసుల్లో సోడి బాలకృష్ణ ప్రత్యక్షంగా పాల్గొన్నట్లు వివరించారు. నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ సిద్ధాంతాల పట్ల ఆకర్షితులై పార్టీలో చేరిన ఈ ఇద్దరు ఆ పార్టీలో జరుగుతున్న అర్థం లేని హింస, సిద్ధాంత లేమీ తదితర సంఘటనలు చూసి పార్టీపై ఉన్న భ్రమలు తొలగిపోయి వాస్తవాన్ని గ్రహించారన్నారు. సిపిఐ మావోయిస్టు పార్టీ ప్రజలకు దూరమై పతనం అంచున ఉన్నదన్నారు. ఛత్తీస్ గఢ్ లో జరుగుతున్న సంఘటనలను బట్టి అర్థం చేసుకోవచ్చున్నారు. చాలామంది మావోయిస్టులు, మిలీషియా సభ్యులు, సానుభూతిపరులు వదిలేసి వేరే ప్రాంతానికి వెళ్ళిపోతున్నారన్నారు.

### అజ్ఞాతంలో ఐదుగురు మావోయిస్టులు...

కామారెడ్డి జిల్లా నుంచి ఐదుగురు మావోయిస్టులు అజ్ఞాతంలో ఉన్నట్లు జిల్లా ఎస్పీ సింధు శర్మ తెలిపారు. ఇస్రోజివాడి గ్రామానికి చెందిన లోకేటి చంద్రరావు అలియాస్ పడకాల స్వామి అలియాస్ ప్రభాకర్, మాచారెడ్డి మండలం ఆరేపల్లి గ్రామానికి చెందిన ఎర్ర గొల్ల రవి అలియాస్ దినేష్, ఇస్రోజివాడి గ్రామానికి చెందిన లోకేటి రమేష్, లోకేటి లావణ్య అలియాస్ శాంతి, అడ్లూరు ఎల్లారెడ్డి కి చెందిన లింగయ్య గారి వెంకట్ రెడ్డి లు అజ్ఞాతంలో ఉన్నట్లు తెలిపారు. వీరు కూడా జనజీవ స్రవంతి లోకి రావాలని ఆమె కోరారు. వీరు జనజీవన స్రవంతి లోకి వస్తే ప్రభుత్వ ప్రతిఫలాలు, పునరావాసం, జీవనోపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారు. మీడియా సమావేశంలో అడిషనల్ ఎస్పీ నర్సింహారెడ్డి కూడా పాల్గొన్నారు.

## ఎల్లమ్మ చెరువు సుందరీకరణ పనులపై అధికారులతో చర్చించిన జిల్లా అడిషనల్ కలెక్టర్ గరీమ అగర్వాల్

### పనులపై తగు సలహాలు సూచనలు అధికారులకు అందజేసిన అడిషనల్ కలెక్టర్



వాయిస్ టుడే ప్రతినిధి మార్చి 1 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ చెరువు సుందరీ కరణ పనులను సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ గరీమ అగర్వాల్ పరిశీలన చేశారు అధికారులతో పనులపై చర్చించారు కాంట్రాక్టర్కు తగు సలహాలు సూచనలు అందజేశారు ఎల్లమ్మ చెరువు సుందరీకరణ పనులు ఎలా జరుగుతున్నాయని తెలుసుకొని మ్యాప్ ను పరిశీలించి వారికి పనులలో ఎలాంటి జాప్యం లేకుండా పనులు నిర్వహించాలని సూచనలు తెలియజేశారు అంతేకాకుండా హుస్నాబాద్ పట్టణంలోని పలుకుడల్లా సుందరీకరణపై ఆరా తీయడం జరిగింది నాగారం రోడ్ లోని సుందరీకరణ పనులు ఎలా జరుగుతున్నాయని అడగడం జరిగింది అంతేకాకుండా గాంధీ పని పూర్తయిందా లేదా అని తెలుసుకోవడం జరిగింది వివిధ రకాల అభివృద్ధి పనులపై నివేదికలు అడగడం జరిగింది అంతేకాకుండా పని త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎల్లమ్మ చెరువు సుందరీకరణ అధికారులు మరియు హుస్నాబాద్ ఎమ్మార్వో పురపాలక సంఘ కమిషనర్ టి మల్లికార్జున్ గౌడ్ అధికారులు పాల్గొనడం జరిగింది.

## విద్యా నిధికి 3 లక్షలు విరాళాలు అందించిన జిల్లా పోలీసు యంత్రాంగం



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా ఫిబ్రవరి 28 : పాలమూరు టౌన్ పోలీసులు బాసటగా నిలిచారు. శుక్రవారం జిల్లా ఎస్పీ శ్రీమతి డి జానకి ,సీనియర్ పోలీసు అధికారులతో కలిసి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి , సమక్షంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కి 3 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంకల్పం మంచిదైతే ఒక చిన్న ఆలోచన కూడా మంచి ఫలితాలు ఇస్తుంది అని అన్నారు . ఈ సంవత్సరం జనవరిలో మహబూబ్ నగర్ విద్యా నిధి ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, మంచి ప్రయత్నం చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పుడు ప్రశంసలు వస్తున్నాయన్నారు. అంతే కాదు, ప్రజలు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వ్యాపారవేత్తలు తమ వంతుగా విద్యా నిధి కి అండగా నిలుస్తూ, విరాళాలు అందజేస్తున్నారని, వారందరికీ ధన్యవాదాలు తెలిపారు రానున్న 4 సంవత్సరాల్లో 10 కోట్ల రూపాయలు విద్యా నిధి కోసం నిధులను సేకరించాలని లక్ష్యం పెట్టుకున్నట్లు ఆయన చెప్పారు. ఈ విద్యా నిధికి వచ్చే ప్రతి పైసా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల కోసం ఖర్చు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆల్ రౌండ్ డెవలప్మెంట్ చేస్తామని ఆయన స్పష్టం చేశారు. మహబూబ్ నగర్ పట్టణం లో ఉన్న వ్యాపారవేత్తలు, వర్తకులు,విద్యావంతులు విద్యా నిధి ని బలోపేతం చేయడానికి మీరంతా కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి జానకి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, డిఎస్పీ వెంకటేశ్వర్లు, సిఐలు గాంధీ నాయక్, ఇజాజుద్దీన్ , అప్పయ్య పాల్గొన్నారు.



## మార్చి 1న మాదిగ అమరుల సంస్మరణ సభ

వాయిస్ టుడే ప్రతినిధి మార్చి 1 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అమలుకై తమ అమూల్యమైన ప్రాణాలను ధారపోసిన మాదిగ అమరవీరుల సంస్మరణ సభను మార్చి 1న హుస్నాబాద్ లో నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొలుగూరి అశోక్ మాదిగ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం రోజున విలేకరుల సమావేశం నిర్వహించారు. ఇందులో ఆయన మాట్లాడుతూ ఎస్సీలలో వర్గీకరణ లేని కారణంగా ఎన్నో ఏళ్లుగా అనేక ఆటుపోట్లను ఎదుర్కొంటున్న మాదిగల జీవితాలలో వెలుగులు నింపడం కోసం సురేందర్ మాదిగ, భారతి మాదిగ తదితరులు తమ ప్రాణాలను పణంగా పెట్టారని అన్నారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ, నవతరానికి వారి బాధ్యతను గుర్తు చేయవలసిన అవసరం ఉందని తెలిపారు. అందుకే హుస్నాబాద్ లో సంస్మరణ సభ నిర్వహిస్తున్నామని అన్నారు. కావున హుస్నాబాద్ పట్టణంతోపాటు, మండలంలోని పలు గ్రామాల మాదిగలు, వారి ఉపకులాలు అంబేద్కర్ చౌరస్తాలో హాజరుకావాలని అశోక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు లింగాల సాయన్న, కండే సుధాకర్, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ మాట్ల వెంకటస్వామి మాదిగ, ముక్కెర సంపత్ కుమార్, గడ్డం కుమారస్వామి పాల్గొన్నారు.

## రైతు సేవాసమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు దుస్తుల పంపిణీ

### సమాజ శ్రేయస్సుకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా మురళీధర్ రావు

వాయిస్ టుడే ప్రతినిధి మార్చి 1 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం గాంధీనగర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో రైతు సేవా సమితి చైర్మన్ మురళీధర్ రావు ఆధ్వర్యంలో విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో రైతులకు విద్యార్థులకు ప్రజలకు ఏ విధమైన సహాయ సహకారాలకై ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా తెలియజేశారు అంతేకాకుండా సమాజ హితమే తన హితమని అనేక సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపీపీ మాదారపు రామ్ గోపాలరావు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణాదేవి ఉపాధ్యాయులు రాములు డి అనురాధ సునీత విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# వరి పొలాలు ఎండిపోకుండా మంత్రి పొంగిలేటి బాధ్యత తీసుకోవాలి: మాదినేని రమేష్

పాలేరు,ఫిబ్రవరి 28 (వాయిస్ టుడే).... పాలేరును మంచినీటి రిజర్వాయర్ గా మార్చేటప్పుడు పాలేరు చెరువు కింద ఉన్న రైతులకు పూర్తిగా సాగు నీరు అందించిన తర్వాతనే క్రింది ప్రాంతాలకు నీరు విడుదల చేస్తామని ఆనాటి పాలకులు, అధికారులు హామీలు ఇవ్వడం, ఈ ప్రాంత రైతులు మానవతా దృక్పథంతో అంగీకరించడం జరిగిందని తెలంగాణ రైతు సంఘం అధ్యక్షులు మాదినేని రమేష్ అన్నారు. నియోజకవర్గంలోని పాలేరు రిజర్వాయర్ పాత కాలువను శుక్రవారం తెలంగాణ రైతు సంఘం నాయకులు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో 1747 హెక్టార్ల విస్తరణ కలిగినటువంటి ఈ రిజర్వాయర్ 2.5 టిఎంసిల నీటి నిలువలతో పాలేరు నుండి 75 నుండి 100 కి.మీ ప్రాంతం వరకు త్రాగు నీటిని సాగునీటిని అందించే జల కేంద్రంగా ఉండటం ఈ ప్రాంత ప్రజలకు గౌరవాన్ని నింపుతున్నట్టుగా ఉందని, దురదృష్టవశాత్తు పాలకుల అధికారుల నిర్లక్ష్యంతో గతంలో చేసుకున్న ఒప్పందాన్ని పక్కకు నెట్టి రిజర్వాయర్కు దిగున కిలోమీటర్ల లోపే గత సంవత్సరం 4 వేల ఎకరాల వరి పొలాలు, చెరుకు ఎండిపోవడం దురదృష్టకరం ఇది రిజర్వాయర్ నింపడంలో పద్ధతి ప్రకారం నీరు విడుదల చేయడంలో అధికారుల నిర్లక్ష్యం పాలకుల అశ్రద్ధ రైతులను కోట్ల రూపాయల నష్టపోయారని విమర్శించారు. గత సంవత్సరం రైతులు పంటలు వేసుకోవటానికి అంగీకరించినటువంటి ప్రభుత్వాలు అటు తర్వాత పంటను ఎండిపోతున్న పట్టించుకోకపోవడం దురదృష్టకరం అలాగే టిఆర్ఎస్ గవర్నమెంట్ తీసుకొచ్చిన మిషన్ భగీరథ పథకం కింద ఖమ్మం వరంగల్ సూర్యాపేటకు త్రాగునీటి అవసరాలకు కూడా వినియోగించుకోవడం ఒక మేరకు సంతోషకరమైనప్పటికీ రిజర్వాయర్ తల భాగంలో ఉన్న కొన్ని వేల మంది రైతుల పంటలు ఎండిపోవడం బాధాకరమని పేర్కొన్నారు.ముందు జాగ్రత్త గా నీటి నిలువలు చేయాలని చెప్పేసి అనేక సందర్భాలలో రైతు సంఘాలు కోరినప్పటికి సామర్థ్యం మించి నీటి వినియోగాన్ని చేసుకుంటూ స్థానిక రైతులని పంటలు పండించుకోకుండా ఇబ్బందులను పెడుతున్నటువంటి పరిస్థితి సరైనది కాదని హితవుపలికారు. అనేక సందర్భాల్లో తెలంగాణ రైతు సంఘం స్థానిక ప్రజా ఉద్యమాలు జరిపిందని, చాలా సందర్భాల్లో లాఠీ చార్జీలు అరెస్టు చేయడం జరిగిందని రైతుల ఆగ్రహానికి గురై గేట్లు తెరవడానికి వెళ్ళినప్పుడు పోలీసుల ద్వారా బయటికి నెట్టివేసి గేట్లకు వెల్డింగులు వేసి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఎవరైనా రైతులు గేట్లు తెరిస్తే జైలుకి పంపిస్తామని అరెస్టు చేస్తామని బెదిరించడం జరిగిందని దుయ్యబట్టారు. సుమారు 4000 ఎకరాలలో ఎకరానికి 20 నుంచి 25 వేల పెట్టుబడి పెట్టి కూడా రైతులు పంట నష్టపోవటం ఆనాటి నుంచి ఈనాటి వరకు పాలకులు మాటలు నమ్మి ఈ ప్రాంత రైతులు మోసపోయారని దీన్ని బట్టి అర్థమవుతుందని వాపోయారు. కాబట్టి ఇకనుంచి ఈ ప్రాంత పాలేరు ఎమ్మెల్యేగా,రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ వహించి ఈ ప్రాంత రైతుల హక్కులను కాపాడి పంటలు నష్టపోకుండా రైతాంగాన్ని కాపాడాల్సిందిగా తెలంగాణ రైతు సంఘం డిమాండ్ చేసింది.మంత్రి పొంగులేటి చొరవచేసి రిజర్వాయర్ చిన్న కాలువకు ఉన్న వారబంధిని వెంటనే రద్దుచేసి నీటిని వరి పంటకు సమృద్ధిగా అందే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు తోటకూరి రాజు, బిక్కసాని గంగాధర్, జిల్లా నాయకులు మల్లెల సన్మత్ రావు, ఎడవెల్లి రమణారెడ్డి, కుటుంబరావు, మండల నాయకులు పందిరి వీరారెడ్డి రంగయ్య తదితరులు పాల్గొన్నారు.



## అనుమాన స్పదంగా వ్యక్తి మృతి



దంతాలపల్లి ఫిబ్రవరి28(వాయిస్ టుడే):-దంతాలపల్లి మండలం బొడ్లాడ గ్రామానికి చెందిన మేకల మల్లయ్య( 50) అనుమాన స్పదంగా ఉరి వేసుకుని మరణించినట్లు శుక్రవారం ఎస్సై పి.రాజు తెలిపారు.మృతుడిభార్య పద్మా ఇచ్చిన వివరాల ప్రకారం గురువారం రాత్రి సాధకం కుక్కల విషయంలో గొడవ పది ఇంటి ముందు వారు మృతుడికి కొట్టడంతో మనస్థాపం కు గురైన మృతుడు అదే రాత్రి తన ఇంటికి సమీపంలో గల చర్చి ముందల చెట్టుకు ఉరివేసుకొని చనిపోయినాడు అని మృతుని భార్య దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడమైనది చెప్పారు.

## యూరియా కొరతపై రైతులు ఆందోళన చెందొద్దు: విజయనిర్మల

దంతాలపల్లిఫిబ్రవరి28(వాయిస్ టుడే):-దంతాలపల్లి మండలకేంద్రంలో శుక్రవారంనాడు జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల పలు ఫర్టిలైజర్ షాపులలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కృత్రిమ యూరియా కొరత సృష్టించకూడదని సూచించడం జరిగింది. అదేవిధంగా సొసైటీ,ఆగ్రోస్ మరియు ఎఫ్ పి ఓ కేంద్రాలలో ప్రతిరోజు యూరియా అందుబాటులో ఉంటుందని రైతులెవరు యూరియా కొరత ఏర్పడిందని ఆందోళన చెందవద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వాహిని మరియు ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు.





## కివి పాఠశాలలో సైన్స్ అండ్ కల్చరల్ ఎగ్జిబిషన్ 2025

వరంగల్ ( వాయిస్ టుడే ) ఫిబ్రవరి 28 : వరంగల్ అండర్ రైల్వే గేట్ 33,వ డివిజన్ లోని కరీమాబాద్ కివి పాఠశాలలో శుక్రవారం నాడు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల లో విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ అండ్ కల్చర్ ఎగ్జిబిషన్ 200 ఎగ్జిబిట్ల ను ప్రదర్శించడం జరిగింది. విద్యార్థులు ప్రదర్శించిన ఎగ్జిబిట్లు ఆలోచింపజేసే విధంగా ఎంతో సృజనాత్మకతతో ఉన్నాయని స్మార్ట్ బోర్,మల్టీ పర్పస్ అగ్రికల్చరల్ టూల్,వెజిటబుల్ వేస్ట్ మేనేజ్మెంట్,సముద్ర నీటి శుద్ధి విధానం, కల్లు గీత కార్మికుల కోసం పాంట్రపెర్, స్మార్ట్ సెలైన్ స్టాండ్,స్మార్ట్ సింక్,స్మార్ట్ బస్,పండుగల విశిష్టత తెలిపేలా మన పండుగలు సంప్రదాయాల ఉన్నాయని పాఠశాల ప్రిన్సిపల్ దాసి సతీష్ మూర్తి అన్నారు. పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను మరియు సృజనాత్మకతను వెలికి తీసేలా ఇలాంటి సైన్స్ ఫెయిర్లు ఉపయోగపడతాయని అయన తెలియజేశారు. పిల్లలకు సైన్స్ పట్ల మరియు వారి రోజువారి జీవితంలో సైన్స్ ఉపయోగపడేలా సైన్స్ ఉపయోగించుకోవడం ఎలా అనేది కూడా అర్థమవుతుంది అని అన్నారు .ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు జాతీయ సైన్స్ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ వైస్ ప్రిన్సిపాల్ అన్నదేవర ప్రవీణ్ కుమార్, అధ్యాపక బృందం దివ్య మంజుల, స్వాతి,రవితేజ , శాంతకుమారి, శ్రీవాణి,సరిత,విద్యార్థులు,తల్లిదండ్రులు,స్థానికులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం టైలరింగ్ వ్యవస్థను ప్రోత్సహించాలి

## రెడీమేడ్ వ్యవస్థను రద్దుచేసి కులవృత్తులను ప్రోత్సహించాలి




కోదాడ ,ఫిబ్రవరి28 (వాయిస్ టుడే ప్రతినిధి): కొన్ని సంవత్సరాలుగా టైలరింగ్ వృత్తిని నమ్ముకుని జీవిస్తున్న టైలరింగ్ కార్మికులని ప్రభుత్వం ఆదుకోవాలని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ షేక్ బషీర్ సిఐటియు జిల్లా కోశాధికారి కోటగిరి వెంకట్ నారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక కోదాడ పట్టణంలో ది కోదాడ మాస్టర్స్ అసోసియేషన్, మరియు టైలరింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) కలిసి టైలర్స్ డే ని ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1846లో అమెరికాలో 'ఏలియాస్ హొవే " 150 సంవత్సరాల క్రితం కుట్టు మిషన్ కనుగొన్నాడు నాటినుండి నేటి వరకు కుట్టు మిషన్ పై ఆధారపడ్డ లక్షలాదిమంది టైలరింగ్ కార్మికులు నేడు పనులు లేక పొట్టకూటి కోసం గ్రామాలు వదిలి పట్టణాలకు వలస వెళుతున్నారు. దేశంలో రెడీమేడ్ వ్యవస్థ వచ్చిన తర్వాత కార్మికులకు చేతినిండా పని లేక తింటానికి తిండి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ కుటుంబాలు కలవలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకునే పరిస్థితి లేదు. పట్టణాలలో జి వి మాల్స్. షాపింగ్ మాల్స్, ఆన్లైన్, వచ్చిన తర్వాత ప్రజలు టైలర్స్ దగ్గర బట్టలు కుట్టించుకునే పరిస్థితి లేదని వారితోపాటు మహిళలు పురుషులు రెడీమేడ్ వ్యవస్థకు అలవాటు పడిన తర్వాత ఆ వ్యవస్థ కునారిల్లిపోయిందని వారన్నారు. ఈ పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వం టైలరింగ్ కార్మికులకు ఇళ్ల స్థలాలు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని కులవృత్తులను ప్రోత్సహించి చేతినిండా పని కల్పించాలని రెడీమేడ్ వ్యవస్థను పెంచి పోషిస్తున్న పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేకంగా కార్మికులు పోరాటాలకు రావాలని వారు పిలుపునిచ్చారు యొక్క సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ షేక్ బషీర్ సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు మాజీ కౌన్సిలర్స్ షేక్ నయీమ్, డాక్టర్ బ్రహ్మం, ఓనర్స్ అసోసియేషన్ కార్యదర్శి నాగ చారి షేక్ చాంద్ పాషా సూర్య ప్రకాష్ యూనియన్ అధ్యక్షులు షేక్ జానీ షేక్ కాజా షేక్ పాషా సుందర్ బాబు మధు పాల్గొన్నారు.



## ఆకట్టుకున్న విజ్ఞాన ప్రదర్శనలు

భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం పట్టణంలోని రామవరం ఎస్ఆర్ ప్రైమ్ స్కూల్ నందు శుక్రవారం విజ్ఞాన ప్రదర్శనలు నిర్వహించారు. బాల, బాలికలు సైన్స్ ఆవిష్కరణలు, ప్రయోగాలను ప్రదర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన విజ్ఞాన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ వేణుగోపాల్, సతీష్, శ్రీలత పాల్గొన్నారు.



## మార్చి 2 న సిపిఎస్ ఉద్యోగుల యుద్ధభేరిని విజయవంతం చేయాలి

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా ఫిబ్రవరి 28 : (జడ్చర్ల )నవాబు పేట్బీ మార్చ్ 2 న సిపిఎస్ ఉద్యోగుల యుద్ధభేరిని జయప్రదం చేయాలని నవాబుపేట్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో డాక్టర్ శ్రావణ్ కుమార్ గోడ పత్రికను విడుదల చేశారు.ఈ సందర్భంగా సిపిఎస్ ఉద్యోగుల సంఘ మండల అధ్యక్షులు పాశం గోపాల్ మాట్లాడుతూ 2004 తర్వాత అపాయింట్ అయినటువంటి ఉద్యోగస్తులు అందరికీ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. నో సిపిఎస్ నో యుపిఎస్ ఓన్లీ ఓ పి ఎస్ అన్న నినాదంతో ఈ నెల 2 హైదరాబాద్లో తలపెట్టబోయే యుద్ధభేరికి ఉద్యోగస్తులు అందరూ వచ్చి జయప్రదం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా తెలంగాణ పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కనిశెట్టి శరభ లింగం, శ్రీనివాసులు హెచ్ ఎస్ మాధవి , శారద,సంతోష,దేవమ్మ, కేజియా ,రామేశ్వరి ,ఇందిర భాగ్యలక్ష్మి రమాదేవి, కవిత, సువార్త, అలివేలు అసిఫా, బాలేశ్వరి, వసుంధర ,రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.



## కూసుమంచిలో జరిగే మహాసభలను జయప్రదం చేయాలి: పదిర శ్రీను

పాలేరు,ఫిబ్రవరి 28 (వాయిస్ టుడే )బీ మార్చి 1 వ తేది (శనివారం) నియోజకవర్గంలోని కూసుమంచి మండల కేంద్రం యోగానందం ఫంక్షన్ హాలులో జరిగే బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సీఐటియూ)కూసుమంచి మండల మహాసభలను జయప్రదం చేయాలని మండల అధ్యక్షులు పదిర శ్రీను తెలిపారు.నియోజకవర్గంలోని కూసుమంచిలో భవన నిర్మాణ కార్మికుల అడ్డా కేంద్రం వద్ద శుక్రవారం జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఈ మహాసభలో యూనియన్ రాష్ట్ర,జిల్లా నాయకులు పాల్గొని ప్రసంగిస్తారని, అదే విదంగా నూతనమండల కమిటీ ఎంపిక జరుగుతుందని తెలిపారు.ప్రతీ సభ్యులు ఉదయం 10 గంటల వరకు హాజరుకావాలని పిలుపునిచ్చారు. అనంతరం మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండలం ఉపాధ్యక్షులు మంద శ్రీనివాస్,నాయకులు శానం వెంకన్న, మంద రవి, రామూర్తి, గోపే విజయపాల్,పిట్టల సైదులు, రావుల బాబు, మహేందర్, మహిళ కూలీలు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయించాలని కాంగ్రెస్ నాయకులకు వినతి

వాయిస్ టుడే ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల జిల్లా, ఫిబ్రవరి 28: ఎల్లారెడ్డిపేట మండలంలో అనునిత్యం ప్రజా సమస్యలపై అక్షరాలతో ప్రతిబింబిస్తూ సమస్యలను ప్రభుత్వానికి తెలియజేస్తూ సమస్యలను పరిష్కరించేలా కృషి చేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయించాలని ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులతో కలిసి వినతి పత్రాన్ని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డిలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జర్నలిస్టులకు ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో నివాస స్థలాలను కచ్చితంగా అందించే కార్యక్రమాన్ని ఉన్నతాధికారులకు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు నివేదించి అతి తొందరలోనే సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గౌరీ శంకర్, ప్రధాన కార్యదర్శి శ్యామంతుల అనిల్, ఉపాధ్యక్షులు ఒగ్గు బాలరాజు యాదవ్, గౌరవ సలహాదారులు బండారి బాల్ రెడ్డి, సంయుక్త కార్యదర్శులు కులేరు కిషోర్, కట్టెల బాబు, శ్రీరామోజీ శేఖర్, సయ్యద్ షరీఫ్, శ్రీరామోజి ప్రవీణ్, బెస్త నరేష్, ఉరిమడ్ల నరేష్ రెడ్డి, రవికాంత్, సురేష్ యాదవ్, కందుకూరి రవి, గోస్కుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.



వాయిస్ టుడే

హైదరాబాద్
శనివారం, 1 మార్చి 2025



## పల్లె దవాఖానాల్లో ప్రజల చెంతకే వైద్యం

వాయిస్ టుడే తొర్రూరు ఫిబ్రవరి 28 : పల్లె దవాఖానాల్లో ప్రజల చెంతకే వైద్యం అందుబాటులోకి వచ్చిందని వెలికట్ట పల్లె దవాఖాన వైద్యురాలు డాక్టర్ ఫాతిమా ఫరా తెలిపారు. శుక్రవారం మండలంలోని వెలికట్ట పల్లె దవాఖానలో 12 రకాల వైద్య సేవలపై వైద్యురాలు ఫాతిమా స్థానికులకు అవగాహన కల్పించారు. స్థానికులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఔషధాలు, మందులు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... పల్లె దవాఖానాల్లో 12 రకాల వైద్య సేవలు ప్రజలకు అందుతున్నాయని తెలిపారు. ప్రతి ఉప కేంద్రాన్ని పల్లె దవాఖానాగా మార్చడం వల్ల ప్రభుత్వం వైద్య సేవలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చిందని తెలిపారు. గర్భిణీలు, పిల్లలకు బుధ, శనివారాల్లో ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారని, బిపి, షుగర్ ఇక్కడే పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తారన్నారు. నవజాత శిశువులకు, కౌమార వయసు పిల్లలకు,వృద్ధులకు ప్రత్యేక సేవలు అందుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వద్లకొండ వెంకట సాయిలు, ఆశా కార్యకర్తలు జ్యోతి,మాధవి, మైబా, స్థానికులు పాల్గొన్నారు.



## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

వాయిస్ టుడే తొర్రూరు ఫిబ్రవరి 28బీ డివిజన్ కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా భౌతిక శాస్త్రవేత్త సర్ సివి రామన్ కనుగొన్న రామన్ ఎఫెక్ట్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు.విద్యార్థులు ఉపాధ్యాయుల పర్యవేక్షణలో పలు సైన్స్ ప్రయోగాలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా హెచ్ఎం శారదా దేవి మాట్లాడుతూ...విద్యార్థులు సైన్స్ పై అవగాహన పెంచుకోవాలని, సైన్సు ద్వారానే సమాజ పురోగతి సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిహెచ్ హైమావతి, విమలాదేవి, రాయల్, రేణుక, దర్గా హుస్సేన్, రిజ్వానా, పల్లవి తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల బకాయిలు చెల్లించి సమస్యలు పరిష్కరించాలి

### డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందజేత

వాయిస్ టుడే తొర్రూర్ ఫిబ్రవరి 28: ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు తమ బకాయిలు చెల్లించి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ డిపో మేనేజర్ పద్మావతి కి పలు బకాయిల వివరాలతో వినతి పత్రం అందజేశారు. అనంతరం విశ్రాంత ఉద్యోగులు గట్టు ప్రభాకర్,జి.రాంచంద్రయ్య, సోమన్న లు మాట్లాడుతూ డిపో లో సుమారు 130 మందికి పైగా ఉన్నారని వీరికి 2017 నుండి పి ఆర్ సి, సవరించిన ఆర్ పి సి, ఈ. ఎల్, గ్రట్యూవిటి,టీ. ఎస్. సి ఎర్రియర్స్ తదితర బకాయిలు ఒక్కొక్కరికి వారి వారి పే స్కేల్ కు అనుగుణంగా సుమారు లక్ష రూపాయల నుండి రెండు లక్షల వరకు బకాయిలు ఉన్నాయని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటిని వెంటనే చెల్లింపులు జరిగేలా చూడాలని కోరారు.

అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పి వెంకన్న, కార్యదర్శిగా గూడెల్లి రామచంద్రయ్య, కోశాధికారిగా కె.వి స్వామి, ముఖ్య సలహాదారులుగా సిహెచ్ వెంకన్న, డివి స్వామి ఎన్నుకోబడ్డారు ఈ కార్యక్రమంలో

ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి నన్నపనేని రాజు, జి ఆర్ చంద్రయ్య, వెంకన్న, గట్టు ప్రభాకర్, దీకొండ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## పిండిప్రోలులో ఘనంగా సైన్స్ డే

### మాజీ జెడ్పీటీసీ, జిల్లా కాంగ్రెస్ నాయకులు బెల్లం శ్రీనివాస్

పాలేరు, ఫిబ్రవరి 28 (వాయిస్ టుడే ) సివి రామన్ ఎపెక్ట్ ను కనుగొని శాస్త్ర ప్రపంచాన్ని అబ్బుర పరిచిన రోజు సందర్భంగా శుక్రవారం నియోజకవర్గంలోని పిండిప్రోలు గ్రామంలో ఉన్న గౌతమి కాన్సెప్ట్ స్కూల్ లో సైన్స్ డే ను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాజీ జెడ్పీటీసీ,జిల్లా కాంగ్రెస్ నాయకులు బెల్లం శ్రీనివాస్ ప్రారంభించి,విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు.ఈ కార్య క్రమంలో స్కూల్ కరస్పాండెంట్ ఉడుగు ఉపేందర్. ప్రిన్సిపాల్ ఉడుగు అప్పారావు ఉపాధ్యాయులు నాగమణి,కవిత,మౌనిక విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా నిర్వహించిన టియుడబ్ల్యూజేఎఫ్ క్రీడల బహుమతి ప్రధానోత్సవం

### ఒక్కడిగా ఉండండి హక్కులు సాధించండి

### -టియుడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎంఏ మాజీద్



వరంగల్ ( వాయిస్ టుడే ) ఫిబ్రవరి 28 : నగరం ఎల్బీనగర్ అబునుస్ ఫంక్షన్ హాల్ లో ఉమ్మడి వరంగల్ జిల్లా ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టుల అధ్యక్షుడు మొహమ్మద్ సాజిద్ పాషా ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడల బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం అతిధుల చేతుల మీదుగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టి యు డబ్ల్యు జె ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు యం.ఏ మాజీద్, జనరల్ సెక్రెటరీ సయ్యద్ గౌస్ మైనుద్దీన్, ఉపాధ్యక్షులు సయ్యద్ అజ్మత్ అలీ షా, సహాయ కార్యదర్శులు లాయక్వుద్దీన్ వాజిద్ ఉల్లా హుసేని, ఆర్గనైజింగ్ సెక్రటరీ అంజాద్ అలీ. తదితరులు పాల్గొన్నారు.

అనంతరం ముఖ్య అతిథి మాజీద్ మాట్లాడుతూ జర్నలిస్టు వృత్తిలో ఒత్తిడి లకు లోనై శారీరకంగా మానసికంగా ఇబ్బందులు పడుతున్న ఇలాంటి సమయాల్లో క్రీడలు నిర్వహించిన ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీకి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉర్దూ జర్నలిస్టులందరిని ఒక తాటిపై తీసుకువచ్చి క్రీడలు నిర్వహించడం శుభసూచికమని,రాబోవు రోజుల్లో జర్నలిస్టులకు ఉపయోగపడే విధంగా మరిన్ని కార్యక్రమాలు చేయాలని అయన సూచించారు. అనంతరం పోటీలలో విజయం సాధించిన క్రికెట్ లో మొదటి స్థానంలో గెలిచిన మహమ్మద్ సాజిద్ పాషా టీంకు, రెండవ స్థానంలో మహమ్మద్ నయీమ్ పాషా టీంకు, మరియు చెస్, క్యారం బోర్డ్, షటిల్ ఇతర ఆటల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ సందర్భంగా సుమారు మూడు దశాబ్దాల నుండి ఉర్దూ జర్నలిస్టు వృత్తిలో పనిచేస్తున్న సీనియర్ జర్నలిస్టులు హుస్సేన్ పాషా, మహమ్మద్ గఫార్ , మగ్దుం భాయ్ , షఫీ, ఇస్మాయిల్ జాబి, ఖాదర్ పాషా , ఎడిటర్ సమద్ మరియు ఐజె యు రాష్ట్ర కార్యవర్గ సభ్యులను యూనియన్ నాయకులు శాలువా మెమొంటోలతో ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో TUWJF జిల్లా కార్యదర్శి ఎం ఏ నయీం, కోశాధికారి అమీర్, సలహాదారులు ఇస్మాయిల్ జాబి, ఉపాధ్యక్షులు అలిమ్ డేనిష్, ఎండి అక్రమ్, ఉప కార్యదర్శి ఫెరోజ్ ఖాన్, మశుక్, రియాజుద్దీన్, ఆర్గనైజన్ సెక్రెటరీ యాహియ జబ్రి, కార్యవర్గ సభ్యులు బాబార్, షాకీర్, మొమిన్, ఐజేయు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాడి పెల్లి మధు, కార్యవర్గ సభ్యులు కంకణాల సంతోష్, వేణుమాధవ్, ఐజేయూ హనుమకొండ కార్యదర్శి తోట సుధాకర్, ఉపాధ్యక్షుడు నయీమ్ పాషా, వరంగల్ కార్యదర్శి మట్ట దుర్గాప్రసాద్, కార్పొరేటర్లు బసవరాజ్ కుమార్, పురా?న్ ,పుర ప్రముఖులు అయుబ్ సుమారు 200 మంది జర్నలిస్టులు పాల్గొన్నారు.

## మామునూరు ఎయిర్పోర్టు అభివృద్ధికి కేంద్రం గ్రీన్ సిగ్నల్

### హర్షం వ్యక్తం చేసిన మంత్రి కొండా సురేఖ



వరంగల్ ( వాయిస్ టుడే ) ఫిబ్రవరి 28 : వరంగల్ జిల్లా మామునూరు విమానాశ్రయం అభివృద్ధికి కేంద్రం ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు మామూనూరు ఎయిర్ పోర్ట్ ఆపరేషన్స్ కు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ఉత్తర్వులు ఇచ్చారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి 150 కి.మీ పరిధిలో మరో విమానాశ్రయం ఉండకూడదని గతంలో జీఎంఆర్ సంస్థతో ఒప్పందం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు.. జీఎంఆర్ ప్రత్యేకంగా చర్చలు జరిపారు. దీంతో మామునూరుకు జీఎంఆర్ అంగీకారం తెలిపింది. జీఎంఆర్ అంగీకారం తెలపడంతో విమానాశ్రయం పనులు చేపట్టేందుకు పౌరవిమానయాన శాఖ శుక్రవారం నాడు ఉత్తర్వులు జారీ చేసింది. త్వరితగతిన నిర్మాణ పనులు చేపట్టాలని ఎయిర్ పోర్ట్ అథారిటీని రామ్మోహన్ నాయుడు ఆదేశించారు. ఎయిర్పోర్టు విస్తరణకు అవసరమైన 256 ఎకరాల భూ సేకరణకు రూ.205 కోట్లు విడుదల చేస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం గతంలోనే జీవో విడుదల చేసింది. ఎయిర్పోర్టు నిర్మాణానికి సంబంధించి డిజైన్లతో కూడిన డీపీఆర్ ను సిద్ధం చేయాలని ఎయిర్పోర్టు అథారిటీకి రోడ్లు, భవనాల శాఖ లేఖ రాసింది. మామునూరు ఎయిర్పోర్టు నిర్మాణానికి అడ్డంకిగా ఉన్న 150 కి. మీ. ఒప్పందాన్ని జీఎంఆర్ సంస్థ విరమించుకుంది. ఇప్పటికే ఎయిర్పోర్టు పరిధిలో 696 ఎకరాల భూమి ఉంది. ఆ భూమికి అదనంగా మరో 253 ఎకరాల భూమిలో కొంత రన్ వే విస్తరణ, టెర్మినల్ బిల్డింగ్, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ), నేవిగేషన్ ఇన్స్ట్రుమెంట్ ఇన్స్టలేషన్ నిర్మాణాలు చేపట్టనున్నట్లు రోడ్లు, భవనాల శాఖ వెల్లడించింది.

నిజాం కాలంలో మామునూరు నుంచి వాయుదూత్ విమానాలు నడిచేవి. భారత్, చైనా యుద్ధ సమయంలో అవి కీలక సేవలందించాయి. దాదాపు 32 ఏళ్ల కిందట మూతపడిన మామునూరు విమానాశ్రయానికి మళ్లీ 'రెక్కలు' రానున్నాయి. అప్పుడప్పుడు శిక్షణ ఎయిర్ క్రాఫ్టు నడుస్తున్న ఈ విమానాశ్రయం నుంచి మళ్లీ విమానం ఎగరనుంది. మామునూరు ఎయిర్పోర్టు కల సాకారం అయింది. రాష్ట్ర ప్రభుత్వం చొరవతో మామునూరు ఎయిర్పోర్టు కల సాకారమైందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతి రావడంతో ఎయిర్పోర్టు పనులు వేగవంతమవుతాయన్నారు. మామునూరు ఎయిర్పోర్టుకు కేంద్రం అనుమతి తెలపడం పట్ల మంత్రి కొండా సురేఖ హర్షం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు కేంద్ర పెద్దలకు ఆమె ధన్యవాదాలు తెలిపారు.




## మామునూరు ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్

### హర్షం వ్యక్తం చేసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

### సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులకు, ఎమ్మెల్యేలకు, కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు

ఉమ్మడి వరంగల్, వాయిస్ టుడే: వరంగల్ ప్రజల ఎన్నో ఏళ్ల కల నెరవేరునుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు. వరంగల్ మామునూరు ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం పట్ల ఎంపీ డా.కడియం కావ్య హర్షం వ్యక్తం చేశారు. మామునూరు ఎయిర్‌పోర్ట్ నిర్మాణం కొరకు గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలసి కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖకు లేఖలు అందజేసి విజ్ఞప్తి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. మామునూరు ఎయిర్‌పోర్ట్ నిర్మాణం కొరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారని వెల్లడించారు. గత పదేండ్లుగా పెండింగ్‌లో ఉన్న ఎన్‌వోసీ అడ్డంకిని రాష్ట్ర ప్రభుత్వం జీఎంఆర్ సంస్థ యాజమాన్యంతో సంప్రదింపులు జరిపి, బోర్డులో పెట్టి ఎన్‌వోసీ ఇచ్చేలా చేసిందన్నారు. దీంతో హెచ్‌ఏఐఎల్ తన బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ మీటింగ్ ఏర్పాటు చేసుకొని మామునూరు విమానాశ్రయం అభివృద్ధికి అడ్డంకిగా ఉన్న 150 కిలోమీటర్ల నిబంధనను సవరిస్తూ ఎన్‌వోసీ ఇచ్చారని పేర్కొన్నారు. దీంతో కేంద్ర ప్రభుత్వం మామునూరు ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. ఇప్పటికే మామునూరు ఎయిర్‌పోర్ట్ భూసేకరణకు తెలంగాణ సర్కార్ 205 కోట్లు విడుదల చేసిందని తెలియజేశారు. భూ సేకరణ పనులు పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. త్వరలోనే విమానాల రాకపోకలను ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, జిల్లా మంత్రులకు ఎంపీ డాక్టర్ కడియం కావ్య కృతజ్ఞతలు తెలియజేసారు.

# పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితే సహించేది లేదు: ఎమ్మెల్యే నాయిని

### సొంత పార్టీలో ఉండి పార్టీని అప్రతిష్టపాలు చేస్తున్నారు

### కాజీపేట ఆర్ఓబి పనులను పర్యవేక్షణ

### జరుగుతున్న పనుల పురోగతిపై పరిశీలన

### ముఖ్యమంత్రిని కలిసి ఆర్ఓబి పనులను వేగవంతం కోరుతా

### ఏడాదికాలంలో నగరంలో ఎటువంటి గొడవలు,భూ కబ్జాలు లేవు


### అభివృద్ధి విషయంలో ఆటంకాలు కలిగిస్తే సహించేది లేదు



హనుమకొండ, వాయిస్ టుడే: సొంత పార్టీలో ఉంటూ పార్టీ ప్రతిష్టకు వ్యతిరేకంగా చేస్తున్న వారిని ఉపేక్షించేది లేదని.. పార్టీకి నష్టం వాటిల్లే పరిస్థితి వస్తే జిల్లా అధ్యక్షుడిగా సస్పెండ్ చేస్తానని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి హెచ్చరించారు. ప్రభుత్వంలో ఉన్నప్పుడు అభివృద్ధికి సహకరించాల్సిన బాధ్యత మరిచి ప్రభుత్వంపై పార్టీపై విమర్శలు చేయడం సరికాదన్నారు. శుక్రవారం కాజీపేట ఆర్ఓబి పనులను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పరిశీలించారు. పనులలో జరుగుతున్న జాప్యంకి గల కారణాలు నేరుగా పరిశీలించారు. ఛత్తీస్గఢ్ నుంచి రావాల్సిన మెటీరియల్ ఆలస్యం కావడంతో జాప్యం జరుగుతోందని కాంట్రాక్టర్ తెలుపగా వెంటనే వెళ్లి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలసి బ్రిడ్జి నిర్మాణ పనులను వివరించి వేగవంతం చేయాలని తెలియజేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. కాజీపేట బ్రిడ్జి త్వరలోనే అందుబాటులోకి వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. కాజీపేట బస్ స్టేషన్ ఏర్పాటుకు ఇప్పటికే ప్రతిపాదనలు సిద్ధం చేశామని కేంద్ర రైల్వే శాఖ నుంచి అనుమతులు రాగానే పనులను వేగవంతం చేస్తామన్నారు. గతంలో కాజీపేట బ్రిడ్జి పనులు ఏ దశలో ఉన్నాయో ఇప్పుడు ఏ దశకు చేరుకుందో ప్రజలు గుర్తించాలని కోరారు. ముఖ్యంగా పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి సహకారంతో అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. గడిచిన ఏడాదికాలంగా నియోజకవర్గంలో ఎటువంటి భూ కబ్జాలు లేవని.. అల్లర్లు తావులేదని పేర్కొన్నారు. అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా మేము సాగుతున్న క్రమంలో ప్రతిపక్ష పార్టీలు ఆందోళన ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, విజయ శ్రీ రజాలీ, పోతుల శ్రీమాన్, తోట వెంకన్న, మానస రాంప్రసాద్, మామిండ్ల రాజు, నాయకులు మహ్మద్ అంకుష్, పసునూరి మనోహర్, సిరిల్ లారెన్స్, బర్ల రాజ్ కుమార్, దొంగల కుమార్, శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వృత్తి నైపుణ్య శిక్షణతో ఉపాధి అవకాశాలు

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి 28: వృత్తి నైపుణ్య శిక్షణ తో ఉపాధి అవకాశాలు లభిస్తాయని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం పాల్వంచలోని నవ ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్లో శిక్షణ పూర్తి చేసుకున్న ఐటిఐ విద్యార్థుల కు ధ్రువీకరణ పత్రాలు అందజేయు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాట్రీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ శిక్షణ కేంద్రంలోని అన్ని తరగతి గదులను పరిశీలించి శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణ ఎలా ఉంది, ఏ కోర్స్ శిక్షణ తీసుకుంటున్నారు అన్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. శిక్షణ కేంద్రంలో ఎంత మంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారు అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వృత్తి విద్యలో శిక్షణ పొందిన విద్యార్థులు పరిశ్రమల స్థాపన ద్వారా పారిశ్రామిక వేత్తలుగా ఎదగొచ్చని ఆయన అన్నారు. పదవ తరగతి తర్వాత ఐదు సంవత్సరాల పాటు విద్యను కొనసాగించేందుకు అవసరమైన ఆర్థిక వనరులు అందరికీ అందుబాటులో ఉండకపోవచ్చు అని, అలాంటి వారికి తక్షణ ఉపాధి కల్పించే వృత్తి విద్యా కోర్సులు ద్వారా విద్యార్థులు తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని, ఉద్యోగ అవకాశాలను పొందవచ్చు. ఇది వారి ఆర్థిక స్వావలంబనకు దోహదపడుతుందన్నారు. ప్రపంచంలో పెరుగుతున్న సరాలకు అనుగుణంగా సాంకేతిక సిబ్బంది డిమాండ్ బాగా ఉందని, విద్యార్థులు వృత్తి విద్య కోర్సులు మరియు శిక్షణ పూర్తి చేయడం ద్వారా మంచి ఉపాధి అవకాశాలు పొందవచ్చు అని కలెక్టర్ తెలిపారు. అనంతరం శిక్షణ పూర్తి అయిన విద్యార్థులకు కలెక్టర్ చేతుల మీదుగా ధ్రువపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ సంజీవరావు, నవ ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపాల్, శిక్షణ కేంద్ర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.




## పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్,ఫీజు రీ అంబర్స్మెంట్ పూర్తిస్థాయిలో విడుదల చేయాలి

### చిట్యాల రాజుఎస్ఎఫ్ఐ శాతవాహన యూనివర్సిటీ అధ్యక్షులు

కరీంనగర్, ఫిబ్రవరి 28 (వాయిస్ టుడే): భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ శాతవాహన యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ శాతవాహన యూనివర్సిటీ అధ్యక్షులు చిట్యాల రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు పూర్తిస్థాయిలో స్కాలర్షిప్ , ఫీజు రీయింబర్స్మెంట్ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థులకు సకాలంలో స్కాలర్షిప్ లు విడుదల కాకపోవడం వలన విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురి అవుతున్నారు.రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది అని ఆయన అన్నారు.పేద విద్యార్థులు స్కాలర్షిప్ పైన ఆధారపడి చదువులను కొనసాగించేవారు చాలా మంది ఉంటారు,వారికి సకాలంలో రాకపోవడం వల్లన వారి చదువులకు వారు దూరం అవుతున్నారు అని తెలియచేశారు.ప్రైవేట్ కళాశాలలో రియంబర్స్మెంట్ మీద చదువుకునే విద్యార్థులు సరిగ్గా ప్రభుత్వం విడుదల చేయకపోవడం ద్వారా కళాశాల యాజమాన్యాలు ముందుగానే కళాశాల ఫీజులను కట్టిపించుకుంటున్నారు.దీని ద్వారా పేయింగ్ కెపాసిటీ లేని విద్యార్థులు వారి చదువులకు దూరం అయ్యే పరిస్థితి నెలకొంది అని కావున రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ పూర్తి స్థాయిలో విడుదల చేయాలని డిమాండ్ చేశారు.సరియైన సమయంలో ఫీజు రీయింబర్స్మెంట్ రాకపోవడం ద్వారా ప్రైవేటు యాజమాన్యాలు సైతం కలశాలను మూసివేసే పరిస్థితి నెలకొంది అని అన్నారు,విద్యార్థులకు రావాల్సిన నిధులను ప్రభుత్వం తొందర వచ్చే విధంగా కృషి చేయాలని, అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం శాతవాహన యూనివర్సిటీకి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి అని కోరారు.సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ చేయాలి,సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల ద్వారా శాతవాహన యూనివర్సిటీ విద్యార్థులకి అదనపు భారం పడుతుంది చాలా మంది విద్యార్థులకు ఈ అదనపు ఫీజులు కట్టుకోలేని పరిస్థితి ఉంటుంది కావున రాష్ట్ర ప్రభుత్వం సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ చేయాలి.ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని కోరారు.విద్యార్థుల సమస్యలను పరిష్కరించని యెడల రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధం అవుతాం అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ శాతవాహన యూనివర్సిటీ నాయకులు వినోద్,శివ , మధుకర్,శివాసాయి పాల్గొన్నారు.



## రాజపూర్ పరిధిలో అక్రమ ఇసుక ఫిల్టర్ డంపు తొలగింపు

వాయిస్ టుడే మహబూబ్నగర్ జిల్లా ఫిబ్రవరి 28 : జడ్చర్ల రాజాపూర్ మండల పరిధిలోని దుందుభి వాగులు లో అక్రమ ఫిల్టర్ ఇసుక తయారు చేసిన డంపులను జిల్లా ఎస్పీ డి జానకి ఆదేశాల మేరకు రాజాపూర్ మండల్ చెనవెల్లి గ్రామం సమీపంలో దుందుభి వాగు లో ఇసుక తయారు డంపులను జడ్చర్ల రూలర్ సీఐ నాగార్జున గౌడ్ ఆధ్వర్యంలో మరియు ఎమ్మార్వో విద్యాసాగర్ రెడ్డి, లతో కలసి ధ్వంసం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో లో గౌడ్, రాజాపూర్ ఎస్సై శివానందం బాలానగర్ మండల్ ఎస్సై లెనిన్ గౌడ్, రాజాపూర్ మండల్ తాసిల్దార్ విద్యాసాగర్ రెడ్డి తదుపరి మండల అధికారులు పాల్గొని ఇసుక డంపులను ధ్వంసం చేయడం జరిగింది. ఇకపై ఎవరైనా అక్రమ ఇసుకకు పాల్పడితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు అనంతరం ఫిల్టర్ ఇసుక యజమాని పై కేసు నమోదు చేసుకొనికొని దర్యాప్తు చేస్తున్నట్లు జడ్చర్ల రూలర్ సీఐ నాగార్జున గౌడ్ తెలిపారు

## పూనరువృతం అవుతున్న గుర్తుతెలియని వ్యక్తుల దాడులు

### స్వల్ప గాయాలతో బయటపడ్డ బాధితులు

రాయికల్(వాయిస్ టుడే): రాయికల్ మండల వ్యాప్తంగా ఇటీవల గుర్తు తెలియని వ్యక్తుల దాడులు పెరిగాయి గత మూడు నెలల కాలంలో దాదాపు మూడు దాడుల కేసులు నమోదైనట్లు విశ్వసనీయ సమాచారం గతంలో కోరుట్ల మండలానికి చెందిన వ్యక్తిపై జగన్నాథ్ పూర్ గ్రామ పరిసరాల్లో దాడికి ప్రయత్నించగా ఆయన స్వల్ప గాయాలతో బయటపడ్డారు అనంతరం ఓ జర్నలిస్ట్ పై గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేయడంతో అదే సంఘటన పునరువృతంమైంది దాంతోపాటు మండలంలోని ఓ గ్రామంలో మాజీ సర్పంచ్ పై గుర్తు తెలియని వ్యక్తుల దాడితో గత మూడు నెలల్లో ముగ్గురు వ్యక్తులపై దాడి జరిగినట్లు బహిర్గతమతున్నది దీనిపై సుఫారీ గ్యాంగ్ ఉన్నట్లు పలు అనుమానాలకు తావునిస్తుంది ముఖ్యంగా ఓ రాజకీయ వర్గానికి చెందిన వ్యక్తి అభం శుభం తెలియని వ్యక్తులకు పలు ప్రలోభాల గురి చేసి సుపారి ప్రతి పాదికన మనసులను సరఫరా చేస్తున్నట్లు పలు అనుమానాలు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పోలీస్ శాఖ మరింత లోతులోకి వెళ్లి విచారణ చేయవలసిన అవసరం ఆవశ్యకత ఎంతైనా ఉన్నది.

## యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి వారి బ్రహ్మోత్సవాలు



వాయిస్ టుడే/ యాదగిరిగుట్ట : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయిన యాదగిరిగుట్ట ఆలయం లో మార్చి తేది 01.03.2025 నుండి 11.03.2025 శ్రీ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవములు పురస్కరించుకొని శ్రీ స్వామి వారి బ్రహ్మోత్సవములకు విచ్చేయ వలసినదిగా శ్రీ జిష్ణు దేవ్ వర్మ , తెలంగాణా రాష్ట్ర గవర్నర్ గారిని ఆలయ ఈవో భాస్కర్ రావు గారు రాజ్ భవన్ యందు కలిసి ఆహ్వాన పత్రిక అందజేసియున్నారు.. వారికి ఆలయ అర్చకులు ప్రత్యేక ఆశీర్వాదం అందజేశారు. ఇప్పటికే పలువురు ప్రముఖులు అందరికీ బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక అందజేసినట్టు, 2025 సంవత్సరపు బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో భాస్కర్ రావు తెలిపారు.

## ఏ సి పి వలలో హెడ్మాస్టర్



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి 28: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో కూలి లేని పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెడ్మాస్టర్ పనిచేస్తున్న రవీందర్ లంచం తీసుకుంటుండగా ఏసీబీ వారు పట్టుకున్నారు కేంద్ర ప్రభుత్వం పథకం నుంచి స్కూల్ పిల్లలకు కరాటే శిక్షణకు కు 30000 రూపాయలు మంజూరైన హెడ్మాస్టర్ ఇవ్వకపోవడంతో హెడ్మాస్టర్ 20000 లంచం అడుగుతున్నారని బాధితులు ఏసిపి వారిని ఆశ్రయించారు ఏసిపి వారు వలపన్ని జిల్లా పరిషత్తు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీందర్ పట్టుకొని కేసు నమోదు చేశారు ఏసిపి డీఎస్పీ మాట్లాడుతూ ఇటువంటి లంచాలు తీసుకునే అధికారులు ఎవరైనా ఉంటే ఏసిపి వారికి సమాచారం అందించాలని అన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు



సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా ఫిబ్రవరి-28వాయిస్ టుడే: జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం గర్రేపల్లి మోడల్ స్కూల్‌లో సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది, విద్యార్థులు ఉపన్యాసాలు, సైన్స్ స్కిట్స్, సైన్స్ రంగోలి, క్విజ్ పోటీ, సైన్స్ మోడల్ ప్రదర్శన, సైన్స్ సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, విద్యార్థులు శాస్త్ర,సాంకేతిక విజ్ఞాన రంగాలలో విజయం సాధించే దిశగా అడుగులు వేసి, అనేక సాంకేతిక ఆవిష్కరణ లు చేసి ,శాస్త్రవేతలుగా మారి, మోడల్ స్కూల్ గర్రేపల్లి కి , పెద్దపల్లి జిల్లాకు పేరు, ప్రతిష్టలు తీసుకురావాలని పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ కొండయ్య తో పాటు, ఉపాధ్యాయులు విద్యార్దులను ప్రేరేపించడం జరిగింది.

## ఎల్లమ్మగుడి ప్రహరి గోడ కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలి

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా ఫిబ్రవరి-28వాయిస్ టుడే: సుల్తానాబాద్ పట్టణంలోని రేణుక ఎల్లమ్మ గుడి ప్రహరి గోడను కూల్చిన వారిపై చట్టరీత్యా తీసుకోవాలని ముకుమ్మడిగా గౌడకులస్తులు శుక్రవారం పోలీస్ స్టేషన్ కు వచ్చి ఎస్సై శ్రావణ్ కుమార్ కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గౌడ సంఘం అధ్యక్షులు గడ్డం అంజయ్య తెలిపిన వివరాల ప్రకారం సర్వే నెంబర్ ఏడు వందల అరవై రెండు లో ఎకర ముప్పై నాలుగు గుంటల భూమి రేణుక ఎల్లమ్మ గుడికి సంబంధించిన కాగా, ఇట్టి సర్వే నెంబర్ లో గల భూమి ఏడు గుంటల భూమి తన తండ్రికి చెందినది అని చంద్రయ్య తన భార్య కలిసి గౌడ సంఘం సభ్యులతో గొడవకు రాగా గత ఎనిమిది నెలల క్రితం అధికారులతో సర్వే చేయించగా గుడికి సంబందించినదే అని అధికా రులు తెలిపడంతో ప్రహరి గోడను నిర్మించుకోవడం జరిగిందని తెలిపారు. శుక్రవారం అర్ధరాత్రి సమయంలో చంద్రయ్య జేసీపీతో ప్రహరి గోడను కూల్చి వేశారని తెలిపారు. దీంతో దాదాపు ఎనభై మంది గౌడ సంఘం సభ్యులందరు ఎస్సైకు ఫిర్యాదు చేయడంతో పాటు ప్రహరి గోడను కూల్చిన వారిపై చట్టరిత్య చర్యలు తీసుకోవాలని తెలిపారు. అధ్యక్షుడి వెంట సంఘం సభ్యులు ఉన్నారు.



## సాయి మెరిట్ హై స్కూల్ నందు జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు



ముదిగొండ మండలం ఫిబ్రవరి 28 వాయిస్ టుడే : మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం కన్న కలలను నిజం చేసే దిశగా ఆ చిట్టి చేతులు కదిలాయి. చిన్నారుల మదిలో నిక్షిప్తమైన శాస్త్రీయ భావనలు జాతీయ సైన్స్ ఎక్స్ పోలో సాక్షాత్కరించాయి. తాము తయారు చేసిన ప్రయోగాల నమూనాలతో విద్యార్థులు బాల శాస్త్రవేత్తలుగా నిరూపించుకున్నారు. తరగతి గదులే దేశ భవిష్యత్తుకు పునాదులంటూ ఓ మేధావి చెప్పిన మాటలను సాయి మెరిట్ హై స్కూల్ పాఠశాల విద్యార్థులు అక్షరాల నిజం చేస్తున్నారు. ముదిగొండ మండల పరిధిలోని కమలాపురంలోని సాయి మెరిట్ హైస్కూల్లో శుక్రవారం నిర్వహించిన జాతీయ సైన్స్ డే ఇందుకు వేదికైంది. ఈ కార్యక్రమాన్ని మెరిట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ కందుల శంకరయ్య తొలిత జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్రవేత్తల ఆలోచన విధానాలను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని తమకున్న వనరులతో ప్రయోగాలు చేయటం అలవాటు చేసుకోవాలని సూచించారు. తద్వారా మేధో శక్తి పెంపొందుతుందని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూరంపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న విజ్ఞాన ప్రతిభను వెలికి తీయడానికి సైన్స్ ఎక్స్ పో నిర్వహించామన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు రకాల నమూనాలు వారి అభిరుచిని ప్రతిబింబిస్తున్నాయన్నారు. ఈ ప్రదర్శనలో జలచక్రం, సౌరశక్తి, వ్యర్థాల నిర్వహణ,నీటి కాలుష్యం, గాలి కాలుష్యం,నీటి శుద్ధీకరణ, ఆహారపు గొలుసు, బిందు సేద్యం,అడవుల నిర్మూలన మరియు అడవుల పెంపకం వల్ల నష్టాలు లాభాలు, వంటి అంశాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో నారాయణరావు, శ్రీనివాస్, నాగ బిక్షం,సుధాకర్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## వి.ఎస్.ఆర్ డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

### సైన్స్ డే సందర్భంగా క్విజ్ కార్యక్రమం నిర్వహణ




హుజురాబాద్ ఫిబ్రవరి 28 (వాయిస్ టుడే): హుజూరాబాద్ మండలం సింగాపురం వి.ఎస్.ఆర్ డిగ్రీ కళాశాల లో ఈరోజు ప్రముఖ భారత శాస్త్రవేత్త, వైద్యుడు సర్ సి.వి. రామన్ కనుకొన్న "రామన్ ఎఫెక్ట్ " గౌరవార్థం ,మనదేశంలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28వ తేదీన నేషనల్ సైన్స్ డే (జాతీయ సైన్స్ దినోత్సవం) జరుపుకుంటాం అని,సైన్స్ మన జీవితాలపై చూపిన ప్రభావాన్ని గుర్తుచేసేందుకు ఈ నేషనల్ సైన్స్ డే జరుపుకుంటారని, 'రామన్ ఎఫెక్ట్' 1928 ఫిబ్రవరి 28వ తేదీన ఆవిష్కరణలోకి వచ్చినదని అందుకే ఈ చారిత్రాత్మక దినోత్సవాన్ని స్మరించుకునేందుకు ఈ రోజును సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటారని, విద్యార్థులు సైన్స్‌ను చదవడానికి, సైన్స్ రంగం పట్ల ఆసక్తిని పెంచుకోవాలనీ, ప్రతి సంవత్సరం ఒక్కో థీమ్‌తో జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుతుంటారని, ఈ 2025వ సంవత్సరంలో "వికసిత్ భారత్ కోసం సైన్స్ మరియు ఇన్నోవేషన్‌లో గ్లోబల్ లీడర్‌షిప్ కోసం భారతీయ యువతకు సాధికారత" థీమ్‌తో ఈ జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటున్నారని,రామన్ ఎఫెక్ట్' లేదా 'రామన్ స్కాటరింగ్' ప్రకారం.. ఒక కాంతి పుంజం పారదర్శక పదార్థం గుండా వెళ్ళినప్పుడు.. అది చెల్లాచెదురుగా వెళ్లి.. ఆ పదార్థం యొక్క పరమాణు నిర్మాణం గురించి సమాచారాన్ని వెల్లడిస్తుంది అని,ఈ ఆవిష్కరణ సి.వి. రామన్ భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతిని గెలుచుకోవడానికి దారితీసిందని, ఈ ఆవిష్కరణ తర్వాత భారత ప్రభుత్వం సి.వి రామన్‌ను దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్నతో సత్కరించిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.వి.ఎన్ హనుమాకుమార్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు, క్విజ్ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమం లో అధ్యాపకులు శనిగరపు రజిత,చల్లురి సతీష్ ,తాల్లపెల్లీ అజయ్ కుమార్,సిద్ధమల్ల విజయ్, పోతీరెడ్డి హరీష్ ,భాస్కర్ ,మహేష్ ,సదయ్యా,రమాదేవి , విద్యార్థినిలు పాల్గొన్నారు.

## తల్లిని చేసి సంబంధం లేదన్న చిర్రా మహేష్‌పై కేసు నమోదు



పాలేరు, ఫిబ్రవరి 28( వాయిస్ టుడే )......ఖమ్మం రూరల్ మండలం ఆరెకోడు గ్రామానికి చెందిన తన మేనత్త కొడుకు చిర్రా మహేష్ తమ ఇంటికి వస్తూ పోతూ ఉండేవాడని,నువ్వంటే ఇష్టమని,నిన్ను పెళ్లి చేసుకుంటానని నమ్మించి నన్ను శారీరకంగా వాడుకొని గర్భవతిని చేసి, పాప పుట్టిన తర్వాత నీకు నాకు ఎటువంటి సంబంధం లేదని, ఆ పాప నాకు పుట్టలేదని చెపుతున్న సంఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది వివరాల్లోకి వెళ్ళితే.. తిరుమలాయ పాలెం గ్రామానికి చెందిన కొమ్ము ఉపేందర్ కూతురు శ్రావణి (25) ఇచ్చిన పిర్యాదు ప్రకారం తనకు నాలుగు సంవత్సరాల క్రితం వివాహం కాగా తన భర్త 16 రోజులకే వేరే మహిళతో వెళ్లిపోవడంతో తన తల్లీ దండ్రులతో కలిసి ఉంటున్నానని, గత రెండు సంవత్సరాల క్రితం నుండి ఖమ్మం రూరల్ మండలం ఆరెకోడు గ్రామానికి చెందిన తన మేనత్త కొడుకైనా చిర్రా మహేష్ తమ ఇంటికి వస్తూ,పోతు ఉండేవాడని,శ్రావణితో మాట్లాడుతూ నువ్వంటే ఇష్టమని,నిన్ను పెళ్లి చేసుకొంటానని నమ్మించి నన్ను శరీరకంగా వాడుకొని గర్భవతిని చేసి, పాపం పుట్టిన తరువాత నీకు నాకు ఎటువంటి సంబంధం లేదని ఆ పాపం నాకు పుట్టలేదని చెప్పుతున్నాడని తెలిసిందని,మూడు నెలల పాపను తీసుకుని మహేష్ ఇంటికి వెళ్ళగా, మహేష్,అతని తల్లిదండ్రులు, చెల్లెలు అందరూ కలిసి నువ్వు మా ఇంటికి రావద్దు...వస్తే నిన్ను చంపుతామని బెదిరించారని చెప్పింది.నన్ను పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేసిన చిర్రా మహేష్, అతని కుటుంబ సభ్యులపై చట్టరీత్యా చర్య తీసుకుని నాకు న్యాయం చేయాలని కోరుతూ తిరుమలాయ పాలెం పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు చేయగా ఎస్సై కూచిపూడి జగదీష్ కేసు నమోదు చేసి ఈ విషయంపై పూర్తి దర్యాప్తు చేస్తున్నారు.